ఈనాడు విశాఖపట్నం

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు



సోమవారం నర్సీపట్నంలో మంత్రి అయ్యన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అనిత. ఈసందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మంత్రితో కలిసి వేడుకలు జరుపుకొన్నారు



భీమిలిలోని మంత్రి గంటా విడిది కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్‌ను కోశారు.

నేటి నుంచి

జన్మభూమి - మా ఊరు

జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి జన్మభూమి - మా ఊరు ఐదో విడత కార్యక్రమం మొదలవుతోంది. 925 పంచాయతీలు, జీవీఎంసీ, ఎలమంచిలి, నర్సీపట్నం పురపాలక సంఘాల్లోని 190 వార్డుల్లో గ్రామసభలను నిర్వహించడానికి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కార్యాచరణ సిద్ధం చేశారు.. 10లో

అనుమతుల్లేని గృహాలకు.. భలే ఛాన్స్!

పాత ఇళ్లకు సాయం చేసేందుకు ప్రభుత్వ నిర్ణయం

మండల స్థాయి కమిటీలతో లబ్ధిదారుల గుర్తింపు

2014లో పేదలు ఇళ్లు కట్టుకుంటే బిల్లులు వచ్చేలా చూస్తామని నాయకులు ప్రకటించడంతో గూడెంకొత్తవీధి మండలం బోనంగిపల్లి గ్రామానికి చెందిన సూరిబాబు ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. ఆ ఇంటికి సంబంధించి అనుమతులు మంజూరు కాకపోవడంతో నిర్మాణం చేపట్టేందుకు డబ్బులు లేక, ప్రభుత్వ సాయం అందక మధ్యలోనే పనులను నిలిపివేశాడు.

చింతపల్లి మండలానికి చెందిన రాజు 2014లో ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. ప్రభుత్వ సాయం అందుతుంది కదా అని అప్పులు చేసి ఇల్లు పూర్తి చేశాడు. అనుమతి రాక అప్పులు మిగలడంతో మూడేళ్లుగా నిరీక్షిస్తున్నాడు.

విశాఖ గ్రామీణం, న్యూస్‌టుడే



ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు ఓట్లను దండుకునేందుకు ఇళ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు వచ్చేలా చూస్తామని హామీలు గుప్పించారు. 2014లో ఈ అంశంపైనే ఎక్కువ మంది నాయకులు హామీలు ఇవ్వడంతో వారి మాటలు నమ్మిన ప్రజలు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆ ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. అనుమతులు లేక వీరు నిర్మించుకున్న ఇళ్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు. దీంతో మూడేళ్లుగా ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. వీరి నిరీక్షణకు తెరదించుతూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. అనుమతులు లేకుండా 2014 జూన్ తర్వాత ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ప్రభుత్వ నిర్ణయంతో మేలు జరగనుంది. అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీలను నియమించింది.

అర్హుల గుర్తింపు ఇలా..

అనుమతులు లేకుండా 2014 జూన్ తర్వాత ఇళ్లు నిర్మించుకున్న వారికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరు చేస్తారు. వివిధ స్థాయిల్లో జియో ట్యాగింగ్ కాకుండా పూర్తయిన ఇళ్లను గుర్తించే అవకాశం లేదని ప్రభుత్వం సూచించింది. అసలు పనులు ప్రారంభించనివి, పునాదుల పూర్తవ్వని ఇళ్లకు బిల్లులు ఇవ్వరు. ఖాళీ స్థలం మొదలు ప్రతి స్థాయిలో జియోట్యాగింగ్ చేయాల్సి ఉంటుంది.



కృష్ణదేవిపేటలో అసంపూర్తిగా నిలిచిన ఇల్లు

మండల కమిటీలకు బాధ్యతలు

అర్హుల జాబితా తయారీలో ఈసారి జన్మభూమి కమిటీలకు సంబంధం లేకుండా మండల స్థాయి కమిటీలు పర్యవేక్షించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మండల స్థాయి కమిటీలో తహసీల్దారు, ఎంపీడీవో, గృహనిర్మాణ శాఖ ఏఈ, పంచాయతీరాజ్‌శాఖ ఏఈలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఇచ్చిన జాబితాలను ఆర్డీవో, గృహనిర్మాణ శాఖ ఈఈ బృందంగా క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలిస్తారు. అనంతరం అర్హుల జాబితాను కలెక్టరుకు పంపుతారు. కలెక్టరు నుంచి జాబితా ప్రభుత్వానికి వెళ్తే.. నిధులు విడుదల అవుతాయి. ప్రస్తుతానికి దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యింది. మండల కమిటీ లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాల్సి ఉంది.

పూర్తయిన ఇళ్లకూ అవకాశం : కలెక్టరు ఆధ్వర్యంలో ఆయా ఇళ్లకు బిల్లులు మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తారు. ప్రతి వ్యక్తికి నిర్దేశిత దరఖాస్తు అందజేస్తారు. పరిశీలన బాధ్యతలను గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బందికి అప్పగించారు. వారు.. *మిగతా 10లో*

పింఛన్ల కోసం వయసు మార్చేశారు!

- ★ దర్యాప్తు చేయాలని జేసీ సృజనకు ఆదేశం: అయ్యన్న
- ★ బాధ్యులైన మీ-సేవ కేంద్రం నిర్వాహకులపైనా కేసులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన పేదల పింఛన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరితే కొంతమంది అత్యాశతో ఆధార్ కార్డుల్లో వయసు ట్యాంపరింగ్ చేశారని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో నాయకులు సర్వే చేసినప్పుడు నియోజకవర్గంలో దాదాపు రెండు వేల మందికి పింఛన్లు అవసరమని గుర్తించారన్నారు. ఆన్‌లైన్లో 5019 దరఖాస్తులు రావడం విస్మయపరిచిందని, కారణమేమిటని ఆరా తీయిస్తే కొంతమంది మీ-సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డులను ట్యాంపరింగ్ చేసి దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు గుర్తించామన్నారు. అసలు వయసు 55 ఏళ్లు కాగా 65 ఏళ్ల వయసుగా మార్చేశారని తెలిపారు. వెంటనే ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్ సృజనకు తెలియజేసి విచారణ నిర్వహించాలని కోరామన్నారు. రెండురోజుల్లో వాస్తవాలు నిర్ధారించేందుకు ఆమె హామీ.. మిగతా 10లో



ప్రమాదానికి కారణమైన పాఠశాల బస్సు ఇదే..

బడిబస్సే బలిగొంది

పాఠశాల నుంచి తిరిగొస్తూ బాలుడి దుర్మరణం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం సందర్భంగా అందరూ సంతోషంతో వేడుకలు చేసుకుంటున్న తరుణంలో ఓ కుటుంబం కోలుకోలేని విషాదంలో మునిగిపోయింది. ముద్దుముద్దు మాటలు చెబుతూ బడికి వెళుతున్న కొడుకు అదే బడి బస్సు కిందపడి ప్రాణాలు కోల్పోవడం కన్నవారిని కలచివేసింది. కె.కోటపాడు మండలం గుల్లిపల్లికి చెందిన ఐదేళ్ల చిన్నారిని చుక్క విసిదీప్ (5) సోమవారం పాఠశాల బస్సు కింద పడి మృతి చెందాడు. కె.కోటపాడు ఎస్.ఐ. ఎం.వి.రమణ తెలిపిన వివరాల ప్రకారం... గుల్లిపల్లికి చెందిన చుక్క శ్రీనివాస్, రేవతి దంపతుల కుమారుడు విసిదీప్. కె.కోటపాడును ఆనుకుని ఉన్న బత్తివానిపాలెం పంచాయతీ పరిధిలోగల ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ చదువుకుంటున్నాడు. పాఠశాలకు చెందిన బస్సులో నిత్యం గుల్లిపల్లి నుంచి రాకపోకలు సాగిస్తుంటాడు. ఎప్పటి మాదిరిగానే సోమవారం బస్సులో పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చాడు. బస్సు దిగి రోడ్డు దాటేందుకు దానిముందు నుంచి వెడుతుండగా డ్రైవరు గమనించకుండా వాహనాన్ని ముందుకు పోనిచ్చాడు. దీంతో విసిదీప్ అదే బస్సు కింద పడి నలిగిపోయాడు. తీవ్రంగా గాయపడటాన్ని గమనించి వెంటనే కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. రోజూ పాఠశాలకు వెళ్లొచ్చే బస్సే చివరకు మృత్యువై తమ ఒక్కగానొక్క కుమారుడిని కబళించిందంటూ తల్లిదండ్రులు రోదిస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ. రమణ తెలిపారు. ప్రమాదానికి కారణమైన డ్రైవరును అదుపులోకి తీసుకున్నారు.



కుమారుడి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి రేవతి

విధుల్లోకి సంక్షేమాధికారి రజని

వేములపూడి (నర్సీపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: వేములపూడి బీసీ బాలికల వసతిగృహం సంక్షేమాధికారి రజని సోమవారం విధుల్లో చేరారు. ట్రైబ్యునల్ ఆదేశం మేరకు ఆమెను తిరిగి అదే వసతిగృహంలో నియమిస్తూ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాలు ఇచ్చారు. వేములపూడి వేమాలమ్మ జాతరకు ఈ సంక్షేమ వసతిగృహం నుంచి ఇద్దరు బాలికలు రాత్రివేళ బయటకు వెళ్లి ఉదయం తిరిగి రావడం తెలిసిందే. ఈ ఘటనలో సంక్షేమాధికారి నిర్లక్ష్యం ఉందని సస్పెండ్ చేశారు. దీంతో ఆమె ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. బాలికలు తమంత తాముగా వెళ్లారని, వారికి తనేమీ అనుమతి ఇవ్వలేదని దృష్టికి తీసుకువచ్చారు. తన తప్పిదం ఏదీ లేదని మొత్తం విద్యార్థినులు, బయటకు వెళ్లిన విద్యార్థినుల తల్లిదండ్రులు విచారణ అధికారులకు స్పష్టం చేసిన విషయాన్ని నివేదించారు. అన్నీ పరిశీలించిన ట్రైబ్యునల్ రజనికి అనుకూలంగా ఆదేశాలు ఇచ్చింది.

కూరగాయల మార్కెట్లో భారీ అగ్నిప్రమాదం


బాధితురాలిని ఓదారుస్తున్న ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే


అగ్నిప్రమాదంలో ఎగసిపడుతున్న మంటలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీ కూరగాయల మార్కెట్లో సోమవారం రాత్రి 2.30 గంటల సమయంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏడు దుకాణాలు దగ్ధమయ్యాయి. షార్ట్‌సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని అగ్నిమాపకశాఖ అధికారులు నిర్ధారించారు. రాత్రి సమయంలో ఎగసిపడిన మంటలకు దుకాణాల్లోని కూరగాయలతోపాటు సామగ్రి దగ్ధమయ్యాయి. సమాచారం వచ్చిన వెంటనే అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపు చేసినప్పటికీ అప్పటికే జరిగాల్సిన నష్టం జరిగిపోయింది. నష్టం ప్రాథమిక అంచనా రూ.10లక్షల మేరకు ఉండొచ్చని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ, తహసీల్దార్ సత్యనారాయణ పరామర్శించారు. కూరగాయలు, ఉల్లిపాయల ధరలు భారీగా పెరిగాయని వీటిని ఇతర ప్రాంతాల నుంచి రప్పించి దుకాణాల్లో పెట్టామని.. ఇలా బూడిదైపోయాయని వ్యాపారులు కన్నీరుమున్నీరయ్యారు. ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వపరంగా అందించాల్సిన సాయం అందిస్తానని హామీఇచ్చారు.


పూరిల్లు దగ్ధమై వృద్ధురాలి సజీవదహనం

జమాదులపాలెం(కశింకోట), న్యూస్‌టుడే: పూరిల్లు దగ్ధమై వృద్ధురాలు సజీవ దహనమైంది. మండలంలోని జమాదులపాలెం గ్రామంలో సోమవారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన కరక రాజులమ్మ(80) కుమారుడు అప్పలనాయుడు, మనుమడితో కలిసి నివాసం ఉంటుంది. కార్మిక కుటుంబానికి చెందిన వీరు కూలి పనుల నిమిత్తం బయటకు వెళ్లడంతో ఆమె ఒంటరిగా ఇంట్లో ఉంది. ఆ సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు అంటుకొంది. మంటల్లో బయటకు వెళ్లలేక రాజులమ్మ సజీవ దహనమైంది. ఇంట్లో ఉన్న సర్వస్వం కాలిబూడిదైంది. సుమారు రూ.60వేలు నష్టం ఏర్పడింది. గ్రామస్థులు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. సమాచారం అందడంతో అదనపు ఎస్సై కె.శ్రీనివాసరావు సిబ్బందితో చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మంటల్లో ఆహుతైన గుడిసె

ద్విచక్ర వాహనం ఢీకొని దుర్మరణం

చింతపల్లి, న్యూస్‌టుడే: వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి బలంగా ఢీకొన్న ఘటనలో ఓ గిరిజనుడు మృతిచెందాడు. ఈ ప్రమాదంలో చింతపల్లి మండలం బైలుకించంగి గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం బైలుకించంగికి చెందిన సాగిన చిన్నయ్యపడాల్ (55) నడుచుకుంటూ వెళ్తుండగా లోతుగెడ్డ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి అతడ్ని ఢీకొంది. తలకు బలమైన దెబ్బ తగలడంతో చిన్నయ్యపడాల్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన లోతుగెడ్డ గ్రామానికి చెందిన వాహన చోదకుడికి గ్రామస్థులు దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.


ప్రమాదంలో మృతి చెందిన సాగిన చిన్నయ్యపడాల్

గుడ్ల ధరలు

ఈ క్రింది తేదీలకు NECC వైజాగ్ జోన్ వారు ప్రకటించిన గుడ్ల ధరలు
(100 గుడ్ల ధర)

తేదీ	విశాఖపట్నం	విజయనగరం & శ్రీకాకుళం
31-12-2017	360/-	364/-
01-01-2018	370/-	374/-
02-01-2018	380/-	384/-

- జోనల్ చైర్మన్, NECC, వైజాగ్ జోన్

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి

రామన్నపాలెం (మాకవరపాలెం), న్యూస్‌టుడే: మండలంలో రామన్నపాలెం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి చెందాడు. రాచపల్లికి చెందిన పట్నాల గోవింద (42) ఆదివారం సాయంత్రం ఆటోలో కూలీలను తీసుకుని జి.వెంకటాపురానికి దిగబెట్టి తిరిగి వస్తుండగా రామన్నపాలెం సమీపాన మలుపు తిప్పే ప్రయత్నంలో అదుపుతప్పి ఆటోబోల్తా పడింది. జనసంచారం లేని ప్రాంతంలో ఆటో బోల్తా పడగా తీవ్ర గాయాలైన గోవింద ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. మృతుని భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

పెడ ఒకటి.. కాయలు 52



అరటి పెడకు సహజంగా 15 నుంచి 18 వరకు కాయలు ఉంటాయి. హుకుంపేట వారపు సంతకు శనివారం గిరిజనులు తీసుకువచ్చిన అరటి గెలను రాజు అనే వ్యాపారి కొనుగోలు చేశారు. కాయలు పచ్చిగా ఉండటంతో పండిన తర్వాత విక్రయించవచ్చని దాన్ని పక్కన పెట్టారు. సోమవారానికి కాయలు పండటంతో విక్రయించేందుకు ఓ పెడను కోయగా దానికి 52 పళ్లు ఉన్నాయని వ్యాపారి రాజు చెప్పారు.

– న్యూస్‌టుడే, హుకుంపేట

మందుబాబులూ పారాహుషార్

★ లంబసింగిలో బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు

★ తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుకే!

చింతపల్లి, న్యూస్‌టుడే: పర్యటక ప్రాంతమైన లంబసింగి సందర్శనకు వచ్చే పర్యటకుల్లో మద్యం ప్రియులకు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. మందుబాబుల ఆగడాలకు కళ్లెం వేసేందుకు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే కోర్టుకు హాజరుపరిచి జైలుకు పంపుతున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆది, సోమవారాల్లో లంబసింగి, తాజంగి కూడళ్లలో మందుబాబులను కట్టడి చేసేందుకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వారాంతపు రోజుల్లోనూ తనిఖీలను కొనసాగించాలని నిర్ణయించారు. మన్యం సందర్శనకు వచ్చే పర్యటకుల్లో ఎక్కువ మంది మద్యం సేవిస్తున్నారు. ఖాళీ సీసాలను రహదారిపైనే పడేయడం, కొందరు సీసాలను పగలగొట్టడం చేస్తున్నారు. మద్యంలో వాహనాలు నడుపుతూ పర్యటకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఐటీడీఏ పీవో రవిసుభాష్ ఆదేశాల మేరకు మందుబాబులను కట్టడి చేసేందుకు డీఎస్పీ అనిల్ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో లంబసింగిలో సోమవారం బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. సీఐ చంద్రశేఖరావు, ఎస్సై రమేష్, ఏఎస్సై సత్యనారాయణ తనిఖీల్లో పాల్గొన్నారు.


లంబసింగిలో వాహనచోదలకు శ్వాస పరీక్షలు చేస్తున్న పోలీసులు

దుర్భాషలాడిన యువకులపై యువతి ఫిర్యాదు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే : ఆసుపత్రిలో పనిచేస్తున్న యువతిని దుర్భాషలాడిన ఐదుగురు యువకులపై కేసు నమోదైంది. బాధితురాలి కథనం మేరకు.. కొత్తూరు పెట్రోల్ బంకు సమీపాన ఉన్న వెంకటేశ్వర ఆసుపత్రికి ఆదివారం రాత్రి 1 గంట సమయంలో అన్నవరానికి చెందిన రమేష్, మరో నలుగురు యువకులు వచ్చారు. తమను పరీక్షించాల్సిందిగా ఆమెను కోరారు. అయితే తన డ్యూటీ అయిపోయిందని, వేరే వాళ్లు వచ్చే వరకు ఆగమని ఆమె సమాధానమిచ్చింది. దీంతో ఆగ్రహించిన యువకులు దుర్భాషలాడి, అసభ్యంగా ప్రవర్తించారని యువతి ఆరోపించింది. ఆ సమయంలో డాక్టర్ రాజేష్ వస్తే ఆయన్ని కూడా అనరాని మాటలు అన్నారని తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నారు.

★ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురిపై కేసు : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు.

గ్రామస్థాయి ప్రణాళికలు రూపొందించాలి


జన్మభూమి-మావూరు ప్రచార గోడపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన, ప్రత్యేక అధికారి, కమిషనర్ అనూరాధ తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని సందర్శించి, గ్రామసభలను నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. అర్హులైన వారికి రేషను కార్డులు, పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు చొప్పున మంజూరు చేశామని, జిల్లాకు 21 వేల రేషను కార్డులు ఇవ్వనున్నామన్నారు. ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని, 11న జరిగే ఆనందలహరి కార్యక్రమంతో సభలు ముగుస్తాంయన్నారు. వాటి నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చంద్రన్న బీమా బాండ్లు, క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం జన్మభూమి ప్రచార సామగ్రిని కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో జేసీ డాక్టర్ జి.సృజన, ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ కమిషనర్ వై.వి.అనూరాధ, ఐటీడీఏ పీవో రవిపట్టంశెట్టి, సీపీఓ రామశాస్త్రి, జేసీ-2 సిరి తదితర అధికారులు పాల్గొన్నారు.

సీఎం వీడియో కాన్ఫరెన్సు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులంతా హాజరయ్యారు. జన్మభూమిని విజయవంతంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్డ్: 166; స్కిన్‌లెస్: 176.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 89; లైవ్: 104; డ్రెస్డ్: 143; స్కిన్‌లెస్: 168. (కిలోకి – రూపాయలలో)



చెరువులవెనంలో
పర్యటకుల రద్దీ

నూతన సంవత్సర వేళ పర్యటకులు లంబసింగి, చెరువులవెంనకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. లంబసింగి నుంచి ఐదు కి.మీ. దూరంలోనున్న చెరవులవెనం ప్రాంతానికి పర్యటకులు కాలినడకన చేరుకున్నారు. కొండ పైభాగంలో మంచు అందాలను ఆస్వాదిస్తూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, చింతపల్లి

పవర్ లిఫ్టింగ్ పోటీలో ప్రతిభ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం బుల్లయ్య కళాశాలలో ఇటీవల జరిగిన ఆంధ్రాయూనివర్సిటీ ఇంటర్‌కాలేజ్ గేట్ పవర్‌లిఫ్టింగ్ పోటీలో అనకాపల్లి ఎస్ఎస్ఎస్ జిమ్‌కి చెందిన విద్యార్థిని శరణ్య ప్రతిభ చూపి బంగారు పతకాన్ని సాధించినట్లు జిమ్ కోచ్ బద్రీనాథ్ తెలిపారు. 47 కేజీల విభాగంలో స్వర్ణపతకంతోపాటు స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఆంధ్రాయూనివర్సిటీ అవార్డును సొంతం చేసుకున్న శరణ్యను పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

పోలవరం బాధ్యత కేంద్రానిదే : కొణతాల

అనకాపల్లి, న్యూస్‌టుడే: జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరాన్ని పూర్తి చెయ్యాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మాజీమంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే పోలవరం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. 2014 నాటి ధరలు ఇస్తామనడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. పెరిగిన ధరలను వారే భరించాలన్నారు. ఒడిశా నుంచి అభ్యంతరాలు అంటూ తప్పించుకు తిరిగే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. అవసరమైతే ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసిరావాలని, ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. కనీసం 2022 నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తే బాగా చేసినట్లన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వచ్చే మార్చి నాటికి పూర్తి అవుతుందన్నారు. దీనివలన విశాఖ నగరానికి 10 టీఎంసీల నీరు అందిస్తారని తెలిపారు. మార్చి తర్వాత రైవాడ నీరు పూర్తిగా రైతులకే చెందుతుందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అన్నింటినీ నెరవేర్చాలన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, విశాఖ రైల్వేజోన్‌గా ప్రకటించాలని, వైద్యసదుపాయాలు మెరుగుపరచాలని చెప్పారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొణతాల

సీడీ విడుదల

మాజీమంత్రి కొణతాల రామకృష్ణ సాగించిన కృషిపై రూపొందించిన సీడీని సోమవారం ఇక్కడ ఆవిష్కరించారు. కొణతాల అభిమాని ఆళ్ల రామచంద్రరావు స్వీయ పర్యవేక్షణలో దీన్ని రూపొందించారు. క్యాసెట్‌ను కొణతాల ఆవిష్కరించారు. కొయిలాడ సత్యనారాయణ దీన్ని రచించి, గానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మాజీ కౌన్సిలర్ డీవీ కృష్ణారావు అధ్యక్షత వహించారు. వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల పెదబాబు, కొణతాల రఘునాథ్, చదరం నాగేశ్వరరావు, పిళ్లా హరిశ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర సమస్యలపై
ప్రధానిని కలుస్తాం : ఎంపీ ముత్తంశెట్టి



అనకాపల్లి, న్యూస్‌టుడే: విభజన చట్టంలోని హామీలు అన్నీ వెంటనే అమలు చెయ్యాలని ప్రధానమంత్రి మోదీని ఈ వారంలో కలిసి విన్నవిస్తామని పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ఎంపీలు అందరం కలిసి విభజనలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని తెలిపారు. విశాఖ రైల్వేజోన్, గిరిజన విశ్వవిద్యాలయంతో సహా విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. నిధులు, ప్రాజెక్టులు సాధించే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. శీతాకాల సమావేశాల్లో అనకాపల్లి, ఆనందపురం రహదారి విస్తరణ, తుని-కొత్తవలస కొత్త రైల్వే లైన్ వంటి పలు అంశాలను ప్రస్తావించానన్నారు. ఇవన్నీ ఈ ఏడాది నెరవేరుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 2వతేదీ నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి సభల్లో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ నేతలు వివరించాలని చెప్పారు.

రూ.30 లక్షలతో సర్కారు బడికి భవనాలు

విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సొంత భవనాలు నిర్మించడానికి రూ. 30 లక్షల నిధులు మంజూరు చేస్తున్నానని విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు ప్రకటించారు. ఉన్నత పాఠశాలకు సొంత భవనాలు లేక పరాయి పంచన ఉన్నత పాఠశాల స్టేషన్‌రోడ్డులో నడుస్తోందని... దీనికి పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వ పీజీ కళాశాల సమన్వయకర్త ఆడారి పూరీ జగన్నాథం సోమవారం తులసీరావును కలిసి కోరారు. ఇక్కడ విద్యార్థులు పడుతున్న కష్టాలు వివరించారు. పాత భవనాలు తుపానుకు పడిపోవడం వల్ల ఈ బడిని స్టేషన్ రోడ్డు పాఠశాలకు తరలించారని చెప్పారు. దీనిపై తులసీరావు స్పందిస్తూ డెయిరీ నిధుల నుంచి 12 తరగతి గదులు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు రూ. 30 లక్షలు ఖర్చు అవుతుందని ఇంజినీర్లు చెప్పడంతో డెయిరీ నిధులతో ఈ భవనాలను నిర్మించడానికి అంగీకరించారు. సొంత నిధులతో పాఠశాల భవనాలు నిర్మిస్తున్న తులసీరావు పేరును ఈ పాఠశాల భవనాలకు పెట్టాలని ఆడారి పూరీ జగన్నాథం విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆనంద్‌కుమార్, ఆడారి శ్రీధర్ తదితరలు పాల్గొన్నారు.



తులసీరావుకి వినతిపత్రం అందిస్తున్న ఆడారి పూరీ జగన్నాథం

నేటి నుంచి మునగపాకలో
సురభి నాటకోత్సవాలు

మునగపాక, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన సురభి నాటకోత్సవాలు మునగపాకలో మంగళవారం నుంచి మూడురోజులపాటు జరగనున్నాయి. ఇందుకోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్టు పెంటకోట రమణబాబు, ఆడారి అచ్చింనాయుడు తెలిపారు. పెంటకోట వెంకటరావు స్థలంలో భారీ ఎత్తున వేదిక నిర్మించారు. సుమారు రెండువేల కుర్చీలను సమకూర్చారు. మూడు వేలమంది ప్రేక్షకులు నాటకాలను తిలకించే విధంగా వేదిక ముందు టెంట్లు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి ఏడున్నర గంటలకు 'శ్రీకృష్ణ లీలలు', మూడో తేదీన జై పాతాళ భైరవి, నాలుగో తేదీన మాయాబజార్ నాటకాలు ప్రదర్శిస్తారు. కళాభిమానులు వచ్చి నాటకప్రదర్శనలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



సురభి నాటక ప్రదర్శనలకు ఏర్పాటు చేసిన భారీ వేదిక

అలరించిన ఖవ్వాలి

ఘనంగా ముగిసిన ఉరుసు ఉత్సవాలు



గీతాలాపన చేస్తున్న దిల్లీకి చెందిన రాణి టబుస్సమ్

కశింకోట, న్యూస్‌టుడే: స్థానిక సయ్యద్ అబ్దుల్ హజీజ్‌షా ఖాదరీబాబా ఉరుసు ఉత్సవాలు సోమవారం రాత్రి చిరాగి కార్యక్రమంలో ముగిశాయి. మూడోరోజు దర్గావద్ద రాత్రి చిరాగి (దీపారాధన) కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందువులు, ముస్లింలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం ఖురాన్‌ఖానీ, జియారత్, ఫాతెహా (ఆరాధన) కార్యక్రమాలు వైభవంగా చేశారు. రాత్రి మిలాద్ (మహిళల ప్రత్యేకం) నిర్వహించారు. దీంతో ఉత్సవాలు ముగిశాయి. ఉరుసును పురస్కరించుకొని ఆదివారం రాత్రి నిర్వహించిన ఖవ్వాలి పోటాపోటీగా సాగింది. దిల్లీకి చెందిన రాణి టబుస్సమ్, నాగపూర్‌కు చెందిన వహీద్ హైరాన్ బృందాలు ఆలపించిన ఇస్లాం భక్తి రస గీతాలు, సినిమా పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆలపించిన మధుర గీతాలను ఉత్సవానికి వచ్చిన వారినే కాకుండా గ్రామస్థులను రంజింపచేశాయి. దర్గాకమిటీ అధ్యక్షులు చిక్కం సద్గురురావు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ హక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనకాపల్లి

చంద్రన్న సంచార వైద్యశిబిరాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తగరంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మెట్టపాలెం, జగన్నాథపురం గ్రామాల్లో మంగళవారం చంద్రన్న సంచార వైద్యశిబిరాలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు మెట్టపాలెం, మధ్యాహ్నం 1.30 నుంచి 4.30 వరకు జగన్నాథపురం గ్రామాల్లో ఈ వైద్యశిబిరాలు జరగనున్నాయి.

సినిమాలు

రాజా : **ఒక్క క్షణం**
రామచంద్ర : **2 కంట్రీస్**
శ్రీసత్యనారాయణ : **హలో**
శ్రీ సత్యనారాయణ స్క్రీన్2- **జుమాంజి**
షిర్డిసాయి : **నీ ప్రేమే నా ప్రాణం**
పర్తిసాయి : **ఎంసీఏ**
వేంకటేశ్వర : **ప్రాజెక్ట్ జెడ్**

విద్యార్థులకు లడ్డూలు

కొత్తూరు(అనకాపల్లి): అనకాపల్లి రూరల్ గాయిత్రి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సత్యనారాయణపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు లడ్డూలు పంపిణీ చేశారు.


కొణతాల రామకృష్ణకు శుభాకాంక్షలు చెబుతున్న నేతలు


చినరాజప్పకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి బుద్ద


అనకాపల్లి మండలాధ్యక్షురాలు వెంకటసావిత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సందడే సందడి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి పట్టణంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా ఒకటే సందడి కనిపించింది. ఇళ్ల ఆవరణలన్నీ అందమైన రంగవల్లులతో అలరారాయి. యువత ఉత్సాహంగా కనిపించారు. చిన్నారులు గ్రీటింగ్ కార్డులు అందజేస్తూ సందడి చేశారు. జాతీయరహదారిలోని క్యాంప్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీనేతలు, అభిమానులు తరలివచ్చారు. ఆర్టీవో ఖాన్, డాక్టరు కె.సత్యవతి, గుత్తా ప్రభాకర్ చౌదరి, మలసాల రమణారావు, పలకా సత్యనారాయణ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తాడి రామకృష్ణ ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందించారు. నూకాలమ్మ కోవెలలో శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కుటుంబసభ్యులుతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. డీఎస్పీ కెవీ రమణ, ఆబ్కారీశాఖ సీఐ రవికుమార్, ట్రాన్స్‌కో డీఈ మహేంద్రనాథ్, బుద్ద నాగజగదీశ్వరరావు, డాక్టరు కె.నారాయణరావు, మలసాల ధనమ్మ, తాకాశి బాబు, బొలిశెట్టి శ్రీనివాసరావు, డాక్టరు కె.విష్ణుమూర్తి, బి.ఎస్.ఎం.కె.జోగినాయుడు, కొణతాల రత్నకుమారి శాసనసభ్యునికి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావును ఆయన స్వగృహంలో పలువురు అధికారులు, వివిధ పార్టీల నేతలు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. కోటిపల్లి జేజుబాబు, ఉగ్గిన రమణమూర్తి, నమ్మి బాబ్జి, విల్లూరి పైడారావు, మళ్ల రాజా తదితరులు దాడికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సంత సమీపంలోని సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద మాజీమంత్రి కొణతాల రామకృష్ణను జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఆయన అభిమానులు కలిశారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, పి.సత్యవతి, పలకా రవితోపాటు పలువులు అధికారులు కొణతాలకు పూలగుచ్ఛాలు అందించారు. డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, సిటీ కేబుల్ ఎండీ దాడి ప్రభాకర్, మహిళా సంఘం అధ్యక్షులు కొణతాల వెంకటరావు, పురపాలక సంఘం పూర్వపు ఛైర్మన్ కొణతాల జగన్, వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల పెదబాబు, కొణతాల రఘునాథ్, వైకాపా నేత మందపాటి జానకీరామరాజు, పురపాలక సంఘం పూర్వపు ఛైర్మన్ కడ్మిశెట్టి రాంజీలను వారి స్వగృహాల వద్ద అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

జడ్పీటీసీ దంపతులకు శుభాకాంక్షలు

కశింకోట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి ఉన్నతస్థానాలు అధిరోహించాలని జడ్పీటీసీ మలసాల ధనమ్మ సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం మండల ఉపాధ్యాయ సంఘం ధనమ్మ, రమణరావు దంపతులను ఘనంగా సత్కరించారు. వచ్చే ఏడాది అందరికీ శుభం కలగాలని, మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. సంఘం తరఫున సభ్యులు ఎంపీపీ పంచాదర్ల లక్ష్మికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు రాష్ట్ర హోంమంత్రి, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పను కాకినాడ ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అనకాపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు పొలిమేర నాయుడు పాల్గొన్నారు.

తుమ్మపాలలో:

తుమ్మపాల(నెహ్రూచౌక్): అనకాపల్లి మండలాధ్యక్షురాలు కొణతాల వెంకట సావిత్రికి ఆమె స్వగృహంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులతోపాటు పీఆర్టీయూ, ఏపీటీఎఫ్ సంఘాల ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనకాపల్లి గ్రామీణం : అనకాపల్లి వైకాపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన నివాసంలో అనకాపల్లి వైకాపా మండల పార్టీ నాయకుడు గొర్లి సూరిబాబు, నారపిన్ని చంద్రశేఖర్, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. రాజుపాలెం సూర్యనారాయణమూర్తి దేవాలయం కమిటీ ప్రతినిధులు కొణతాల బాబూరావు, గొల్లవిల్లి కోటేశ్వరరావు తదితరులు తెదేపా నాయకులు పరుచూరి భాస్కరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో వెంకటరమణకు పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.


వైకాపా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు


ధనమ్మ, రమణారావు దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయ బృందం


భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాజుపాలెం సూర్యనారాయణమూర్తి ఆలయ సిబ్బంది

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోపాలపురం పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టారు. పంచాయతీ పరిధిలోని గోపాలపురం, గోపాలపురం కాలనీ, వెంకటరమణపేట, కొత్త అక్కిరెడ్డిపాలెం గ్రామాల్లో 147 మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఉన్నారు. గోపాలపురానికి చెందిన 47 మంది పింఛనుదారులకు సోమవారం రూ.42,500లను బయోమెట్రిక్ ఆధారంగా వీఆర్వో సత్యవతి పంపిణీ చేశారు. మిగిలిన పింఛనుదారులకు 5వ తేదీలోపు పంపిణీ చేస్తామని తెలిపారు.


గోపాలపురం పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న వీఆర్వో

గ్రామసభలు నేడు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అక్కిరెడ్డిపాలెం, గోపాలపురం, భట్లపూడి గ్రామాల్లో మంగళవారం ఐదోవిడత జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలు వరకు ఈ సభలు కొనసాగుతాయన్నారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మండల శాఖల అధికారులు అందరూ హాజరవుతారని తెలిపారు. సమస్యలపై గ్రామస్థులు నుంచి వినతులు స్వీకరించి కొత్తగా వచ్చిన పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు మంగళవారం నుంచి కశింకోట మండలంలో నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. ఎంపీడీవో బి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో చెరకాం గ్రామం రామాలయంలో ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు, తహసీల్దారు కుంచె జ్ఞానవేణి ఆధ్వర్యంలో గురువుభీమవరం సామాజిక భవనంలో, ఈవోఆర్డీ కె.ధర్మారావు ఆధ్వర్యంలో గొబ్బూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. సంబంధిత శాఖల అధికారులంతా ఆయాబృందాలతో హాజరుకానున్నారు. ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ మలసాల ధనమ్మ హాజరయ్యే ఈ గ్రామసభలకు శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరవుతారు.

ఎస్‌బీఐ కాలనీలో వేడుకలు

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ కొత్తూరు ఎస్‌బీఐ కాలనీలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిగాయి. విజేతలకు పద్య కవితా సదస్సు రాష్ట్ర అధ్యక్షుడు కె.కోటారావు బహుమతులు అందజేశారు. ఎస్‌బీఐ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కిల్లాడ రాము, పప్పల రామకృష్ణ, మూర్తి, రాజేష్, స్వామి, వల్లి పాల్గొన్నారు.


బహుమతులిస్తున్న కోటారావు

దత్తక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయరహదారిని ఆనుకొని ఉన్న సిరసపల్లి గ్రామంలోని చింతామణి గణపతి దత్తక్షేత్రంలో సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. గణపతిని దర్శించుకోవడానికి భారీగా భక్తులు తరలివచ్చారు. క్షేత్ర ట్రస్టీలు ఎం.ఎస్ ఆర్.కె.మూర్తి, ఎం.ఆంజనేయరాజు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. చింతామణి గణపతిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మిశ్రా, కిరణ్‌లు గణపతికి గరిక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయుడికి తైలాభిషేకం నిర్వహించారు. భారీగా భక్తులు తరలిరావడంతో క్షేత్రం భక్తులతో రద్దీగా మారింది. ట్రస్టీలు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచి

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

అనకాపల్లి గ్రామీణం: కొత్తూరు నర్సింగరావుపేట బాప్టిస్టు చర్చిలో సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా చర్చిలో నూతన ఏడాది సందర్భంగా ఏసు రాకను కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 50 మంది నిరుపేదలకు రూ.10 వేలు చేసే దుప్పట్లను మాజీ సర్పంచి, సీనియర్ తెదేపా నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంటి, గోపి, పోతుల సుధాకర్, క్రైస్తవులు పాల్గొన్నారు.

భక్త బృందాల సత్కారం

కొత్తూరు(అనకాపల్లి): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి గాంధీనగరం అంజయ్యకాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పలు ఆధ్యాత్మిక, సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సోమవారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి గోప అప్పలాచార్యులు, శ్రీసూర్యనారాయణస్వామి ఆలయ అర్చకులు శ్రీకాంత్‌లను భక్త బృందాల ప్రతినిధులు సత్కరించారు.



ఊరెళితే ఊడ్చేస్తారు!

పట్టపగలే దొంగల హల్‌చల్



కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే

కొత్తూరులోని శారదానగర్‌లో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. పట్టపగలే చోరీలు జరుగుతున్నాయి. ఇంటికి తాళం వేస్తే చాలు.. దొంగలు వాలిపోతున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. వీరు ముఖానికి ముసుగులు వేసుకొని ప్రవేశిస్తున్నట్లు స్థానికులు చెపుతున్నారు.

ఇటు జాతీయరహదారికి అటు అనకాపల్లి పట్టణానికి మధ్యలో ఉన్న శారదానగర్ ఉద్యోగ, అధికార, ఉపాధ్యాయ, వ్యాపారులకు నిలయంగా మారింది. ఇక్కడే అనకాపల్లి సబ్ డివిజనల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంతో పాటు, గ్రామీణ పోలీస్ స్టేషన్ కార్యాలయం, పంచాయతీ, అటవీశాఖ కార్యాలయాలు ఉన్నాయి. శారదానగర్‌లోనే పలువురు పోలీస్ అధికారులు, విశ్రాంత పోలీస్ అధికారుల నివాసాలు ఉన్నాయి. అటువంటి ప్రాంతంలో ఇటీవల అధికంగా దొంగతనాలు జరుగుతున్నాయి. గత నెల 12వ తేదీన ప్రధాన రహదారిలో గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో పట్టపగలు రద్దీ సమయంలోనే పంచాయతీ కార్యదర్శి ఇంట్లో దొంగతనం జరిగింది. 35 తులాల బంగారంతోపాటు, రూ.3 లక్షల నగదు అపహరణకు గురైంది. గతంలో అక్కడి సమీపంలోనే ఓ జంట సాయంత్రం ఇంటికి తాళం వేసి, నడకకు వెళ్లి వచ్చే సమయానికి ఇంట్లో దొంగతనం జరిగింది. బంగారు వస్తువుల తోపాటు ల్యాప్‌టాప్, ఫోన్లు చోరీకి గురయ్యాయి. అలాగే ఎనిమిదో వీధిలో ఒంటరిగా ఉంటున్న మహిళ ఇంట్లో గ్యాస్ సిలెండర్లు, సామగ్రి అపహరించుకుపోయారు. ఇటీవల శారదానగర్‌లోని నాలుగో వీధిలో కంపోస్టుయార్డును ఆనుకొని ఉన్న వీరబాబు ఇంటికి ముసుగులు ధరించిన ఇద్దరు దొంగలు వచ్చారు. వీరబాబు, కుటుంబసభ్యులు ఆ సమయంలో ఇంటికి చేరుకోవడంతో వారు వెనక గోడ దాటి పరుగులు తీశారు. ఆ మరునాటి రాత్రి శారదానగర్ నాలుగో వీధిలోనే ఉన్న జిలానీ బాషా, శంకరరావు ఇంటి సమీపంలో ముసుగులు ధరించిన ముగ్గురు దొంగలు వచ్చారు. దీనిని గమనించిన స్థానికులు వెంటపడటంతో దొంగలు కూడా దొంగ.. దొంగ... అంటూ పరుగు తీసి కంపోస్టు యార్డు వైపు వెళ్లిపోయారు. దొంగలే దొంగ.. దొంగ.. అంటూ పరుగులు పెట్టడం స్థానికులకు ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రత్యేక నిఘా వేసి వీరి ఆట కట్టించాలని స్థానికులు కోరుతున్నారు. కొత్తూరు పంచాయతీ అనకాపల్లి పట్టణ పరిధిలో ఉండటంతో పట్టణ పోలీసులు, సెంట్రల్ క్రైమ్ విభాగం అధికారులు పంచాయతీ పరిధిలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే ఇటీవల పోలీస్ శాఖ ప్రవేశ పెట్టిన లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఇంటికి తాళం వేయాల్సిన పరిస్థితి వస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా మెసేజ్ పెట్టాలని సీసీఎస్ విభాగం డీఎస్పీ ఎలియా సాగర్, పట్టణ సీఐ విద్యాసాగర్‌లు స్థానికులను కోరుతున్నారు.


చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు(పాతచిత్రం)


శారదానగర్ ప్రాంతం

పాఠశాలలో ముత్యాల ముగ్గులు

ఏనుగుతుని(కశింకోట), న్యూస్‌టుడే: రంగవల్లులు విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనమని ప్రధానోపాధ్యాయులు శర్మ అన్నారు. మండలంలోని ఏనుగుతుని ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం విద్యార్థులకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులంతా ఉత్సాహంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పాఠశాలలో రంగవల్లులు వేస్తున్న విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నేడు ప్రారంభం

కొత్తూరు(అనకాపల్లి): అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఏఎంఏఎల్ కళాశాల ఒకటో బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ప్రారంభం కానుందని పథక అధికారి డాక్టర్ వాసుదేవరావు తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిబిరాన్ని సత్యనారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు ప్రారంభిస్తారని చెప్పారు.

కొవ్వొత్తులతో ప్రార్థనలు

కశింకోట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను కశింకోట మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏసు కృప ప్రార్థనా మందిరంలో పాస్టర్ విక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో మహిళలంతా కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పిల్లలు, పెద్దలు ప్రార్థన గీతాలు ఆలపించారు. పాస్టర్ బైబిలు పఠనం చేసి సూక్తులను వినిపించారు. స్థానిక ఆంధ్రా కల్వరీ సెంటినరీ బాపిస్టు చర్చిలో పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులంతా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు.


కశింకోట ఏసు కృప ప్రార్థనా మందిరంలో బోధనలు వివరిస్తున్న పాస్టర్ విక్టర్ డేవిడ్

జన్మభూమిలో ఉచిత కంటి వైద్యశిబిరాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగబోయే జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో కొత్తగా ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ ఐదోవిడత జన్మభూమి వినూత్నంగా జరపాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ఆసుపత్రి కంటివైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన వారికి అక్కడే సొంత నిధులతో కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తామన్నారు. సోమవారం అక్కిరెడ్డిపాలెం, భట్లపూడి జరగబోయే గ్రామాల్లోని జన్మభూమి సభల్లో 32 పంచాయతీ పరిధిలోని వారికి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ఆకట్టుకున్న మహిళల కోలాటం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలో మహిళలు నిర్వహించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకుని రామాలయం సుప్రభాత బృందం ఈ కోలాటం నిర్వహించారు. మహిళలంతా ఏకరూప దుస్తులు వేసుకుని గోవింద సంకీర్తన చేశారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో కోలాటం చేస్తామని నిర్వాహకులు చెప్పారు. ఇక్కడ మహిళలు కోలాటంపై శిక్షణ పొందారు. భజన బృందంతో కలిసి వీరంతా తెల్లవారుజామున కోలాటం చేస్తున్నారు. కొత్తవారికి కూడా ఇక్కడ ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని నేర్పుతున్నారు.

ఏటికొప్పాకలో పల్లకీ ఊరేగింపు

ఏటికొప్పాక (ఎలమంచిలి), న్యూస్‌టుడే: ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం గ్రామవీధుల్లో వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. పురవీధుల్లో పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. సంక్రాంతి వరకు గ్రామంలో ఇలా పల్లకీ సేవ నిర్వహిస్తామని అప్పలాచార్యులు వివరించారు.

త్రిపురాంతకస్వామికి విభూదితో అర్చన


స్వామిని అభిషేకిస్తున్న అర్చకులు

కశింకోట, న్యూస్‌టుడే: స్థానిక సర్వమంగళాంబ సమేత త్రిపురాంతకస్వామి వారి దేవాలయంలో శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్రలో సోమవారం రాత్రి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అర్చకులు వెలవలపల్లి సూర్యశంకరం ఆధ్వర్యంలో వేదపండితులు విభూదితో అభిషేకించారు. నూతన సంవత్సరం, సోమవారం కలిసిరావడంతో ఉదయం నుంచి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

సేవా కార్యక్రమాలు కొనసాగిద్దాం


జ్ఞాపికలతో సంస్థ సభ్యులు

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే : పట్టణంలో ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో ఉన్న శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ఆదివారం గ్రీన్‌క్లబ్ 2018-క్యాలెండర్‌ను క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట ఉమామహేశ్వరరావు, పొరెడ్ల రేంజర్ బేరా వినోద్‌కుమార్, కాండ్రేగుల సత్యనారాయణ, యల్లపు సూరిఅప్పారావు ఆవిష్కరించారు. 2017లో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నవారికి మెమెంటోలు అందజేశారు. క్లబ్ కన్వీనర్ ఫణిభూషణ్‌శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంతోపాటు ఈ ఏడాది గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణానికి చేపట్టవలసిన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు, క్లబ్ విధి విధానాలు వంటి అంశాలు క్యాలెండర్‌లో పొందుపర్చామన్నారు. కార్యక్రమంలో కొడమంచిలి వెంకట శివాజీ, కొయిలాడ శివాజీ పాల్గొన్నారు.

తెదేపా క్యాలెండర్ ఆవిష్కరణ

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర పార్టీ క్యాలెండర్‌ను తెలుగుదేశం పార్టీ గ్రామీణ జిల్లా కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మళ్ల సత్యనారాయణ, కె.మల్లేశ్వరరావు, బొడ్డేడ మురళి, కొణతాల తులసి, కోట్ని రామకృష్ణ, ఆడారి జగన్నాధరావు, మళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాలు, దేశాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల ప్రాత కీలకమని శాసనమండలి సభ్యులు పప్పల చలపతిరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్క్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ఆర్క్ కార్యవర్గంతో 2018లో చేపట్టనున్న కార్యక్రమాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న పప్పల చలపతిరావు మాట్లాడుతూ యువతను చైతన్యం చేయడంలో స్వచ్ఛంద సంస్థల కృషి చాలా అవసరమన్నారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆర్క్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫారెస్టు రేంజర్ ఆఫీసర్ రామ్ నరేష్, ఏడమ్స్ వెంకటరావు, దేముడు మాష్టారు, విశ్రాంత సీఐ సూర్యనారాయణ, పి.వి.రమణమూర్తి, ప్రసాద్‌రాజు, దేముడు సన్మానించారు.



పప్పల చలపతిరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అటవీశాఖాధికారి రామ్‌నరేష్, ప్రసాద్ తదితరులు

4న ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 4న నగరానికి రానున్నారు. ఈనెల 2 నుంచి జరగనున్న 'జన్మభూమి-మావూరు'లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఆరోజు నగరానికి రానున్నారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం నగరానికి చేరుకొనే సీఎం కొద్దిసేపు మాత్రమే ట్రాన్సిట్ హాల్ట్ చేయనున్నారు. అనంతరం హెలికాప్టర్‌లో శ్రీకాకుళం వెళ్లనున్నారు. రాత్రికి శ్రీకాకుళంలో బసచేసి, 5న ఉదయం నగరానికి చేరుకొని ప్రత్యేక విమానంలో తిరుగుప్రయాణం కానున్నారు.

7న జిల్లా పర్యటనకు...

జన్మభూమి-మావూరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈనెల 7న జిల్లా పర్యటనకు సీఎం రానున్నారు. ఆ రోజు నగరం, గ్రామీణ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలకు సీఎం హాజరయ్యే అవకాశం ఉంది.

కళాంజలిలో 'మ్యారీగోల్డ్' వస్త్రశ్రేణి



ఈనాడు, హైదరాబాద్: చేనేతలకు, అల్లికలకు సరికొత్త డిజైన్లకు చిరునామాగా నిలుస్తున్న కళాంజలిలో ఇప్పుడు సంప్రదాయ మ్యారీగోల్డ్ డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. కార్యాలయాలకు వెళ్లేటప్పుడు, ఇంట్లో వేసుకునేందుకు అనువుగా.. కాటన్, సిల్క్ దుస్తులు ఆకట్టుకుంటున్నాయి. మంగళగిరి కుర్తీపైన నలుపు రంగు ముద్రలతో... కాలర్ దగ్గర పూల అల్లికలు మరింత ఆకర్షణగా కనిపిస్తున్నాయి. మంగళగిరి బాటమ్, కాటన్ దుప్పట్టాలు ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్నాయి.

వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjali.com సందర్శించండి.

పోలీస్ డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, (న్యూస్‌టుడే): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం జిల్లా శాఖ ముద్రించిన డైరీ, క్యాలెండర్‌ను ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ సోమవారం ఆవిష్కరించారు. విశాలాక్షినగర్‌లోని కైలాసగిరి ఆర్మ్‌డ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. స్పెషల్ పార్టీ పోలీసులకు బూట్లు, ఎ.ఆర్ పోలీసులకు మొక్కలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఆర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

బలరాముడి అలంకరణలో అప్పన్న స్వామి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి సోమవారం భక్తకోటికి శ్రీబలరాముడి అలంకరణలో దర్శన భాగ్యం కల్పించారు. రాపత్ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో రాత్రి 7 గంటల తర్వాత భక్తులకు స్వామి దర్శనాలు నిలుపుదల చేశారు. అనంతరం స్వామికి పట్టు వస్త్రాలు, స్వర్ణాభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. ఆస్థాన మండపంలో పూజాధికాలు పూర్తి చేశారు. స్వామిని ముత్యాల పల్లకిలో అధిష్ఠింపచేసి, నాదస్వర, మంళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ తిరువీధి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.



అప్పన్నస్వామి తిరువీధి ఉత్సవం

అంతర్ కళాశాలల హాకీ పోటీలకు ఎలమంచిలి విద్యార్థులు

ఎలమంచిలి: అంతర్ కళాశాలల పురుషుల, స్త్రీల హాకీ పోటీలకు ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ పోటీల్లో వీరు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ మాల్యాద్రి చెప్పారు. పురుషుల విభాగంలో బీకాం విద్యార్థి బి.గణేష్, స్త్రీల విభాగంలో జె.దేవి, పి.దేవి, ఎస్.యామిని, ఎం.వరలక్ష్మి, టి.విజయమాధవి ఎంపికయ్యారన్నారు. బెంగుళూరులో పురుషుల, తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయంలో స్త్రీలకు పోటీలు జరుగుతాయన్నారు. విద్యార్థుల ఎంపికపై ప్రిన్సిపాల్ మాల్యాద్రి, వైస్ ప్రిన్సిపాల్ ఆడారి పూరీ జగన్నాథం, వ్యాయామ అధ్యాపకుడు ప్రసాద్, కళాశాల సిబ్బంది అభినందించారు.



హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశ్వవిద్యాలయ స్థాయి ఎన్ఎస్ఎస్ పోటీలకు ఎంపిక

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జాతీయ సేవాపథం (ఎన్ఎస్ఎస్) అంతర్ కళాశాలల పోటీల్లో ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్విజ్, పాటలు, పద్యపఠన పోటీల్లో వీరు ఎంపికయ్యారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆడారి పూరీజగన్నాధం చెప్పారు. క్విజ్‌లో బీఎస్సీ విద్యార్థులు వి.దుర్గాప్రసాద్, ఎ.వంశీ, డి.భారతి, పాటల పోటీల్లో ఎం.సంతోషి, పద్య పఠనంలో జి.సాయిదుర్గాప్రసాద్ ఎంపికయ్యారని ఆయన వివరించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో మంగళవారం నుంచి జరగనున్న పోటీల్లో వీరు పాల్గొననున్నారు. వీరి ఎంపికపై ప్రిన్సిపాల్ మాల్యాద్రి, ఎన్ఎస్ఎస్ అధికారులు వి.రాజశేఖర్, బి.లక్ష్మి, హర్షం వ్యక్తం చేశారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పెదబొడ్డేపల్లి కూడలిలో బుద్ధ విగ్రహం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం పురపాలికలోని పెదబొడ్డేపల్లి కూడలిలో బుద్ధుని విగ్రహం ప్రతిష్ఠించాలని నిర్ణయించారు. ఈ కూడలి నుంచి కశింకోట మండలం తాళ్లపాలెం రోడ్డు విస్తరణకు రూ.31 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ కూడలిలో విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల కొత్త సోయగం సంతరించుకోనుంది. ప్రస్తుతం ఇక్కడ ట్రాఫిక్ పోస్టు ఉంది. పెదబొడ్డేపల్లిలోని తారురోడ్డు స్థానంలో సిమెంట్ రోడ్డు వేస్తున్నారు. తారురోడ్డుకి ఐదేళ్లకోమారు నిర్వహణ అవసరం. సిమెంట్ రోడ్డయితే ఇరవై ఏళ్ల వరకు ఈ ఇబ్బందిలేదు. నాలుగు వైపుల నుంచి వచ్చే వాహనాల రద్దీతో తారురోడ్డు తరచూ దెబ్బతినడంతో ఇప్పుడు సిమెంట్ రోడ్డు వేయాలని నిర్ణయించారు. ఇటీవల పెదబొడ్డేపల్లి నుంచి నర్సీపట్నం పాత కల్పన థియేటర్ వరకు రోడ్డు నిర్వహణ పనులకు రూ.1.10 కోట్లు మంజూరయ్యాయి. ఈ కూడలిలో సిమెంట్‌రోడ్డు కోసం ఈ నిధుల్లో దాదాపు రూ.5 లక్షలు వినియోగించాలని నిర్ణయించారు.

యోగా, చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన రవి కాన్వెంట్ విద్యార్థులు మంచి ప్రతిభను కనపర్చి వివిధ పోటీల్లో బహుమతులు గెల్చుకున్నారు. విజేతలైన విద్యార్థులను కాన్వెంట్ కరస్పాండెంట్ బంటు మురళి, యోగా గురువు సతీష్, పరిపాలనాధికారి శేఖర్ సత్కరించి అభినందించారు. విశాఖ ఉత్సవ్‌లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీలో ఎనిమిది నుంచి 11 ఏళ్ల వయసు విభాగంలో జి.లయవర్ధన్ ప్రథమ స్థానం, డి.రామచరణ్ ద్వితీయ స్థానం పొందారని కరస్పాండెంట్ మురళి తెలిపారు. బాలికల విభాగంలో పి.వెన్నెల ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో రఘురాం, యుగంధర్ గీసిన చిత్రాలు ప్రథమ స్థానంలో నిలవగా మరో 17 మంది విద్యార్థుల చిత్రాలకు కన్సొలేషన్ బహుమతులు వచ్చాయని అన్నారు.



విజేతలైన విద్యార్థులు

అక్కిరెడ్డిపాలెంలో రౌడీషీటర్ హత్య

➡ మద్యం మత్తులో ఘర్షణ

➡ పోలీసుల అదుపులో నలుగురు అనుమానితులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేళ ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో అక్కిరెడ్డిపాలెంలోని మల్లమ్మ పేరంటాల గుడి ప్రాంతంలో రౌడీషీటరు షేక్ కుమార్ (24) హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో ఘర్షణ ఈ హత్యకు దారి తీసిందని పోలీసులు చెప్పారు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజువాకకు చెందిన షేక్‌కుమార్ ఆదివారం రాత్రి మద్యం సేవించి అక్కిరెడ్డిపాలెం వైపు వెళ్తుండగా గాజువాక పోలీసులు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతను తన స్నేహితుడి మోటారుసైకిల్‌పై అక్కిరెడ్డిపాలెంలోని మల్లమ్మ పేరంటాల గుడి పక్కకు వెళ్లాడు. అక్కడ మద్యం సేవిస్తుండగా.. అదే సమయంలో మరో నలుగురు యువకులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి సడన్ బ్రేక్ వేశారు. దీంతో షేక్‌కుమార్ వారితో వాగ్వాదానికి దిగాడు. ఇది ఘర్షణకు దారి తీసింది. ఆ యువకులు కుమార్ తలపై రాళ్లతో బలంగా కొట్టడంతో భారీగా రక్తస్రావమయింది. స్థానికులు వెంటనే స్పందించి కుమార్‌ను కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ అతను మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ఏసీపీ రామ్మోహన్‌రావు, సీఐ ఇమ్మానుయేల్ రాజు, ఎస్ఐలు శ్రీనివాస్, మన్మధరావు, అశోక్‌చక్రవర్తి పరిసర ప్రాంతాల వారిని విచారించారు. సీఐ ఇమ్మానుయేల్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



షేక్ కుమార్ (పాతచిత్రం)

కుమార్‌పై మూడు స్టేషన్లలో కేసులు

షేక్ కుమార్‌పై 2010 నుంచి పలు కేసులున్నాయని సీఐ ఇమ్మానుయేల్ రాజు తెలిపారు. గాజువాక, కంచరపాలెం, హార్బర్ స్టేషన్లలో దొంగతనాలు, హత్యాయత్నాల కేసులు నమోదయ్యాయన్నారు. చాలాకాలంపాటు కంచరపాలెంలో ఉన్న కుమార్ ప్రస్తుతం గాజువాకకు మకాం మార్చాడని చెప్పారు. తల్లి లంకెలపాలెంలో ఉంటోందన్నారు. కుమార్ నేర ప్రవృత్తితో సైకోలా ప్రవర్తించేవాడన్నారు.

కలగలిసిన ఇళ్లు.. అరుగు.. పొరుగు జిల్లాల్లో..

ఓ ద్వారం విశాఖలో.. మరొకటి తూగోలో!

పెనవేసుకున్న ఊళ్లు

సరిహద్దు వింతలు

వారంతా కలిసి మెలిసి తిరుగుతారు. ఒకే ఊరివారిలా కలిసే ఉంటారు. ఒకరింటికి మరొకరు వెళ్తుంటారు. సంబంధాలు కలుపుతారు. అనురాగం పంచుకుంటారు. ఇదంతా ఒకే గ్రామంలో ఉమ్మడి కుటుంబమని భావిస్తున్నారా కానే కాదు. ఒక్క ఊరు కాదు. ఒకే మండలం అంతకన్నా కాదు. విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలు కలిసి ఉన్న యర్రభూపాలపట్నం, భీమవరపుకోట గ్రామాలు. సరిహద్దు చూస్తే చాలా చిత్రం ఒక ఇల్లుకి పక్క పక్కగా ఉన్న రెండు గుమ్మాల్లో ఒకటి విశాఖ జిల్లాలో మరొకటి తూర్పు గోదావరిలో ఉన్నాయి.

నాతవరం, న్యూస్‌టుడే

విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల సరిహద్దులు అన్నదమ్ముల వలే అనేక చోట్ల పక్కపక్కనే కలిసి ఉన్నాయి. నాతవరం మండలం యర్రభూపాలపట్నం వద్ద సరిహద్దు చిత్రం రాష్ట్రంలోనే ప్రత్యేకత సంతరించుకుంది. ఇక్కడ యర్రభూపాలపట్నం గ్రామం తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు మండలం భీమవరపుకోటలో మిళితమైంది. 60 ఏళ్లకు పూర్వం పుట్టిన వ్యక్తులను అడిగినా తాము పుట్టే నాటికే ఈ సరిహద్దు ఇలా ఉందని చెబుతున్నారు. పేరుకే రెండు జిల్లా వాసులైనా కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ దాసరి నారాయణమూర్తి ఇంటి భాగంలో ఒక గుమ్మం విశాఖ జిల్లాలో ఉంటే మరో గుమ్మం తూర్పు గోదావరిలో ఉంది. మరో ఇంటి వరండా విశాఖలో ఉంటే గుమ్మం పక్క జిల్లాలో ఉండడం విశేషం.


ఒకే ఇంటి రెండు ద్వారాలు రెండు జిల్లాల్లో..


ఇంటి అరుగు విశాఖ, గుమ్మం తూర్పు గోదావరి

సందడిలోనూ విచిత్రమే

విశాఖ సరిహద్దులోని మరిడమ్మ ఆలయం ఈ గ్రామాలకు ఆరాధ్యదైవం. భీమవరపుకోట ప్రజలంతా అక్కడి గుడికి వెళ్లి వారితో మమేకమై పూజలు చేస్తే ఇదే సమయంలో ఇక్కడ ఉత్సవ కార్యక్రమంలో విశాఖ వాసులు కలిసి కార్యక్రమాల్లో నిమగ్నం అవుతున్నారు. ఏదైనా చర్చించుకోవాలన్నా అందరూ కలిసి మాట్లాడుకునే రచ్చబండ ప్రత్యేకంగా ఉంది. ఒక వీధిలో తాగునీరు పక్క జిల్లా వాసులు వాడుకుంటే మరో చోట తూ.గో. జిల్లా నీళ్లే మన వాళ్లకు ఆధారమయ్యాయి. ఇక రోడ్ల నిర్మాణంలో ఎవరికి వారు ప్రత్యేకతను చాటుకున్నారు. సరిహద్దు దాటి అంగుళం కూడా ముందుకు వెళ్లలేదు. సరిహద్దులో గృహ నిర్మాణంలో విశాఖ జిల్లా నుంచి ఇళ్లు ఎక్కువగా ఇవ్వడంతో కొంతమందికి అవకాశం రావడంతో వారు జిల్లా వాసులుగా మారారు.


రచ్చబండపై ఇరు జిల్లావాసుల ముచ్చట్లు

చదువుకు సమస్యలొస్తున్నాయి



విశాఖ పరిధిలోని మండల పరిషత్తు పాఠశాల్లో చదివి ఉన్నత పాఠశాలకు కేవలం 30 మీటర్ల దూరంలో ఉన్న జడ్పీ పాఠశాలకు వెళ్తే ఇది నాన్‌లోకల్‌గా పరిగణిస్తున్నారు. అంతా కలిసున్నా చదవులకు కొంత సమస్య వస్తుంది. అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలు విషయంలోనూ ఎవరి దారి వారిదే అవుతుంది. దీంతో కొంత బాధ కలుగుతుంది.

- చిటికెల రామ్మూర్తి నాయుడు, విశాఖ జిల్లా


వైద్యానికి ఇక్కట్లు ఎన్నో...



భౌగోళికంగా మేము మండల కేంద్రం నాతవరానికి దూరంగా ఉంటున్నాం. దీంతో పక్కనే ఉన్న కోటనందూరు ఆరోగ్య కేంద్రానికి వెళితే అక్కడ మాకు పూర్తిస్థాయిలో సేవలు లభించడం లేదు. ఈమధ్య గ్రామంలో ఒకే కుటుంబంలో ఇద్దరికీ అనారోగ్యం వచ్చినపుడు ఇద్దరినీ వేర్వేరు చోట్లకు వైద్యానికి పంపించాం. పోలియో, తదితర వ్యాక్సిన్ ఇచ్చే విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటాం.

- రాజకుమారి, ఆశా కార్యకర్త, విశాఖ జిల్లా

అంతా కలిసే ఉన్నాం



జిల్లాలు వేరైనా అంతా కలిసే ఉన్నాం. పథకాల అమలు విషయంలో కొన్నింట మాకు మేలని భావిస్తున్నాం. ఇక్కడున్న రెండు గ్రామాలు రెండు జిల్లాల్లో ఉన్నా ఆ ప్రాంతాలకు మంత్రులు అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు ప్రాతినిధ్యం వహిస్తున్నందున మాకు పెద్దగా ఇబ్బందులు లేవు. నా చిన్న వయసులోనే సరిహద్దును విభజించారట. చాలాకాలం క్రితం రెండు గ్రామాల మధ్య తగాదా వచ్చినా అనంతరం కలిసి జీవిస్తున్నాం.

- అమ్మనపూడి సింహాచలం, తూర్పుగోదావరి

తెలియజేసేందుకా.. తికమక పెట్టేందుకా?

పక్కపక్కనే రెండేసి బోర్డులు

ఊరుపేర్లే మార్చేసిన వైనం

ఆర్‌అండ్‌బీ అధికారుల వింత చర్యలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

విశాఖ నగరంలోని కూర్మన్నపాలెం నుంచి స్టీలుప్లాంటు, పరవాడ, అచ్యుతాపురం మీదుగా ఎలమంచిలి రోడ్డులో వెళ్తూ ఏ ఊరికొచ్చామని యథాలాపంగా బోర్డుల వంక చూశారా? దానివల్ల మీకు అదే ప్రాంతమో అర్థం అయ్యేదానికంటే అయోమయమే ఎక్కువవుతుంది. కొత్త ప్రయాణికులకు అవగాహన కల్పించే లక్ష్యంతో కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఏర్పాటు చేయిస్తున్న బోర్డులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా గందరగోళానికి కారణమవుతున్నాయి. ఏకంగా ఊరు పేర్లనే మార్చడం, ఎదురుగా కనిపించే కూడలి ఏ ఊరుదనే విషయాన్ని కనీసం పట్టించుకోకుండా బోర్డులను ఏర్పాటు చేశారు. అవసరం లేకపోయినా ఒకోచోట రెండేసి బోర్డులు ఏర్పాటు చేశారు. ఒకే కూడలిని రెండు గ్రామాలుగా పేర్కొంటూ మరీ బోర్డులను ఏర్పాటు చేశారంటే అధికారులు ఏస్థాయిలో నిర్లక్ష్యం ప్రదర్శించారో అర్థం చేసుకోవచ్చు. నిత్యం వందలాది మంది ప్రయాణం చేసే అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలికి వచ్చే మార్గంలోనే ఈ బోర్డులు ఇలా ఉన్నాయి. వెదురువాడ గ్రామాన్ని ఎదురువాడగానూ పేర్కొంటూ 30 మీటర్ల దూరంలో రెండు బోర్డులను ఏర్పాటు చేశారు. మడుతూరు కూడలి వద్ద అసలు జిల్లాలోనే లేని దోసూరుపాలెం కూడలి అంటూ పక్కపక్కనే రెండు బోర్డులను ఏర్పాటుచేశారు. ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి సొంత జిల్లాలోనే ఆ శాఖ పనితీరు ఇలా విచిత్రంగా ఉండటంపై విమర్శలు వస్తున్నాయి.



ముందు ఇలా సరిగ్గానే..


అంతలోనే పేరు మారిపోయిందే..



ఒకే కూడలిలో రెండు జంక్షన్లా...



ఆవసోమవరం పేరుకొచ్చిన తిప్పలు



అసలు ఇలాంటి ఊరెక్కడుంది సారూ?

భీమాలమ్మ.. బొర్రాకు సరిజోడు


సహజ సిద్ధంగా ఏర్పడిన గుహలు

దృష్టిసారిస్తే పర్యటకంగా అభివృద్ధి

“విశాఖ మన్యంలో ఓ నవ లోకం వెలుగులోకి వచ్చింది. హుకుంపేట, అనంతగిరి మండలాల సరిహద్దులో పాటిపల్లి గ్రామానికి సమీపంలో సహజ సిద్ధంగా ఏర్పడిన గుహలు వెలుగు చూశాయి. ఈ గుహలను స్థానికులు భీమాలమ్మ గుహలుగా పిలుస్తుంటారు. వీటి గురించి ఎన్నో కథలు ఉన్నాయి.”

హుకుంపేట, న్యూస్‌టుడే

బొర్రా గుహల కంటే పెద్ద పరిమాణంలో ఉన్న భీమాలమ్మ గుహల లోపలకు 70 మీటర్లకు మించి వెళ్లేందుకు వీలవదు. చీకటి కారణంగా లోపలకు వెళ్లేందుకు ఎవరూ సాహసం చేయడం లేదు. గుహల ప్రవేశ మార్గంలో 8 మీటర్ల వెడల్పు ఉండగా.. లోపలకు వెళ్లే కొద్దీ వెడల్పు పెరుగుతోంది. కాగడాలతో వెళ్లినా సగం దూరం చేరుకున్నాక తిరిగి వెనక్కు రావాల్సిందే. గుహ లోపల భాగం అంతా అరుణ వర్ణంలో కనిపిస్తోంది. అంతా చీకటిగా ఉండటంతో వన్యప్రాణులకు గుహలు ఆవాసంగా మారాయి. వెలుతురు ఉన్నంత వరకు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన గిరిజనులు వంట చెరకును గుహల్లో భద్రపరచుకుని ఏడాది పొడవునా వాడుకుంటుంటారు. ఏడాది ఒకసారి గుహల వద్ద భీమాలమ్మ అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గుహలు అటవీ ప్రాంతంలో ఉండటంతో అభివృద్ధికి నోచుకోలేదు. పర్యటక శాఖ దృష్టిసారిస్తే భీమాలమ్మ గుహల సందర్శనకు వచ్చే వారి సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయడంలో సందేహం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.


భీమలమ్మ గుహలోకి వెళ్లే మార్గం

గుహలకు చేరుకునేది ఇలా..?

హుకుంపేట నుంచి బాకూరు మీదుగా మత్స్యపురం చేరుకోవాలి. అక్కడి నుంచి పాటిపల్లి గ్రామానికి వెళ్లాలి. పాటిపల్లి నుంచి కాలినడకన అర కి.మీ. దూరం వెళ్తే భీమాలమ్మ గుహల వద్దకు చేరుకోవచ్చు. హుకుంపేట నుంచి గుహల వరకు సుమారు 40 కి.మీ. దూరం ఉంటుంది.


మరో గుహకు వెళ్లే దారి


లోపల ఇలా..



గుహలో ఏర్పడిన పుట్టలు

వంతెనలపై.. సౌర దీపాల వెలుగు!

ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఇన్నాళ్లూ చీకట్లో మగ్గిపోయిన వంతెనలు ఇకపై సౌర దీపాలతో కొత్త కాంతిని సంతరించుకోనున్నాయి. రివాల్వింగ్ స్టడ్స్‌గా పేర్కొనే ఈ దీపాలు రంగులకాంతులతో వెలుగుతూ ఆరుతూ ఉంటాయి. ఇక్కడ వంతెన ఉందని, నెమ్మదిగా జాగ్రత్తగా వెళ్లాలన్న సంకేతంగా ఈ దీపాలు అమర్చుతున్నారు. వీటికి సౌరశక్తిని జోడిస్తున్నారు. చీకటి పడగానే వాటంతట అవే వెలుగుతాయి. ఉదయపు వెలుగు రాగానే ఆరిపోతాయి. జిల్లాలో తొలుత కశింకోట మండలం తాళ్లపాలెం నుంచి మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ, నర్సీపట్నం మండలాల్లో దాదాపు 15 ప్రధాన వంతెనలపై వీటిని అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఒక్కో దీపానికి రూ.23 వేలు వరకు ఖర్చవుతుంది. తొలివిడతలో దాదాపు 80 దీపాలు అవసరమని అంచనా వేశారు. రవాణా, పోలీస్‌శాఖల సంయుక్తంగా పరిశీలన చేసి తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలుగా (బ్లాక్‌స్పాట్స్)గా గుర్తించిన వంతెనల వద్ద తొలుత వీటిని అమరుస్తారు. తాళ్లపాలెం సమీపంలో గెడ్డపై, మాకవరపాలెం మండలం జడ్.గంగవరం వద్ద ఏలేరు కాలువపై, మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం వద్ద సర్పానదిపై, నర్సీపట్నం మండలం బయ్యపురెడ్డిపలెం వద్ద గొలుగొండ మండలం చీడిగుమ్మల వద్ద వరాహా నదిపై, బొడ్డేరు గెడ్డపై వంతెనలు ఉన్నాయి. వీటిపై దశాబ్దాలుగా ఎలాంటి దీపాలు లేవు. కొన్ని కీలక మలుపుల్లో వంతెనలు ఉన్నాయి. ఇలాంటి చోట్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. నిత్యం ఈ మార్గంలో తిరిగే మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇక్కడ రివాల్వింగ్ స్టడ్స్ అమర్చాలని అధికారులను ఆదేశించడంతో ఇప్పుడు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. 16వ నంబరు జాతీయ రహదారిపై కొన్ని వంతెనల వద్ద దీపాల మాదిరిగానే ఇక్కడా పెడుతున్నారు.

ప్రస్తుతం వంతెనపైకి ఒక వాహనం రాగానే మరో వాహనం వంతెనపైకి ప్రవేశించాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉంది. వేగంగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేవరకు వంతెన ఉన్నట్టు హెచ్చరిక కనిపించదు. ఈ దీపాలు అమర్చడం వల్ల దూరం నుంచే వంతెన ఉందని తెలుస్తుంది. దీంతో వాహనాల వేగాన్ని డ్రైవర్లు తగ్గించి నెమ్మదిగా ప్రవేశిస్తారు. ప్రధానంగా వంతెనలపై బైకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. తప్పుకొనే మార్గం లేకపోవడంతో రక్షణ గోడలను ఢీకొట్టి పడిపోతున్నాయి. దీంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. బయ్యపురెడ్డిపాలెం వద్ద ఆంగ్లేయుల కాలం నాటి వంతెనను అనేక వాహనాలు రాత్రివేళ ఢీ కొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల ఒక వాహనం ఢీ కొట్టడంతో ముఖద్వారంలో రక్షణగోడ దెబ్బతింది. ఇలాంటివి సర్వసాధారణమయ్యాయి.

వాహన చోదకుల భద్రత కోసమే...

జిల్లాలో వాహనాల రాకపోకలు పెరిగాయి. ఇందుకు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేపట్టాం. ఇప్పుడు పురాతన వంతెనలకు సౌరశక్తితో పని చేసే రివాల్వింగ్ స్టడ్స్ అమర్చడం వల్ల వాహన చోదకులకు హెచ్చరికగా ఉంటుంది. తద్వారా ప్రమదాలను నివారించవచ్చు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బ్లాక్‌స్పాట్‌గా అధికారులు గుర్తించారు. వారి నివేదికలను అనుసరించి ఈ వంతెనల వద్ద సౌరదీపాలను పెడుతున్నాం. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుంది.



- చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి


నర్సీపట్నం పురపాలికలోని బయ్యపురెడ్డిపాలెంలోని ఆంగ్లేయుల నాటి వంతెన

కదనోత్సాహం...

'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: యువ క్రికెటర్లలో కదనోత్సాహం తొణికిసలాడుతోంది. లక్ష్యం ఎంతటి కఠినమైనదైనా వెన్నుచూపక ముందడుగేస్తున్నారు. బ్యాట్ పట్టినా.. బంతితో చెలరేగినా తుది వరకూ క్రీడాస్ఫూర్తితో పోరాడుతున్నారు. నారాయణ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. పోటీలన్నీ చివరి దశకు చేరుకుంటుండడంతో జిల్లా స్థాయి ఛాంపియన్‌గా నిలవాలన్న లక్ష్యంతో క్రీడాకారులు తమ నైపుణ్యాలను వెలికి తీస్తున్నారు. కొత్త ఏడాది రోజున సోమవారం భీమిలి జీవీఎంసీ మినీ మైదానంలో జరిగిన పోటీలు హుషారుగా సాగాయి.

02-01-2018 మంగళవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: ఎస్.వి.వి.పి. వి.ఎం.సి. డిగ్రీ కాలేజి, ఎం.వి.పి. కాలనీ Vs ఆదిత్య డిగ్రీ కాలేజి, గాజువాక

ఉదయం 10.30 గంటలకు: డా॥ వి.ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, మద్దిలపాలెం Vs సంయుక్త డిగ్రీ కాలేజి, అనకాపల్లి

మధ్యాహ్నం 12.30 గంటలకు: అవంతి ఇంజినీరింగ్ కాలేజి, తామరం, మాకవరపాలెం Vs విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ, దువ్వాడ

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ Vs సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం & మేనేజ్‌మెంట్

ఉదయం 10.30 గంటలకు: ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి Vs సాంకేతిక ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి మేనేజ్‌మెంట్ (ఎస్.ఐ.టి.ఎ.ఎమ్.), పి.ఎం.పాలెం

మధ్యాహ్నం 12.30 గంటలకు: రఘు కాలేజి ఆఫ్ ఫార్మశి, దాకమర్రి Vs విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, మిందివానిపాలెం.

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

03-01-2018 బుధవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది Vs రఘు డిగ్రీ కాలేజి, దాకమర్రి

ఉదయం 10.30 గంటలకు: సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs ఎ.క్యూ.జె. డిగ్రీ & పీజీ కాలేజి, గుడిలోవ

మధ్యాహ్నం 12.30 గంటలకు: టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక Vs దాడి వీరునాయుడు కాలేజి, అనకాపల్లి

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: సుజన కాలేజి ఆఫ్ ఫార్మశి, ఆనందపురం Vs పైడా కౌశిక్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, గంభీరం

ఉదయం 10.30 గంటలకు: ఎన్.ఎస్.ఆర్.ఐ.టి, శొంఠ్యాం Vs వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

మధ్యాహ్నం 12.30 గంటలకు: బి.వి.కె. డిగ్రీ కాలేజి, ద్వారకానగర్ Vs అనిట్స్, సంగివలస

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐ.ఎన్.ఎస్. శాతవాహన

ఉదయం 8.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి Vs సెయింట్ జేవియర్స్ డిగ్రీ కాలేజి, పెందుర్తి

ఉదయం 10.30 గంటలకు: విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ Vs ఎస్.వి.వి.పి. వి.ఎమ్.సి. డిగ్రీ కాలేజి, ఎం.వి.పి. కాలనీ (or) ఆదిత్య డిగ్రీ కాలేజి, గాజువాక

మధ్యాహ్నం 12.30 గంటలకు: చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది Vs రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి



36 పరుగులతో విశాఖ టెక్నికల్ క్యాంపస్ జయభేరి

ప్రారంభపు మ్యాచ్‌లో విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 36 పరుగుల తేడాతో ప్రత్యర్థి ఏవీఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై జయభేరి మోగించింది. తొలుత విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 117 పరుగుల భారీ స్కోరు చేసింది. సుభాష్ అద్భుత బ్యాటింగ్‌తో 58 పరుగులు చేశాడు. అనంతరం ఏవీఎన్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 67 పరగులు చేసి ఓటమిని చవిచూసింది.

ఉత్కంఠ పోరులో 'వెల్ఫేర్' జట్టు గెలుపు



మరో మ్యాచ్‌లో వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ జట్టు 5 పరుగుల తేడాతో ఎస్.జి.ఎ.ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూషన్స్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 96 పరుగులు చేసింది. ఎం.మురళీధర్‌రావు 37 పరగులు చేశాడు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు తుదివరకూ పోరాడి 10 ఓవర్లలో ఒక వికెటు నష్టానికి 91 పరుగులు చేసింది. జె.సాయికుమార్ 48 పరుగులతో రాణించినా జట్టును గెలిపించలేకపోయాడు.



సెయింట్ జేవియర్స్ జట్టు విజయం

సెయింట్ జేవియర్స్ జట్టు 3 వికెట్ల తేడాతో ఇండో అమెరికన్ ఇన్‌స్టిట్యూషన్స్‌పై విజయం సాధించింది. తొలుత ఇండో అమెరికన్ ఇన్‌స్టిట్యూషన్స్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 82 పరుగులు చేసింది. వై.సాయి 42 పరుగులు చేశాడు. అనంతరం సెయింట్ జేవియర్స్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 83 పరుగులు చేసి విజయలక్ష్యాన్నందుకుంది. భరత్ 30 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డాడు.

క్రీడాకారులకు వైద్యసేవలు

క్రీడాకారులు గాయాలబారిన పడినా లేదా అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. భీమిలి మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి కళాపీఠం అంబులెన్స్‌ను, వైద్యులను ఏర్పాటుచేశారు.

నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణకు ఆర్థికశాఖ ఆమోదం

మంత్రి అయ్యన్నపాత్రుడు వెల్లడి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణకు అవసరమైన నిధులకు ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు సంతకం చేశారని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ రోడ్డును వంద అడుగులకు విస్తరించేందుకు రూ.160 కోట్లు అవసరమన్నారు. బడ్జెట్‌లో రూ. 60 కోట్లు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఈ నిధులు దుకాణాలు, ఇళ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారంగా చెల్లిస్తామన్నారు. తన శాఖ నుంచి రూ.20 కోట్లు నుంచి రూ.30 కోట్లు వరకు మంజూరు చేయడానికి అవకాశం ఉందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందే విస్తరణ పనులు పూర్తి చేయాలన్నది తన ఆలోచన అని స్పష్టంచేశారు. గత ఆర్థిక సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది తన శాఖకు ఎనిమిది వేల కోట్ల రూపాయలు కేటాయించే అవకాశం ఉందన్నారు. ఎన్నికల ముందు తాను ఇచ్చిన వాగ్దానాల్లో 98 శాతం నెరవేర్చానని తెలిపారు. హామీ ఇవ్వకుండా ఆయుష్షు ఆసుపత్రి, ఇండోర్ స్టేడియం మంజూరు చేశామన్నారు. నర్సీపట్నం విద్యుదీకరణ, చెరువుల పూడికతీత పూర్తిచేశామన్నారు. డిగ్రీ కళాశాలలో పి.జి. కోర్సు మంజూరైందని చెప్పారు. పెదబొడ్డేపల్లి గురుకులాన్ని జూనియర్ కళాశాలగా మార్పు జరగాలన్నారు. నర్సీపట్నానికి నాలుగువేలకు పైగా ఇళ్లు మంజూరు చేశామని, ఫ్రిబవరిలో ఇవి మొదలవుతాయని వివరించారు.

నేటి నుంచి జన్మభూమి - మా ఊరు

న్యూస్‌టుడే – విశాఖపట్నం

మంగళవారం నుంచి 11వ తేదీ వరకు రోజూ ఏదో ఒక అంశంపై చర్చ నిర్వహిస్తారు. ఆ అంశాలను ఖరారు చేసిన ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. 2న - సంక్షేమం - సంతృప్తి, 3న ఆరోగ్యం - ఆనందం, 4న స్వచ్ఛాంధ్రప్రదేశ్, 5న విద్యా వికాసం, 6న మౌలిక వసతులు, 7న సహజ వనరులు - అభివృద్ధి, 8న వ్యవసాయం - అనుబంధరంగాలు, 9న సుపరిపాలన - టెక్నాలజీ, 10న విజన్ - స్వర్ణాంధ్రప్రదేశ్ అంశాలపై చర్చ ఉంటుంది. 11న ఆనందలహరి పేరుతో యువత, మహిళలకు భిన్న అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.

★ మంగళవారం సదస్సు ప్రారంభంలో సీఎం తొలి పలుకులను ఎల్ఇడీ తెరల ద్వారా వినిపిస్తారు. ఇందు కోసం ఏపీ ఫైబర్ గ్రిడ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎల్ఇడి తెరలను ఏర్పాటు చేస్తున్నారు.

★ 11న మండల కేంద్రాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళ, వికలాంగ, మైనార్టీ వర్గాలకు స్వయం ఉపాధి పథకాల మేళాలను నిర్వహిస్తారు.

★ ఉదయంపూట గ్రామ సభ, మధ్యాహ్నం నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సదస్సులు ★ వీటిల్లో ప్రజలను భాగస్వాములుగా చేయడం ★ సభల కోసం మండలస్థాయిలో ప్రత్యేకాధికారుల నియామకం ★ మండలానికి రెండు చొప్పున ప్రత్యేక బృందాల ఏర్పాటు ★ నగర పరిధిలో జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ఆరు బృందాల నియామకం ★ మొత్తం 94 బృందాల ఆధ్వర్యంలో 2936 రెవెన్యూ గ్రామాలు, 190 వార్డుల్లో గ్రామసభలు ★ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం రూ. కోటి ★ పేదలకు 21 వేల రేషన్‌కార్డులు, 30 వేల సామాజిక పింఛన్ల పంపిణీ ★ గత నాలుగు విడతల జన్మభూమి సభల్లో వచ్చిన వినతులు, పరిష్కారంపై అధికారులు గ్రామస్థాయి నివేదికలను సిద్ధం చేశారు. వీటిని తాజా సభల్లో వెల్లడిస్తారు. ★ అర్హులైన వారికి పట్టాల పంపిణీ. ★ గత నాలుగు విడతల జన్మభూమి సభల్లో జిల్లావ్యాప్తంగా యంత్రాంగానికి అందిన వినతులు 3,65,544. ఇందులో పరిష్కారమైనవి 3,63,667. పెండింగులో ఉన్నవి 1877. ★ అత్యధికంగా గృహనిర్మాణశాఖ పరిధిలో 97198 వినతులందాయి. పౌరసరఫరాల పరిధిలో 96 వేలు, రెవెన్యూ పరిధిలో 82 వేలు, సెర్ప్ పరిధిలో 45 వేలు, పంచాయతీ రాజ్ పరిధిలో 13 వేలు అందాయి.

ఉన్నతాధికారులకు బాధ్యతలు

★ జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్లకు నలుగురు ఐఎఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను ప్రభుత్వం బాధ్యులుగా నియమించింది. విశాఖ డివిజన్‌కు దేవాదాయశాఖ కమిషనర్ వై.వి.అనూరాధ, నర్సీపట్నం డివిజన్‌కు ఐఎఫ్ఎస్ అధికారి జి.శేఖర్‌బాబు, పాడేరు డివిజన్‌కు ఐఎఫ్ఎస్ అధికారి శాంతిప్రియ పాండే, అనకాపల్లి డివిజన్‌కు ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ పాండేను నియమించింది. వీరంతా ఈ నెల 2 నుంచి 12 వరకు సానుకూలతను బట్టి గ్రామసభలకు హాజరవుతారు. ★ గ్రామసభల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరవుతారు. మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు తమ సొంత నియోజకవర్గాలైన భీమునిపట్నం, నర్సీపట్నంలలో జరిగే సభలకు హాజరవుతారు.

జిల్లావ్యాప్తంగా సభలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం

జన్మభూమి సభలకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. ఇప్పటికే బృందాలను ఏర్పాటు చేసి మార్గదర్శకాలను తెలియజేశాం. రోజువారీ అంశాలపై సదస్సుల సారాంశాన్ని ప్రత్యేక బృందాలకు వివరించాం. అన్ని గ్రామాల్లో ఈ నెల 12 వరకు సభలను నిర్వహిస్తాం. నగర, పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో బృందాలు పర్యటిస్తాయి. తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల మండల అధికారులు ఈ బృందాల్లో సభ్యులుగా ఉన్నారు. సభలకు ప్రజలు హాజరై తమ వినతులను తెలియచేయాలి. అర్హులైన వారికి పింఛన్లు, రేషను కార్డులను పంపిణీ చేస్తాం.

– ప్రవీణ్‌కుమార్, కలెక్టర్

పింఛన్ల కోసం వయసు మార్చేశారు!

(మొదటిపేజీ తరువాయి) ఇచ్చారన్నారు. ఈ రెండు రోజులు జన్మభూమి గ్రామసభల్లో వృద్ధులకు ఫించన్లు పంపిణీ ఉండదదన్నారు. వికలాంగులు, వితంతువులకు మాత్రం పంపిణీ చేస్తామన్నారు. ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా 46 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, కొత్తగా జన్మభూమిలో ఐదు లక్షల పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కొంతమంది స్వార్థపరులు అర్హులకు అందాల్సిన పింఛన్లు స్వాహా చేయాలని ప్రయత్నిస్తున్నారన్న అనుమానం ఉందన్నారు. ఇది క్షమించరాని నేరమన్నారు. ఈ సేవా కేంద్రాల్లో అక్రమాలు బయటపడితే వారిపైనా చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు ప్రయత్నించిన వారిని వదిలేది లేదన్నారు. ఇక్కడ దర్యాప్తులో అక్రమాలు బయటపడితే జిల్లా అంతటా పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈనెల 5న నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో సదరం శిబిరం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 180 మంది మాత్రమే కాకుండా దరఖాస్తు చేసుకోని వారు కూడా హాజరు కావొచ్చన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్నవారు దరఖాస్తు చేసుకుంటే వారికి కేంద్ర ప్రభుత్వం రూ.1500 చొప్పున పింఛను ఇస్తుందని తెలిపారు. బహిరంగ మలవిసర్జన లేని మండలంగా నర్సీపట్నం జిల్లాలో తొలిసారి గుర్తింపు తెచ్చుకోవడం హర్షణీయమన్నారు. 3650 ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మించాల్సివుండగా అన్నీ పూర్తిచేసి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. జిల్లాకు ఇది స్ఫూర్తి కావాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సంఘటితంగా దీన్ని సాధించారని తెలిపారు. నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రమాదాల్లో గాయపడి ఎముకలు విరిగినవారికి తక్షణం ఎక్కడ ఎముక విరిగిందో గుర్తించి శస్త్ర చికిత్స చేసేలా ఆధునిక యంత్రాన్ని కొనుగోలు చేసేందుకు అరకు ఎంపీ కొత్తపల్లి గీత రూ. 18.50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. అంతకుముందు వినికిడి సమస్యతో బాధపడుతున్న బలిఘట్టం నివాసి గవిరెడ్డి పునీత్‌ఈశ్వర్ శస్త్రచికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 5.20 లక్షలు అందజేశారు.

అనుమతుల్లేని గృహాలకు.. భలే ఛాన్స్

(మొదటిపేజీ తరువాయి) అర్హులను గుర్తిస్తారు. శ్లాబ్, పునాది, లింటెల్ దశలో ఉన్న ఇళ్లను పరిగణనలోకి తీసుకుంటారు. అప్పట్లో వేసిన పెంకులు, రేకుల షెడ్లను పరిగణనలోకి తీసుకోరు. నిర్మాణం పూర్తి చేసుకుని నివాసం ఉంటున్న వాటికి వర్తిస్తుంది. ఇలాంటి వారు ఇంటి ముందు భార్యభర్తలు దిగిన ఫొటో, ఆధార్, రేషన్‌కార్డులను ఇవ్వాల్సి ఉంటుంది. స్థానికులై ఉండాలి. ఇది వరకే ప్రభుత్వ సాయంతో ఇల్లు నిర్మించి ఉంటే వర్తించదు. పాత ఇళ్లకు బిల్లు ఎంత ఇస్తారన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఎన్టీఆర్ పథకం కింద బిల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఈ లెక్కన రూ.1.50 లక్షలు ఇస్తారా ?, పాత విధానం మేరకు రూ.75 వేలు ఇస్తారా అన్నది తేలాల్సి ఉంది. 2014 జూన్ తర్వాత మంజూరు అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేసుకున్నవారికి తప్పక సాయం అందుతుందని అధికారులు చెబుతున్నారు.

సర్వే చేపడుతున్నాం: *2014 జూన్ తర్వాత మంజూరు అనుమతులు లేకుండా నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. మండల స్థాయి కమిటీలు పరిశీలన చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాల్సి ఉంది. ప్రస్తుతం సర్వే జరుగుతోంది.*

– నాగరాజు, డీఈ, గృహనిర్మాణ శాఖ, చింతపలి

వెల్లువెత్తిన ఉత్సాహం..

మురిసిన నూతన వత్సరం



సందర్శకులతో పోటెత్తిన తీరం



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖ నగరంలో వేడుకలు అంబరాన్నంటాయి. యువతతో పాటు అన్ని వయసుల వారూ జతకలిసి నృత్యాలు చేస్తూ కొత్త ఏడాదిని స్వాగతించారు. ఆదివారం రాత్రి నుంచి మొదలైన వేడుకలు సోమవారం తెల్లవారుజాము వరకు కొనసాగగా, ఆర్కే బీచ్‌కు ఉదయాన్నుంచి పర్యటకులు వెల్లువెత్తారు. నగరంలోని పర్యటక కేంద్రాల్లోనూ సందడి కనిపించింది. – న్యూస్‌టుడే, విశాఖపట్నం



సాగరం చెంత యువతుల సందడి



కార్యాలయాలు కళకళ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ, కార్మిక సంఘం నాయకులు కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. వుడా వీసీ బసంత్‌కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, సంయుక్త కలెక్టర్ జి.సృజన, డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన అధికారులు వెనువెంటనే జేసీ సృజన నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలిపారు. వారందరికీ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజనలు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కోలాహలం

విశాఖ నగరంలో ఉన్న దాదాపు 90 ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకల కోలాహలం కనిపించింది. ఉద్యోగులంతా తొలుత ఆయా కార్యాలయాలకు చేరుకొని పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. అనంతరం తమతమ శాఖల జిల్లా అధికారులను కలిసి అభినందనలు తెలిపారు. తదుపరి కలెక్టర్, జేసీ, ఎస్పీ, జీవీఎంసీ కమిషనర్ తదితర ఉన్నతాధికారుల కార్యాలయాలకు వెళ్లి అభినందనలు తెలిపారు.



కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న సంయుక్త కలెక్టర్ సృజన, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ

భాజపా నాయకుల శుభాకాంక్షలు

ఏయూ ప్రాంగణం, ఎంవీపీకాలనీ, న్యూస్‌టుడే : విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని భాజపా నాయకులు పెద్దఎత్తున వచ్చి ఎంపీ హరిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి నూకేశ్వరరావు నేతృత్వంలో జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్ కళాశీలు, మేస్త్రీలు వచ్చి ఎం.పి. హరిబాబును కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

★ ఏయూలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ప్రతి విభాగంలోను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. వీసీ ఆచార్య నాగేశ్వరరావు దంపతులకు రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. రెక్టార్ ఆచార్య గాయత్రి దేవి, పలువురు విభాగాల అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఉద్యోగులు కూడా వీసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు

జెడ్పీ ఉద్యోగుల కాలమాన పట్టిక విడుదల

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ముద్రించిన 2018 కాలమాన పట్టికను జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ సోమవారం ఉదయం విడుదల చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జయప్రకాష్‌నారాయణ, మినిస్టీరియల్ ఎంప్లాయిస్ సంఘం నాయకులు సత్తిబాబు, కూర్మారావు, ఎన్జీవో సంఘం నాయకులు పాల్గొన్నారు.



పీఆర్ ఉద్యోగుల సంఘం కాలమాన పట్టికను విడుదల చేస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, సీఈతో జయప్రకాష్‌నారాయణ తదితరులు



విశాఖ సంపత్ వినాయకుడి చెంత భక్తుల రద్దీ



యువకుడి సరదా

నేతల ఇంట నూతన సంవత్సర సందడి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే వారితో నర్సీపట్నంలో నేతల ఇళ్లన్నీ సోమవారం కళకళలాడాయి. మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటికి ఉదయం ఏడు గంటల నుంచే నాయకుల రాక మొదలైంది. పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత, అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద, మాజీ ఎమ్మెల్యేలు గవిరెడ్డి రామానాయుడు, జడ్పీ సీఈఓ జయప్రకాశ్ నారాయణ, డ్వామా పీడీ కళ్యాణ చక్రవర్తి, టూరిజం ఈడీ శ్రీరాముల నాయుడు, బీసీ సంక్షేమం ఈడీ నాగేశ్వరరావు, జలవనరులశాఖ ఎస్ఈ శశిభూషణ్‌రావు, ఆర్డీఓ కోరాడ సూర్యారావు, పంచాయతీరాజ్ ఈఈ సంపత్‌కుమార్ తదితరులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులంతా విచ్చేశారు. పురపాలిక ఛైర్‌పర్సన్ అనిత, వైస్‌ఛైర్మన్ సన్యాసిపాత్రుడు, మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి, కుమారుడు రాజేష్‌లకు తెదేపా నాయకులు శుభాకాంక్షలు చెప్పారు. మాజీ మంత్రి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజుని కలిసేందుకు పలువురు నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు విచ్చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాలరాజు ఉదయం నుంచి గడిపారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్ గణేష్ వద్దా సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాపని వివిధ శాఖల ఉద్యోగులు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation of globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆర్జితీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వాభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషే జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్ని గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వప్రాథశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణ దృష్టితో కాకుండా సంశ్లేషణ దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతర్దృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్


39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పేద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్


ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

విశాఖపట్నంలో జనవరి 7న గౌడ/శెట్టిబలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్మీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

(SVBC) ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున

సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

(భక్తి TV) ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

(జీ తెలుగు) ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

(మా) ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

(జెమిని) ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

(HBO) ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్రరావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుముల్లో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలి దశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.



కొమ్ముపురుగు



పురుగు కత్తిరించిన ఆకులు

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేపగింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)



అనకాపల్లిలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దంపతులకు గజమాలతో అభిమానుల సన్మానం



అనకాపల్లి: మాజీ మంత్రి దాడి వీరభద్రరావును ఆయన నివాసంలో సన్మానిస్తున్న అభిమానులు



అనకాపల్లి: ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

శుభాకాంక్షల వెల్లువ

వాడవాడలా నూతన సంవత్సర ఉత్సాహం వెల్లివిరిసింది. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద సందడి వాతావరణం కనిపించింది. మండలాల నుంచి నాయకులు తరలివచ్చి శాసన సభ్యులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీ పడ్డారు. పలుచోట్ల వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కేకు కోసి అభిమానులకు పంచిపెట్టారు. అనకాపల్లిలో ఉన్న అందరు నేతల ఇళ్లలో అభిమానుల హడావుడి కనిపించింది. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉండి కార్యకర్తలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. నర్సీపట్నంలో మంత్రి అయ్యన్నపాత్రుడుకు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లాలోని అన్నిప్రాంతాల నుంచి నేతలు తరలివచ్చారు.



ఎలమంచిలి ఎమ్మెల్యే రమేష్‌బాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రాంబిల్లి ఎంపీపీ అనిత, అధికారులు



నర్సీపట్నంలో మంత్రి అయ్యన్నపాత్రుడుతో పోలీసు అధికారులు



పాడేరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, తెదేపా నాయకులు



జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మునగపాక మండల తెదేపా నేతలు



అరకులోయ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం



చింతపల్లి బాలల సంరక్షణ కేంద్రంలో చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న సీఐ చంద్రశేఖరరావు

అలరించిన హాస్యవల్లరి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో అడుగుపెట్టే సమయంలో అందరూ వివిధ రకాల విన్యాసాలు చేస్తారు. వాసవీక్లబ్ సభ్యులు పట్టణ ప్రజలకు హాస్యం పంచి ఆనందంతో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. పాత కార్యకవర్గం స్థానే నూతన కార్యవర్గం వచ్చిన సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆనంద సంబరాల్లో ముంచెత్తారు. ఆదివారం రాత్రి స్థానిక సుబ్బారావు కల్యాణ మండపంలో వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా హాస్యవల్లరి జరిగింది. ఈ హాస్యవల్లరికి జబర్దస్త్ ఫేం సత్తిపండు సారథ్యంలో పలువురు హాస్యనటులు పాల్గొని ఆహూతులను నవ్వించారు. సత్తిపండుతో కలిసి అభినయ ఆర్ట్స్, లాఫింగ్ క్లబ్ నిర్వాహకుడు బోయిన నాగరాజు(బీనా) ప్రదర్శించిన స్కిట్స్ బాగా ఆకట్టుకున్నాయి. అభినందనలు, భార్యాభర్తలు అనే స్కిట్స్‌ను వీరు ప్రదర్శించారు. అంతకుముందు క్లబ్ సారథ్యంలో ఆర్యవైశ్యుల్లో పెద్దలైన 42 మందిని సత్కరించారు. అదేవిధంగా ఎనిమిది మంది వైద్యులను సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు మధు, వీర్రాజు, శేషు, పలువురు వాసవీయులు పాల్గొన్నారు.



అభినందనలు స్కిట్‌లో సత్తిపండుతో కలిసి బీనా పండించిన హాస్యవల్లరి



సీనియర్ సభ్యులను సన్మానించిన వాసవీక్లబ్ ప్రతినిధులు

రాజయ్యపేట తీరంలో విదేశీయుల సందడి

నక్కపల్లి మండలం రాజయ్యపేట సముద్ర తీరంలో ఇద్దరు విదేశీ వనితలు సందడి చేశారు. పాయకరావుపేట ప్రాంతానికి చెందిన వ్యక్తులు వీరిని ఇక్కడకు తీసుకువచ్చి బీచ్ అందాలను చూపించారు. కొద్ది సేపు ఇక్కడ ఆడారు. తిరిగి వెళ్తున్న సమయంలో మత్స్యకార యువకులు వీరితో ఫొటోలు దిగారు.

– న్యూస్‌టుడే, రాజయ్యపేట (నక్కపల్లి)



టెట్ బోధన సామగ్రి అందజేత

పాడేరు, న్యూస్‌టుడే: టెట్ నమూనా పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు ఎమ్మెల్యే ఈశ్వరి టెట్ బోధన సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. స్థానిక మోదమాంబ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అవనిగెడ్డకు చెందిన శిక్షణ సంస్థ ఎండీ జీవీ మూర్తి ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



మోహన్‌రావు (పాత చిత్రం)

అరకులోయ, న్యూస్‌టుడే: పెదలబుడు పంచాయతీ గరడగుడ గ్రామానికి చెందిన యువకుడు వంతల మోహన్‌రావు (24) సోమవారం ఉదయం పంపుహౌస్‌లో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. తాగునీటిని సరఫరా చేసే పంపు హౌస్‌లో ఫ్యూజు పోవడంతో మోహనరావు అక్కడకు వెళ్లాడు. పంపుహౌస్‌లో అడ్డదిడ్డంగా ఉన్న విద్యుత్తు తీగలు అతడికి తగలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. పెద్దగా కేకలు వేయడంతో సమీపంలోని పొలాల్లో పనులు చేస్తున్న వారంతా పరుగున అక్కడకు చేరుకున్నారు. అప్పటికే మోహన్‌రావు మృతి చెందాడు. నూతన సంవత్సరాన భార్య, పిల్లలతో ఆనందంగా గడుపుదామనుకున్న మోహన్‌రావు మృతితో స్థానికంగా విషాదం అలుముకుంది. పంపుహౌస్‌లో తీగలను ఇష్టానుసారంగా వదిలేయడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.



పంపుహౌస్‌లో వేలాడుతున్న తీగలు

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలో సోమవారం చోటుచేసుకున్న వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. అరకులోయ నుంచి శృంగవరపుకోట వెళ్తున్న ద్విచక్ర వాహనం ముందు వెళ్తున్న ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకునితోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న బాబూరావు గాయపడ్డారు. బొర్రా రహదారిలో బగ్మారువలస సమీపంలో మలుపు వద్ద జీపు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అనంతగిరి బొడ్డచెట్టు కాలనీకి చెందిన వరుణ్ గాయపడ్డాడని ఎస్సై చెప్పారు.



ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



హుకుంపేటలో ఏర్పాటు చేసిన ప్రేమవిందులో యువతీ యువకులు

సందడిగా నూతన సంవత్సర వేడుకలు

అరకులోయ, అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. అరకులోయలో పర్యటకులతోపాటు స్థానికులు కేరింతలు కొడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి. నూతన ఏడాదిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గిరిజనాభివృద్ధికి మరింత కృషి చేద్దామని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా అరకులోయలోని ఎమ్మెల్యే నివాసంలో కేక్ కోశారు. ఎమ్మెల్యే సర్వేశ్వరరావును ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అన్నీ మంచి పనులే జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

పెదబయలు: పెదబయలులో అర్ధరాత్రి వరకు యువతులు, మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేస్తూ గడిపారు. నూతన సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని ఆలయాలు, చర్చిల్లో పూజలు, ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి సమయంలో బాణసంచా కాల్చి యువకులు సందడి చేశారు.

హుకుంపేట: నూతన సంవత్సరంలో విపత్తులు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరికి మంచి జరగాలని క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక బెతేస్థ చర్చిలో ఆదివారం సాయంత్రం నుంచి ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి. సోమవారం అన్న సమారాధన జరిగింది. పాస్టర్ సాల్మన్‌రాజు, యేసుదాసు, ఇస్సాకు, శ్రీకాంత్, ఏలీషా, హానుక్, ఫిలిప్, యెహోషువా పాల్గొన్నారు. మఠం పంచాయతీ కేంద్రంలో ఉన్న ఆంధ్రవనవాసీ కళ్యాణ్ ఆశ్రమ విద్యార్థులకు పోలీసులు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పాడేరు సీఐ అప్పలనాయుడు చిన్నారులతో కేకు కోయించి మిఠాయిలు పంచిపెట్టారు. ఎస్సై నాగకార్తిక్, సిబ్బంది పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: దారాపల్లి, మేభ గ్రామాల్లో గ్రామ దేవతల ఉత్సవాలు జరగటంతో రెండు రోజులుగా సందడి నెలకుంది. యువకులు అర్ధరాత్రి వరకు సందడి చేశారు. మేభలో మ్యూజికల్ నైట్ ఏర్పాటైంది. పోలీసులు తనిఖీలు నిర్వహించారు.



మొదటి స్థానం సాధించిన నమూనాతో విద్యార్థులు

వైజ్ఞానిక ప్రదర్శనలో రవ్వలగుడ విద్యార్థుల ప్రతిభ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు వేదికగా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన విద, వైజ్ఞానిక ప్రదర్శనలో రవ్వలగుడ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆరోగ్యం - పరిశుభ్రత అంశంపై విద్యార్థులు రూపొందించిన జీవామృతం తయారీ నమూనా ప్రథమ బహుమతికి ఎంపికైంది. ఐటీడీఏ పీవో రవిసుభాష్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయకుమార్ విద్యార్థులు జ్ఞాపిక, ప్రశాంసాపత్రాలను అందజేశారని ప్రధానోపాధ్యాయిని సోమవారం చెప్పారు. ఉపాధ్యాయుడు జగ్జీవన్, విద్యార్థులు రాజ్‌కుమార్, లక్ష్మణ్, రామును అభినందించారు.

ఖోఖోలో తలార్‌సింగి విద్యార్థులు..

పాడేరు పట్టణం: డివిజన్ స్థాయి ఖోఖో పోటీల్లో తలార్‌సింగి ఆశ్రమ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. డిసెంబర్ 4న చింతపల్లిల్లో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో బాలుర విభాగంలో జూనియరు, సీనియరు జట్లు ఖోఖోలో ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ శాంతికుమారి విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, వ్యాయమోపాధ్యాయుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య పరీక్ష ఫీజు గడువు పెంపు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్య ద్వారా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించినట్లు గూడెంకొత్తవీధి పరీక్ష కేంద్రం నిర్వాహకురాలు మృదుభాషిణి సోమవారం చెప్పారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 11 వరకు చెల్లించవచ్చన్నారు. రూ.25 అపరాధ రుసుంతో 12 నుంచి 18 వరకు, రూ.50 అపరాధ రుసుంతో 19 నుంచి 27 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు.

నిరవధిక దీక్షలు వాయిదా

పాడేరు, న్యూస్‌టుడే: ఆరోగ్య సహాయకులు ముందుగా ప్రకటించిన నిరవధిక దీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేశారు. ఈ నెల 2 నుంచి నిరవధిక దీక్షలు చేపట్టాల్సి ఉండగా.. అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి సుందరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యవర్గంతో చర్చించిన తర్వాత ఎప్పటి నుంచి దీక్షలు ప్రారంభించేదీ ప్రకటిస్తామన్నారు.

నవజాత శిశువు పరిస్థితి విషమం

కేజీహెచ్‌కు వెళ్లేందుకు తల్లిదండ్రుల నిరాకరణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: నెలలు నిండకుండా పుట్టిన నవజాత శిశువు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని సూచించగా తల్లిదండ్రులు నిరాకరించారని చిన్నపిల్లల వైద్య నిపుణుడు సందీప్ చెప్పారు. హుకుంపేట మండలం సువ్వపాడు గ్రామానికి చెందిన పాంగి సమీరాకు గత నెల 31వ తేదీ రాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రసుతి వైద్యురాలు పరీక్షించి ప్రసవం చేయగా మగ శిశువు జన్మించాడు. పుట్టినప్పటి నుంచి శిశువు ఏడవక పోవడం, తరచూ పిట్స్ వస్తుండటం, శ్వాస సంబంధ సమస్యతో ఇబ్బంది పడుతుండటాన్ని గమనించి కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. కేజీహెచ్‌కు వెళ్లేందుకు ఆర్థిక స్థోమత లేదని, స్థానికంగానే వైద్య సేవలు అందించాలని కోరడంతో వార్మర్‌లో ఉంచి వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నట్లు వైద్యుడు సందీప్ చెప్పారు.



వార్మర్‌లో చికిత్స పొందుతున్న శిశువు



అరకులోయలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో భారతిరత్నం, ఏపీటీఎఫ్ నాయకులు



ముంచంగిపుట్టులో డీటీఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

కాలెండర్, దైనందిని ఆవిష్కరణ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి భారతీరత్నం సోమవారం ఆవిష్కరించారు. ఏజెన్సీ డీఈవో, పాడేరు, అరకులోయ ఎమ్మెల్యేలను కలిసి క్యాలెండర్లను అందజేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, మండల నాయకులు ధనుర్జయ్, గోపాల్, మాణిక్యం, రామారావు, జలంధర్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఫ్) డైరీ (దైనందిని)ని సంఘ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామకృష్ణ, కార్యదర్శి చిన్నా, జోనల్ కోకన్వీనర్ కామేష్, సంఘ నాయకులు కృష్ణారావు, సన్యాసిరావు, మేఘనాథుడు, హరి పాల్గొన్నారు.

అరకులోయ

104 సమాచారం

పాడేరు పట్టణం: మినుములూరు పీహెచ్‌సీ పరిధిలో మంగళవారం ఉదయం లగిశపల్లి, ఉగ్గంగొయ్యి, సంపంగిగరవు, పార్వతీపురం, మధ్యాహ్నం వంజంగి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సంచార వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారు. ఉప్ప పీహెచ్‌సీ పరిధిలోని రాప పంచాయతీ పరిసర గ్రామాల్లో ఉదయం, సంతారి పంచాయతీ చిన్నబూరుగుపుట్టు, ఎగువసంతారి పరిసర గ్రామాల్లో మధ్యాహ్నం వైద్య సేవలు కొనసాగుతాయి.

తాగునీరు, రహదారులే.. అజెండా

- నేటి నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమం
- గ్రామసభల్లో అధికారుల దృష్టికి సమస్యలు

గతంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమాలకు భిన్నంగా ఐదో విడత జన్మభూమిని పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న గ్రామసభలకు యంత్రాంగం సన్నద్ధమైంది. రోజూ ఉదయం, మధ్యాహ్నం ఒక్కో మండలంలో రెండు పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించింది. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆయా గ్రామాల ప్రజలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారు. తాగునీరు, రహదారులే ప్రధాన అజెండాగా ప్రజలూ గ్రామసభలకు హాజరుకానున్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

పింఛన్లు, పక్కా ఇళ్ల మంజూరుతోపాటు రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్తు సదుపాయం కల్పించాలని కోరుతూ గిరిజనులు నాలుగు విడతల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో అధికారులకు వినతులు అందజేశారు. వాటిని పరిశీలించి అర్హులకు పింఛన్లు, ఇళ్లు, ఆయా గ్రామాలకు తాగునీరు, రహదారి వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు వినతులను బుట్టదాఖలు చేశారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి గ్రామాలకు వచ్చే అధికారులను గతంలో ఇచ్చిన వినతులపై నిలదీసేందుకు గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులు సమాయత్తమయ్యారు.

గొంతెండుతున్న గ్రామాలు

ముంచంగిపుట్టు మండలంలో 23 పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలోని 378 గ్రామాల్లో 180 గ్రామాలకు రక్షిత తాగునీటి సదుపాయం లేదు. 123 గ్రామాలకు రోడ్డు, రవాణా సేవలు సమకూర లేదు. మారుమూలనున్న రంగబయలు, బుంగాపుట్టు, బూసిపుట్టు, లక్ష్మీపురం, వనుగుమ్మ, బాబుసాల పంచాయతీల్లో మౌలిక సదుపాయాల్లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ★ రక్షిత తాగునీటి వసతి లేక గిరిజనులు గెడ్డలను ఆశ్రయించి కలుషిత నీటినే తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. ఊట నీటిని తాగుతుండటంతో మలేరియా, అతిసారం, టైఫాయిడ్, కామెర్లు ప్రబలుతున్నాయి. గిరిజన ప్రాంత అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. రక్షిత తాగునీటిని అందించడంలో యంత్రాంగం విఫలమవుతోంది.



మరమ్మతుకు నోచని ముంతగుమ్మి వంతెన

బూసీపుట్టు, రంగబయలు, బుంగాపుట్టు పంచాయతీల్లో కుమడ, బాబుసాల పంచాయతీల ప్రజలు రక్షిత తాగునీరు అందించాలని గత జన్మభూమిలో వినతులు అందించగా.. ఇప్పటి వరకు కనీస చర్యల్లేవు.

రహదారుల రూపు మారలేదు

ఐదేళ్లుగా రోడ్డు, రవాణా వసతులు కల్పించాలని వినతులు అందించినా ఫలితం శూన్యం. లబ్బూరు నుంచి బరడ, లక్ష్మీపురం, బుంగాపుట్టు, బూసీపుట్టు పంచాయతీలను అనుసంధానం చేసే రహదారిని అబివృద్ధి చేస్తే వంద గ్రామాలకు రోడ్డు, రవాణా సేవలు సమకూరుతాయి. ఈ రోడ్డు నిర్మాణానికి, కనీసం మరమ్మతులు చేసేందుకు చేపట్టిన చర్యలు కనిపించడం లేదు. పల్లేటి ఘాటీ రోడ్డు వద్ద సిమెంటు రహదారి నిర్మించాలని, ముంతగుమ్మి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని, బిరిగుడ గెడ్డ వద్ద వంతెన నిర్మించాలని, డి.కుమడ రోడ్డు అబివృద్ధి చేయాలని వినతులు బుట్టదాఖలు అయ్యాయి. రంగబయలు, వనుగుమ్మ పంచాయతీలను కలిపే రహదారీ అభివృద్ధికి దూరంగా ఉంది. రహదారుల మరమ్మతుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గెడ్డ నీటిని సేకరిస్తున్న మహిళలు

కొందరికే పింఛన్లు

దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు కొందరికే పరిమితమవుతున్నాయి. పింఛన్లు మంజూరు చేయాలని 600 మంది దరఖాస్తు చేస్తే 200 మందికే మంజూరవుతున్నాయి. దీంతో అర్హత ఉన్నా.. పింఛన్లు అందక అధికారుల కరుణ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. గత నాలుగు విడతల్లో నిర్వహించిన గ్రామసభల్లో పింఛన్ల కోసం దరఖాస్తు చేసిన అందరికీ మంజూరు చేయాలని కకాక ఆందోళన చెందుతున్నారు. అర్హులందరికి పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.



వంతెన నిర్మాణం ప్రారంభం కాని బిరిగుడ గెడ్డ



కాలువలో పూడిక తీస్తున్న కొండవీధి యువత

యువకుల శ్రమదానం

అరకులోయ పట్టణం: పెదలబుడు పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న అరకులోయలో పారిశుద్ధ్య పనులు మృగ్యంగా మారాయి. రహదారిపై చెత్తను తొలగించి, వీధుల్ని పట్టించుకోకపోవడంతో పారిశుద్ధ్య సమస్య ఉత్పన్నమవుతోంది. నెలల తరబడి వీధుల్లో చెత్త తొలగింపు, కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో వీధులన్నీ దుర్గంధభరితంగా మారాయి. పలుమార్లు సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో స్థానిక యువత శ్రమదానం చేసి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించుకున్నారు. యువత చొరవను స్థానికులు అభినందించారు.

పగిలిన పలకలతో నిధులు వృథా

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు సూచిస్తూ పనులు జరిగిన ప్రదేశాల్లో పలకలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. డుంబ్రిగుడ మండలంలో చేపట్టిన ఉపాధి పనుల వివరాలు సూచిస్తూ వందల సంఖ్యలో సిద్ధం చేసిన పలకలు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయకుండానే పగిలిపోయాయి. వీటి కోసం వెచ్చించిన నిధులు వృథా అయ్యాయి. క్షేత్రస్థాయిలు ఉపాధి పనుల పర్యవేక్షణలో అధికారుల చిత్తశుద్ధిని ఈ పలకలు తేటతెల్లం చేస్తున్నాయని గిరిజన సంఘ నాయకులు విమర్శిస్తున్నారు.



డుంబ్రిగుడలో పగిలిపోయిన పలకలు

గర్భిణులకు కష్టాలు తీరేదెన్నడో!

ఆసుపత్రికి తరలించేందుకు తప్పని పాట్లు



← 4.5 కి.మీ. దూరం గర్భిణిని డోలీలో తీసుకువస్తున్న గ్రామస్థులు

పాడేరు, న్యూస్‌టుడే : మన్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు, రవాణా సదుపాయాలు ఇప్పటికీ మెరుగుపడకపోవడంతో అత్యవసర సేవలు గగన కుసుమంలా మారాయి. ఐటీడీఏ ద్వారా రూ.కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా.. నేటికీ గిరిజనుల కష్టాలకు తెర పడటం లేదు. హుకుంపేట మండలం పాతకోట పంచాయతీలో మారుమూలనున్న పెట్టుగోడల గ్రామం నుంచి నెలలు నిండిన గర్భిణిని ఆసుపత్రికి తీసుకువచ్చేందుకు గ్రామస్థులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతం. పెట్టుగోడలకు చెందిన గర్భిణికి సోమవారం పురిటి నొప్పులు ప్రారంభం కాగా.. రవాణా సదుపాయం లేకపోవడంతో గ్రామస్థులు డోలీలో రంగశీల ప్రాంతం వరకు మోసుకుని వచ్చారు. అక్కడి నుంచి 108 వాహనంలో పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఐటీడీఏ అధికారులు మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి, రవాణా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని పెట్టుగోడల గ్రామస్థులు ఈ సందర్భంగా కోరారు.

మన్యంలో ఈనాడు

అరకులోయ: గిరిజన మ్యూజియం ప్రాంగణంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన వాణిజ్య సముదాయానికి శంకుస్థాపన జరగనుంది. ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో దుకాణ సముదాయంతోపాటు పార్కింగ్‌కి వీలుగా సెల్లార్ నిర్మించనున్నారు.

ముంచంగిపుట్టు: ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మాకవరం, జోలాపుట్టు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రేమాకరరావు చెప్పారు.

పెదబయలు: పొయిపల్లి, లక్ష్మిపేట, బొండాపల్లి, అడుగులపుట్టు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకన్నబాబు చెప్పారు.

చోడవరం

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: 2 కంట్రీస్,
సాయిలక్ష్మి: ఎంసీఏ సాయి సిరిమాక్స్: ఒక్క క్షణం ఎల్‌కె.పూర్ణా: హలో,
రవి టాకీస్(కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర (రావికమతం): ఎంసీఏ
కనకరత్నం(మాడుగుల): ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

చోడవరం: స్థానిక పుష్కల గ్యాస్ ఏజెన్సీ నుంచి సిలెండర్లను మంగళవారం చోడవరం, వడ్డాది గ్రామాల వినియోగదారులకు పంపిణీ చేస్తారు. ఇతర సమాచారానికి ఫోన్ నం. 245122కు సంప్రదించగలరు.

'పనుల నిలిపివేత అన్యాయం'

రోలుగుంట, (న్యూస్‌టుడే): కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిపివేయడం అన్యాయమని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పోతల లక్ష్మీశ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై త్వరలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కొందరు కావాలనే మంజూరు ఉత్తర్వులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. త్వరలోనే దీనిపై ఓ నిర్ణయానికి రావాలన్నారు.

ఆనందోత్సాహాలతో వేడుకలు


ఎంపీపీ రామకృష్ణకు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చోడవరం, చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గునిశెట్టి వారివీధిలో యువకులు భారతమాత, స్వామివివేకానంద, రైతు, అల్లూరి సీతారామరాజు, జవాన్, ఛత్రపతి శివాజీ, ఐపీస్ లక్ష్మీనారాయణ, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం తదితర చిత్రాలతో కటౌట్ ఏర్పాటుచేశారు. ఐటీకాలనీలో పోలమాంబ యూత్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సరానికి స్వాగతంపలుకుతూ దేశ నాయకులు బొమ్మలతో అలంకరించిన సెట్టింగ్ చూపరులను ఆకట్టుకుంది. బాలాజీనగర్, కోఆపరేటివ్‌కాలనీ, ఎడ్ల వీధి, అన్నవరం, వెంకయ్యగారి పేట, పిల్లావారితోట, దుడ్డువీధి, తామరచెరువు వీధి, సకురువీధి తదితరచోట్ల మహిళలు రంగు రంగుల ముగ్గులు వేస్తూ 2017కి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

రావికమతం: మండలవ్యాప్తంగా సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2017కు వీడ్కోలు, 2018కి స్వాగతం పలుకుతూ ఆదివారం రాత్రంతా ఉత్సాహంగా గడిపారు. రావికమతం, కొత్తకోట, దొండపూడి, మేడివాడ, చినపాచిల, టి.అర్జాపురంలో యువకులు ద్విచక్ర వాహనాలపై తిరిగారు. యువతులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల వద్ద రంగు రంగుల్లో ఆకర్షణీయంగా ముగ్గులు వేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు, డీసీఎంఎస్ ఛైర్మన్ ఇళ్లకు అధికారులు, ప్రజాప్రతినిధులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలస్థాయి అధికారులు ఎంపీడీవో, తహసీల్దారులను పలువురు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఎంపీపీ దంగేటి రామకృష్ణ ఇంటి వద్ద కన్నంపేట తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను ఎంపీపీ కట్‌చేశారు.

బుచ్చెయ్యపేట: నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండల ప్రజలందరూ ఘనంగా నిర్వహించారు. యువకులందరూ ఆదివారం రాత్రి నుంచి వేడుకలకు సిద్ధమయ్యారు. రోడ్లపై తిరుగుతూ సందడి చేశారు. కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. మహిళలందరూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇంటి ముంగిట రంగురంగులతో ముగ్గులు వేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కొండమ్మ, వైస్ ఎంపీపీ దాడి సూరినాగేశ్వరరావులకు ఎంపీడీవో కొండలరావు, మండల పరిషత్తు ఉద్యోగులందరూ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తమరాన దాసు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వియ్యపు అప్పారావు తదితర నాయకులందరూ పాల్గొన్నారు. తహసీల్దార్ కేవీవీ శివకు వీఆర్వోలు, కార్యాలయ ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓ సత్యనారాయణకు ఉపాధ్యాయులందరూ నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ నాయకులందరూ పాల్గొన్నారు.

రోలుగుంట: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రోలుగుంట, బుచ్చెంపేట, కుసర్లపూడి, జె.నాయుడిపాలెం, కొమరవోలు, శరభవరం తదితర గ్రామాల్లో యువకులు అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. కొత్తకోటకు చెందిన రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీవీఎస్‌ఎన్ రాజు రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడికి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.


మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు


ఐటీకాలనీలో పోలమాంబ యూత్ దేశనాయకులతో కొత్త సంవత్సరానికి స్వాగతం


గోవాడ చక్కెర కర్మాగారం ఎండీకి అభినందనలు తెలుపుతున్న కార్మికులు

చోడవరం: చోడవరం పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజలు ఆలయాల్లో బారులు తీరారు. గోవాడ చక్కెర కర్మాగారం ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, మండలాధ్యక్షురాలు కొండతల్లి, మాజీ ఎంపీపీ పెదబాబు ఇంటికి తెదేపా కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బి-ఎన్ రహదారి ఆనుకుని ఉన్న వైకాపా కార్యాలయం వద్ద సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోవాడ నుంచి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు సారథ్యంలో యువకులు ద్విచక్ర వాహనాలపై తరలివచ్చి గజమాలతో ధర్మశ్రీను సత్కరించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బొడ్డేడ సూర్యనారాయణ, ఓరుగంటి నెహ్రూబాబు, మారిశెట్టి శ్రీకాంత్, పుల్లేటి వెంకటరావు, గూనూరు రామకృష్ణ, శ్రీరామ్మూర్తి, తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే గూనూరు ఎర్రునాయుడు స్వగృహం వద్ద సందడి నెలకొంది.


కర్మాగారం ఛైర్మన్ మల్లునాయుడు, ఎంపీపీ, మాజీ ఎంపీపీకి అభినందనలు చెబుతున్న నాయకులు

అనాథాశ్రమంలో విశాఖ యువతుల వేడుకలు

తారువ (దేవరాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని తారువలోని అనాథ శరణాలయాన్ని విశాఖకు చెందిన హెచ్‌ఎస్‌డబ్ల్యూఎస్ సొసైటీకి చెందిన యువతులు సోమవారం సందర్శించారు. అక్కడున్న పిల్లలతో వారంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. భోజనం చేశారు. పిల్లలతో మాట్లాడి వారి అభిరుచుల్ని తెలుసుకున్నారు. భవిష్యత్తులో వారు ఏ స్థాయికి వెళ్లాలో అడిగి తెలుసుకున్నారు. వారితో కబుర్లు చెబుతూ వారిని అక్కున చేర్చుకున్నారు. ఆశ్రమంలోని పిల్లలందరికీ నెల రోజుల భోజనానికి సరిపడా నిత్యావసర సరకులను అందజేసి వారికి ఆపన్నహస్తం అందజేశారు. అనంతరం సొసైటీ సభ్యురాలు దొగ్గ పల్లవి మాట్లాడుతూ అనాథాశ్రమానికి గత కొంత కాలంగా ఏదో ఒక రూపంలో సాయం అందిస్తున్నామని, దానిని అలాగే కొనసాగిస్తామన్నారు. వారంతా బాగా చదివి మంచి స్థాయికి ఎదగడానికి తమ వంతు తోడ్పాటు అందజేస్తామని పేర్కొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రోలుగుంట, (న్యూస్‌టుడే): ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన సంవత్సర (2018) క్యాలెండర్‌ను నర్సీపట్నం పురపాలక సంఘ వైస్‌ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు చేతులమీదుగా సోమవారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ నాయకులు రాష్ట్రమంత్రి అయ్యన్నపాత్రుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం సన్యాసిపాత్రుడిచే క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.అశోక్‌సామ్రాట్, బి.అప్పారావు, బి.రాము పాల్గొన్నారు.

గిరి గ్రామాల్లో పక్కా గృహాల నిర్మాణాలు

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాం పంచాయతీ శివారు గిరిజన గ్రామాలకు ఇప్పటివరకు సరైన రహదారులు లేక పక్కా గృహాలు నిర్మించుకునేందుకు గిరిజనులు ముందుకు రాలేదు. కోనాం-గుడివాడ రహదారిపై ఇటీవల రెండు గెడ్డలపై వంతెనలు నిర్మాణం చేపట్టారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. దీంతో గిరిజన గ్రామాల్లోని ప్రజలు పక్కా గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. జాజులపాలేనికి అక్కడి గిరిజనులు రహదారిని సమకూర్చుకోవడంతో అక్కడ కూడా పక్కా ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు.

ప్రేమ సమాజంలో విద్యాభివృద్ధికి కృషి

చోడవరం, న్యూస్‌టుడే: ప్రేమ సమాజంలో ఉంటున్న విద్యార్థులను దత్తత తీసుకుని వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని వాసవీ క్లబ్ చోడవరం శాఖ నిర్ణయించింది. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం రాత్రి స్థానిక కల్యాణ మండపంలో జరిగింది. దీనికి క్లబ్ జిల్లా గవర్నర్ ఎం. రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడైన శ్రీనాథుని వెంకట మాధవ(మధు) మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన తదితరమైన చర్యలన్నీ చేపడతామని చెప్పారు. క్లబ్ అంతర్జాతీయ గవర్నరు కలగర్ల శేషు, ప్రాంతీయ ఛైర్మన్ పాలకుర్తి సునీల్‌కుమార్, జోన్ ఛైర్మన్ ఎం.రాము, హరిబాబు, సాకా రమేష్ పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షునిగా శ్రీనాథుని వెంకట మాధవ, ప్రధాన కార్యదర్శిగా కె. వీర్రాజు ఇతర కార్యవర్గ సభ్యులు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా ఎం.ధనలక్ష్మి, ప్రధానకార్యదర్శి నున్న కుమారి ప్రమాణ స్వీకారం చేశారు.


వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

చినపాచిల (రావికమతం), న్యూస్‌టుడే: మండలంలో చినపాచిల జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని 500 మంది విద్యార్థులకు సోమవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఏటా రెండు జతల దుస్తులు అందజేస్తోంది. 2017 విద్యా సంవత్సరానికి సంబంధించి జడ్పీ హైస్కూల్లోని 370 మంది విద్యార్థులు, అలాగే ప్రాథమిక పాఠశాలల్లోని 130 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంను నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా సోమవారం ఎంపీటీసీ సభ్యుడు సాసుబిల్లి నూకరాజు, ఉప సర్పంచి కె.శంకరరావు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. హైస్కూలు విద్యాకమిటీ ఛైర్మన్ సాసుబిల్లి జగన్నాథరావు, ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ వియ్యపు కోదండ, జడ్పీ హైస్కూలు హెచ్.ఎం కె.ఉదయభాస్కర్, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం కె.వి.నాగలక్ష్మి, నక్కా మహాలక్ష్మినాయుడు పాల్గొన్నారు.


చినపాచిల జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ, ఉప సర్పంచులు

చోడవరం

1192 కొత్త పింఛన్లకు ప్రతిపాదనలు

రోలుగుంట, (న్యూస్‌టుడే): జనవరి 2 నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో నూతనంగా పంపిణీ చేసేందుకుగానూ రోలుగుంట మండలంలో 1192 కొత్త పింఛన్లకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎంఈడీఓ శచీదేవి తెలిపారు. మంజూరైన తక్షణమే వీటిని గ్రామాల వారీగా పంపిణీ చేస్తామని ఆమె అన్నారు.



టీచర్స్ సొసైటీ అభివృద్ధికి కృషిచేయాలి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చోడవరం మండల టీచర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ దినదినాభివృద్ధి చెందాలని ఎంఈఓ పి. అచ్యుతరావు పేర్కొన్నారు. సోమవారం కొత్త సంవత్సరం సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఫోన్ మినీ డైరీని ఆవిష్కరించి ఉపాధ్యాయ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సొసైటీలో ఉపాధ్యాయులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు వి. గోవిందరావు, కార్యదర్శి ఎం. మహాలక్ష్మీనాయుడు, ఉపాధ్యక్షుడు పైడిరాజు, సభ్యులు వి. లక్ష్మీ, బి. శ్యామల, డి. సువర్ణబాయి, జి. శ్రీను, కె. కామరాజు, ఎం. వి. స్వామి తదితరులు పాల్గొన్నారు.



మినీ డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ అచ్యుతరావు, సంఘం సభ్యులు

పీఆర్‌టీయు శాఖ ఆధ్వర్యంలో: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ఎంఈఓ పి. అచ్యుతరావు చేతులమీదుగా మినీ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. అనంతరం సభ్యులకు మినీ డైరీ, ఫోన్ బుక్, క్యాలెండర్ అందజేశారు. పీఆర్‌టీయూ శాఖ అధ్యక్షుడు ఎం. వి. స్వామి, కార్యదర్శి వై. ఎన్. వి. ఎన్. మురళి, జుంజూరి అప్పారావు, ఎ. జయప్రకాష్, ఎం. వసుంధరాదేవి, హెచ్ఎం డి. కృష్ణకుమారి, నఫీషా బేగం, రత్నమాల పాల్గొన్నారు.

మండలానికి 480 పింఛన్ల మంజూరు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలానికి 480 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని ఎమ్మెల్యే రాజు సిఫార్సుల మేరకు జనాభా ప్రాతిపదికన గ్రామాల వారీగా కేటాయిస్తున్నారు. మండల ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీలు సమావేశమై లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. పింఛన్ల కోసం 1560 మంది తమ పేర్లను ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఆన్‌లైన్ జాబితా ఎక్కువగా ఉండటం, మంజూరైన పింఛన్లు తక్కువగా ఉండటంతో లబ్ధిదారులను ఎంపిక చెయ్యడానికి నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. మేజరు పంచాయతీ వడ్డాది గ్రామానికి గత ఏడాది ఒక పింఛను కూడా మంజూరు కాలేదు. ఈసారి ఆ గ్రామానికి సుమారు 100 వరకు పింఛన్లు మంజూరుచేసే అవకాశం ఉంది. మిగిలిన గ్రామాలకు 15 నుంచి 20 వరకు పింఛన్లు మంజూరు కానున్నాయి.

జన్మభూమిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి నుంచి జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అధికారులు హాజరయ్యారు. ఎంపీడీఓ, తహసీల్దారు బృందాలు వేరువేరుగా గ్రామాలకు హాజరై సభలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించాలని తెలిపారు. జన్మభూమిలో అర్హులైన వారికి పింఛన్లతోపాటు రేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దారు రవి, ఎంపీడీఓ జి. వి. చిట్టిరాజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

నీటి వినియోగంపై సర్వే

రోలుగుంట, (న్యూస్‌టుడే): గ్రామాల్లో నీటివినియోగంపై ప్రస్తుతం చురుగ్గా సర్వే చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ తెలిపారు. రోలుగుంట మండలానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న జనాభాకు తగ్గట్టుగా రోజుకి ఎంతశాతం నీటివినియోగం జరుగుతుందో సర్వే చేస్తున్నామన్నారు. గతంలో సగటున రోజుకి ఓ మనిషి 40 లీటర్ల నీటిని వినియోగిస్తుండగా ప్రస్తుతం దీన్ని 50 లీటర్లకు పెంచారన్నారు. దీన్ని త్వరలోనే మరింత ఎక్కువ చేయాలని ఉద్దేశంతో సర్వే చేస్తున్నామని ఏఈ కరుణ తెలిపారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: పేదవారు కూడా సంక్రాంతి పండగ చేసుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి పండగలకు చంద్రన్న కానుకలను అందజేస్తున్నారని ఎ. వీరనారాయణం సర్పంచి దూది దేముడు అన్నారు. పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామాల్లోని లబ్ధిదారులకు సోమవారం ఆయన చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాజు, రేషన్ డిపో డీలర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల వ్యాకరణంపై క్విజ్ పోటీలు

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా సోమవారం ఆంగ్ల వ్యాకరణ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు 120 మంది పాల్గొన్నారు. వీరందరినీ ఐదు గ్రూపులుగా విభజించి పదాలు, స్పెల్లింగ్, పర్యాయపదాలు, వ్యతిరేక పదాలు తదితరాలపై పోటీలను నిర్వహించి వాటిల్లో 1, 2, 3 స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. హెచ్.ఎం రామలక్ష్మి, ఉపాధ్యాయులు కె. వెంకట్రావు, కె. మహాలక్ష్మినాయుడు, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఉపాధ్యాయుల సహకారం అవసరం

రావికమతం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఎంపీడీవో జయప్రకాష్‌రావు చెప్పారు. జన్మభూమి కార్యక్రమంపై ఉపాధ్యాయులకు సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 8 వరకు జరిగే జన్మభూమి గ్రామసభల్లో గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటల పోటీలు, రంగవల్లులు, సంప్రదాయ నృత్యాలు, నాటికల ప్రదర్శనలు విద్యార్థుల చేత చేయించాలన్నారు. మండల కేంద్రంలో ఈనెల 7న (ఆదివారం) 5కె రన్‌లో విద్యార్థులు, యువకులు, ఔత్సాహికులు అందరూ పాల్గొనేలా చొరవ తీసుకొని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందించాలని ఎంపీడీవో కోరారు. ఎంఈవో కాగిత అప్పారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జయప్రకాష్‌రావు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం నుంచి గ్రామసభలు జరగనున్నాయి. తొలిరోజు విజయరామరాజుపేట, మంగళాపురం, వడ్డాది, లోపూడిలో గ్రామసభలను నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇందుకోసం తహసీల్దార్ శివ, ఎంపీడీవో కొండలరావు ఆధ్వర్యంలో రెండు బృందాలను నియమించారు. అధికారుల బృందాలు ఆయా గ్రామాల్లో పర్యటించి జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజలందరూ వీక్షించడానికి గ్రామసభల్లోనే ఏర్పాట్లు చేస్తున్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ పద్ధతిలో గ్రామసభలు జరపనున్నట్లు అధికారులు తెలిపారు.

శౌర్య దినోత్సవ ర్యాలీ

విజయరామరాజుపేట (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: అంబేడ్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విజయరామరాజుపేట, వడ్డాది గ్రామాల్లో శౌర్యదినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 200 సంవత్సరాల కిందట భీమ్ కోరేగావ్ యుద్ధంలో పోరాడి గెలిచి మాలల గుండెల్లో మనోధైర్యాన్ని నింపి పోరాటానికి పునాదులు వేసిన మహార్ (మాలలు) సైనికులకు నివాళులరిస్తూ జనవరి 1న శౌర్యదినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటారావు, బోగేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజయరామరాజుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎయిమ్స్ సభ్యులు

ఎలమంచిలి

దత్తక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయరహదారిని ఆనుకొని ఉన్న సిరసపల్లి గ్రామంలోని చింతామణి గణపతి దత్తక్షేత్రంలో సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. గణపతిని దర్శించుకోవడానికి భారీగా భక్తులు తరలివచ్చారు. క్షేత్ర ట్రస్టీలు ఎం.ఎస్ ఆర్.కె.మూర్తి, ఎం.ఆంజనేయరాజు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

43మంది వాహనదారులపై కేసుల నమోదు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన 43 మందిపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై దీనబంధు తెలిపారు. మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 13 మందితోపాటు పరిమితికి ప్రయాణం చేసిన 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందిని మంగళవారం కోర్టులో ప్రవేశపెడతామని ఎస్సై తెలిపారు.

ప్రజల ముంగిటకు మరోసారి

నేటి నుంచి గ్రామాల్లో జన్మభూమి సభలు


ఆధ్వానంగా ఉన్న లంకధర్మవరం రోడ్డు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ బలరాముడు ఆధ్వర్యంలో అధికారులు మండలంలోని 27 గ్రామాల్లో జన్మభూమి సదస్సులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం 9 గంటలకు వెదురువాడలో, 11 గంటలకు చోడపల్లిలో, మధ్యాహ్నం 2 గంటలకు మార్టూరులో జన్మభూమి సభలు ఉంటాయి. మార్టూరు సభలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొననున్నారు. గత జన్మభూమి సభల్లో రేషన్ కార్డులు, పింఛన్ల కోసం భారీగా ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. అర్హత ఉండి దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పింఛన్, రేషన్ కార్డు మంజూరు చేస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు చెప్పిన మాటలకు ఏమాత్రం పొంతన కుదరని విధంగా ఇవి మంజూరయ్యాయి. మండలంలో 880 మంది కార్డుల కోసం దరఖాస్తు చేయగా కేవలం 150 మందికి మాత్రమే మంజూరయ్యాయి. ఈమధ్య కాలంలో పెళ్లిళ్లు అయి భార్యపిల్లలతో వేరుగా ఉండే వారు పెట్టుకున్న దరఖాస్తులను పట్టించుకోకపోవడంపై గ్రామాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత జన్మభూమిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తుల్లో కొన్ని పరిష్కారం కాకపోవడంతో కూడా ఇబ్బందికర పరిస్థితి ఎదురయ్యే ఆస్కారముంది.

మూడు గ్రామాల్లో ప్రధాన సమస్యలు ఇవే..

✦ వెదురువాడ, గొర్లెధర్మవరం ప్రజలకు తాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో నిర్మించిన చిన్ననీటి పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో నీటిని అందివ్వలేకపోతున్నాయి.

✦ ఇదే పంచాయతీలో లంకధర్మవరం గ్రామానికి వెళ్లడానికి సరైన రోడ్డులేక వర్షాకాలంలో ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. రోడ్డు నిర్మించాలని జన్మభూమి కార్యక్రమంలో వారు కోరినా అధికారులు నేటివరకు ఈ సమస్యను పరిష్కరించలేదు.

✦ వెదురువాడ, మార్టూరు ప్రజలకు మంజూరు చేస్తామని గతంలో ఇచ్చిన హామీ నేటివరకు పూర్తికాలేదు. వీరికోసం గుర్తించిన లేఅవుట్‌గా మార్చిన స్థలాలు కూడా నేడు ఖాళీగా కనిపిస్తున్నాయి. వెదురువాడలో 250 మందికి మార్టూరులో 70 మందికి పట్టాలు ఇస్తామని గతంలో కొలతలు వేసి వదిలేశారు.

✦ మోసయ్యపేట చిన్నపాటి వర్షానికి కూడా ముంపునకు గురవుతుంది. సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతోపాటు కొండగెడ్డలను ఆక్రమించడంతో ప్రజల ఇళ్లు కూడా ముంపునకు గురవుతున్నాయి. ప్రతి జన్మభూమిలోనూ ఈసమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదనే అభిప్రాయం మోసయ్యపేట, చోడపల్లి గ్రామాల్లో నెలకొంది.

✦ మార్టూరులో తాగునీటి సమస్య ఉంది.

బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలోని హరిపాలెంలో సోమవారం బ్రహ్మకుమారీస్ 2018 క్యాలెండర్ ఆవిష్కరించారు. తిమ్మరాజుపేట సొసైటీ మాజీ అధ్యక్షుడు మారిశెట్టి సూర్యనారాయణ చేతులమీదగా దీనిని ఆవిష్కరించారు. ప్రజలందరికి మంచిని వివరిస్తూ గ్రామాల్లో వీటిని పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బి.వి..రమణ, కాండ్రేగుల వెంకటరమణ, బుద్ద వెంకటసత్యరాం, దాడి మత్స్యరాజు, పిన్నంరాజు వాసు, కాండ్రేగుల అప్పారావు, పెంటకోట అప్పారావు, పెంటకోట సన్యాసి దేముడు, పెంటకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సూర్యనారాయణ

మానసిక వికాసంతోనే విద్యావికాసం

మోసయ్యపేట (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: మానసిక వికాసంతోనే విద్యా వికాసం సాధ్యమని వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షి సాగర్ తెలిపారు. స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సోమవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థుల మానసిక పరిస్థితులను అధ్యయనం చేస్తూ బోధన సాగించాలని కోరారు. మానసికంగా దృఢంగా ఉంటే జీవితంలో ఎంతటి లక్ష్యాలనైనా సులభంగా చేరుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


సూచనలిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షిసాగర్

ఘనంగా ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుకలు

దిమిలి (రాంబిల్లి), న్యూస్‌టుడే: మండలంలోని దిమిలిలో సోమవారం ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ పూర్వ ఇన్‌ఛార్జి సుందరపు విజయకుమార్, పట్టణ తెదేపా అధ్యక్షుడు ఆడారి ఆనందకుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దూళి రంగనాయకులు, ఎంపీపీ కన్నం అనిత, పార్టీ నాయకులు లాలం నాయుడుబాబు, కన్నం తిరుపతిరావు, పండాగోవింద, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు అధికారులు ఎమ్మెల్సీని కలిసి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్సీ చలపతిరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగనాయకులు, పార్టీ నాయకులు

పాఠశాలల బలోపేతంలో సీఆర్‌పీలు కీలకం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో సీఆర్‌పీల పాత్ర చాలా కీలకమని సర్వశిక్ష అభియాన్ పథ సంచాలకులు శివరామప్రసాద్ తెలిపారు. సీఆర్‌పీ సంఘం కోశాధికారి ఆత్మకూరి రవి ఆధ్వర్యంలో తయారుచేసిన 2018 డైనందిని సోమవారం ఆయన విశాఖలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్‌పీ విధులు బాధ్యతగా కాకుండా సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు సరితా, కార్యదర్శి అచ్యుతకృష్ణ, కోశాధికారి ఆత్మకూరి రవి, తీగల శివాజీ, ఎల్.వి.రమణ, కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే ఆత్మ సంతృప్తి


పేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న శామ్యూల్

గణపర్తి(మునగపాక), న్యూస్‌టుడే: సంపాదనే ధ్యేయంగా భావించకుండా కొంత పేదల సంక్షేమానికి ఖర్చు చేయాలని... అప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతోందని పాస్టర్ కె.శామ్యూల్ అన్నారు. మండలంలోని గణపర్తి సియోను చర్చిలో సోమవారం 75 మంది నిరుపేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గణపర్తి, చూచుకొండ గ్రామాలకు చెందిన 700 మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టరు కె.ప్రకాష్, జయరాజ్, చదరం మోసే, ఆడారి జాన్ పాల్గొన్నారు.

హరిపాలెం (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: మండలంలోని హరిపాలెంలో సోమవారం 200 మంది పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. డాక్‌యార్డ్ కార్మికసంఘం నాయకులు దాడి సీతారాం జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు వీటిని అందించారు. సర్పంచి కాండ్రేగుల సూర్యనారాయణ వీటిని పేదలకు అందించారు. సీపీఎం నాయకులు రామసదాశివరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు కాండ్రేగుల జోగినాయుడు, మాజీ సర్పంచి శరగడం నారాయణరావు, సీపీఎం నాయకులు పెంటకోట రామారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జెడ్.చింతువ (రాంబిల్లి), న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాల్లో కలిగే సంతృప్తి ఎందులోనూ ఉండదని మండల పరిషత్తు అధ్యక్షురాలు కన్నం అనిత అన్నారు. మండలంలో జడ్.చింతువ పంచాయతీ శివారు లోవపాలెం గ్రామానికి చెందిన చెల్లూరి దేముడు, ధనలక్ష్మి దంపతులు సోమవారం ఆ పంచాయతీలో పింఛన్లు పొందుతున్న 500 మందికి వృద్ధులు, వితంతువులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కన్నం తిరుపతిరావు, ఉపసర్పంచి మడగల శ్రీను, మాజీ సర్పంచి రంగాల రాజులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మహిళల కోలాటం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలో మహిళలు నిర్వహించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకుని రామాలయం సుప్రభాత బృందం ఈ కోలాటం నిర్వహించారు. మహిళలంతా ఏకరూప దుస్తులు వేసుకుని గోవింద సంకీర్తన చేశారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో కోలాటం చేస్తామని నిర్వాహకులు చెప్పారు. ఇక్కడ మహిళలు కోలాటంపై శిక్షణ పొందారు. భజన బృందంతో కలసి వీరంతా తెల్లవారుజామున కోలాటం చేస్తున్నారు. కొత్తవారికి కూడా ఇక్కడ ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని నేర్పుతున్నారు.

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపులు

తిమ్మరాజుపేట (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: మండలంలో తిమ్మరాజుపేట, యర్రవరం, ఎం.జగన్నాథపురం, హరిపాలెం గ్రామాల్లో మేలుకొలుపులు భక్తిశ్రద్ధలతో జరిగాయి. తిమ్మరాజుపేటలో బాలవినాయసంఘం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తిగీతాలను ఆలపిస్తూ రామాలయంలో సందడి చేస్తున్నారు. సంక్రాంతి వచ్చిందనే విషయాన్ని అందరికీ గుర్తుచేసేలా గీతాలను ఆలపిస్తున్నారు. యర్రవరంలో కూడా తెల్లవారుజామున వీధివీధి తిరుగుతూ మేలుకొలుపులు నిర్వహిస్తున్నారు.


తిమ్మరాజుపేటలో పూజలు చేస్తున్న భక్తులు

ఏటికొప్పాకలో పల్లకీ ఊరేగింపు


ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తు న్న అర్చకులు

ఏటికొప్పాక (ఎలమంచిలి), న్యూస్‌టుడే: ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం గ్రామవీధుల్లో వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. పురవీధుల్లో పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. సంక్రాంతి వరకూ గ్రామంలో ఇలా పల్లకీ సేవ నిర్వహిస్తామని అప్పలాచార్యులు వివరించారు.

తెరపై ఈనాడు

తులసీ: **హలో**, పరమేశ్వరి: **ఎంసీఏ**
సీత : **2 కంట్రీస్**
అచ్యుతాపురం బాలాజీ విలేజ్
సినిమా స్ర్కీన్-1 **ఎంసీఏ**
స్ర్కీన్-2: **ఒక్కక్షణం**

అనకాపల్లి

రాజా : **ఒక్క క్షణం** రామచంద్ర : **2 కంట్రీస్**
శ్రీసత్యనారాయణ : **హలో**
శ్రీ సత్యనారాయణ స్ర్కీన్2 : **జుమాంజి**
షిర్డిసాయి : **నీ ప్రేమే నా ప్రాణం**
పర్తిసాయి : **ఎంసీఏ** వేంకటేశ్వర : **ప్రాజెక్టు జడ్**

ఎలమంచిలి



ఎమ్మెల్యే రమేష్‌బాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సాంబ



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అచ్యుతాపురం ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు, సర్పంచులు



మునగపాకలో బొడ్డేడ ప్రసాదుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నాయకులు



అచ్యుతాపురంలో వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నూతనోత్సాహం

సందడిగా కొత్త సంవత్సర వేడుకలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. 2018 సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఇళ్లముందువేసిన రంగవల్లికలు ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల కూడళ్లలో యువత, మహిళలు, పిల్లలు కలిసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకు కట్ చేశారు. రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నాయకులు, ప్రజా ప్రతినిధులు విశాఖపట్నం తరలివెళ్లి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎలమంచిలి నుంచి తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొఠారు సాంబ, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షుడు కాండ్రకోట చిరంజీవి, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఛైర్మన్ విజయబాబు, తెదేపా పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీను, తదితరులు ఎమ్మెల్యేను పుష్పగుచ్ఛాలు అందించారు. తెదేపా నాయకులు ఆడారి శ్రీధర్, బొడ్డేటి చంద్రరావు, పండూరి శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, రాజాన నూకినాయుడు, రాజాన నారాయణమ్మ, ఇత్తంశెట్టి రాజు, సుందరపు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ తెదేపా నాయకుడు సుందరపు విజయకుమార్ తన నివాస గృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు, తెదేపా నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. లవుడు లోవ రాజు, అన్నం బాబ్జీ, బొద్దపు శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక ఎస్సై అల్లు స్వామినాయుడు గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేశారు. తిమ్మరాజుపేటలో మాజీ ఎంపీపీ ఆడారి మంజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త బొడ్డేడ ప్రసాదుకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల వైకాపా నాయకులు పుష్పగుచ్ఛాలు, పండ్లు అందజేశారు.



మునగపాకలో కేక్ కోస్తున్న ఎస్సై స్వామినాయుడు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కొండకర్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు రొంగలి రాంబాబు కేక్ కట్ చేశారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అచ్యుతాపురం ఉన్నత పాఠశాల, హరిపాలెం, ఎంజగన్నాథపురం, దోసూరు ప్రాథమిక పాఠశాలు, అందలాపల్లి ప్రాథమిక పాఠశాలలో కూడా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. మండలాధ్యక్షుడు చేకూరి శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షుడు రాజాన రమేష్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి దేశంశెట్టి శంకరరావు, దిబ్బపాలెం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బైలపూడి రాందాసు, మత్స్యకార నాయకులు మేరుగు బాపునాయుడు విశాఖపట్నం వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఎంపీపీ కన్నం అనిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దూళి రంగనాయకులు, పలువురు అధికారులు, పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విశాఖపట్నం వెళ్లి క్యాంపు కార్యాలయాల్లో ఎమ్మెల్యే, జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్‌లను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలో ఫిలడెల్ఫియా ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సీనియర్ పాస్టర్ అలుగు ప్రభాకరరావు కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ప్రార్థన చేశారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మండలంలోని పెదపాడులో పాస్టర్ ప్రసాదు, ఏలియా దర్శనం, హరిపాలెంలో పాస్టర్ చిరంజీవి, కొండకర్లలో రమేష్ దయానిధి, సమర్పణరావు, ఆవ సోమవరంలో సరోజనీ దేవదాసు, దుప్పితూరులో జయరాజ్, బర్మా కాలనీలో ఏసుదాసు, ఎం.జగన్నాథపురంలో శామ్యూల్, పూడిమడకలో ఆకుల, రావిపాలెంలో జాన్‌మార్కు, మోసయ్యపేటలో తిమోతి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం ప్రార్థనలు జరిగాయి. 2018లో అందరికీ మంచి జరగాలని క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి వరకు కూడా క్రైస్తవులు నూతన సంవత్సర స్వాగత ప్రార్థనలు చేశారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్ ప్రభాకరరావు

నునపర్తి కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు

నునపర్తి (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: గ్రామీణ జిల్లాలో ప్రసిద్ధి చెందిన నునపర్తి కనకదుర్గమ్మ, హరిపాలెం-అందలాపల్లి శ్రీభగీరథీ అమ్మవారి ఆలయాల్లో సోమవారం నూతన సంవత్సరం పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ఈ ఆలయాలకు రావడం ప్రారంభించారు. సందర్భంగా ఆలయాల్లో అభిషేకాలు, పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. పూజారులు కాసులమ్మ, సత్యనారాయణలు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. అమ్మవారిని ఎంపీటీసీ సభ్యురాలు వెన్నెల లక్ష్మికుమారి, ఆమె భర్త అప్పలనాయుడు, సర్పంచి రెడ్డి సన్యాసినాయుడు దర్శించుకున్నారు.



ఆలయ ప్రాంగణంలో పూజలు చేస్తున్న భక్తులు

పథకాలను సద్వినియోగం చేసుకోండి

రాంబిల్లి, న్యూస్‌టుడే: కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న పథకాలను భవననిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల చంద్రశేఖరరాజు (విజయబాబు) కోరారు. స్థానిక పైడిమాంబ ఆలయం వద్ద సోమవారం దుర్గాంబిక భవన నిర్మాణ సంక్షేమ సేవాసంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న విజయబాబు మాట్లాడుతూ సంఘం తరపున స్వచ్ఛభారత్ కార్యక్రమాలను సైతం నిర్వహించాలని కోరారు. సంఘంలో ద్వారా చేసే సేవా కార్యక్రమాలకు ఆయన రూ. ఐదువేల నగదు అందజేశారు. ఆర్‌వైడీఎస్ కార్యదర్శి ఎస్.నూకరాజు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అమలవుతున్న పథకాల గురించి వివరించారు. వయోవృద్ధులైన ముగ్గురు కార్మికులకు సంఘం తరపున రూ. ఐదు వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎస్.రాంబాబు, సీఐటీయూ కార్యదర్శి దేముడునాయుడు, పలు గ్రామాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ సంఘానికి ఆర్థిక సాయం అందిస్తున్న విజయబాబు

నేడు గ్రామాల్లో జన్మభూమి సభలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపాలెం గ్రామం, పాతవీధిలో మంగళవారం ఉదయం, మధ్యాహ్నం రాంనగర్‌లో జన్మభూమి సదస్సులు నిర్వహిస్తున్నామని కమిషనర్ వేగి సత్యనారాయణ చెప్పారు. మండలంలోని ఏటికొప్పాక గ్రామంలోని తులసీ కల్యాణ మండపంలో మంగళవారం జన్మభూమి గ్రామసభ జరుగుతుందని తెదేపా మండల అధ్యక్షుడు కాండ్రకోట చిరంజీవి చెప్పారు. మధ్యాహ్నం బయ్యవరం గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు.

మునగపాక: వెంకటాపురం, టి.సిరసపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ డి.శాంతలక్ష్మి తెలిపారు. మూడున్నరేళ్లలో రాష్ట్రప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడంతోపాటు పలు సంక్షేమ పథకాల లబ్ధి అందజేయనున్నట్టు తెలిపారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి : తులసీరావు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని విశాఖడెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు అన్నారు. సోమవారం ఎలమంచిలిలోని ఆయన నివాస గృహంలో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. మూడు జిల్లాల నుంచి పాల సంఘాల అధ్యక్షులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, డెయిరీ అధికారులు ఉద్యోగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తులసీరావు మాట్లాడుతూ ఈ ఏడాది డెయిరీని మరింత అభివృద్ధి చేసి పాడిరైతులకు లాభసాటిగా మారుస్తానన్నారు. ఉదయం నుంచి పెద్దసంఖ్యలో జనం తరలి వచ్చారు. తులసీనగర్‌లోని రోడ్లన్నీ కార్లతో నిండిపోయాయి.

నేడు లక్షపత్రి పూజ

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం లక్షపత్రి పూజ నిర్వహించనున్నట్టు ప్రధాన అర్చకులు వెలవలపల్లి కోటేశ్వరశర్మ తెలిపారు.

పాడేరు

ఆరోగ్య సహాయకుల నిరవధిక దీక్షలు వాయిదా

పాడేరు, న్యూస్‌టుడే: ఆరోగ్య సహాయకులు ముందుగా ప్రకటించిన నిరవధిక దీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేశారు. ఈ నెల 2 నుంచి నిరవధిక దీక్షలు చేపట్టాల్సి ఉండగా.. అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి సుందరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యవర్గంతో చర్చించిన తర్వాత ఎప్పటి నుంచి దీక్షలు ప్రారంభించేదీ ప్రకటిస్తామన్నారు.



పాడేరులో కేకు కోస్తున్న సబ్ కలెక్టర్ బాలాజీ, పంచాయతీ కార్యదర్శులు

పారదర్శకంగా జన్మభూమి మా ఊరు

- పింఛన్లు, ఇళ్లు, రేషనుకార్డుల మంజూరుకు ప్రాధాన్యం
- సమస్యలపై ప్రజల నుంచి వినతుల స్వీకరణ
- తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించాలని, పారదర్శకతకు పెద్దపీట వేయాలని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి కార్యక్రమంపై పాడేరులోని క్యాంపు కార్యాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలతోపాటు గిరిజనుల ఇబ్బందులను గ్రామ సభల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ గృహాలు, రేషన్ కార్డుల పంపిణీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు జరిగేలా చూడటంతో పాటు సమస్యలపై చర్చ సాగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాడేరు, గూడెంకొత్తవీధి జడ్పీటీసీ సభ్యులు నూకరత్నం, నళిని, పాడేరు, చింతపల్లి, గూడెంకొత్త వీధి ఎంపీపీలు ముత్యాలమ్మ, మచ్చమ్మ, బాలరాజు, నాయకులు పిన్నయ్యదొర, రాము, చిట్టిబాబు, చిరంజీవి, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం: గిరి విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను జన్మభూమి గ్రామసభల్లో వివరించాలని ఏటీడబ్ల్యూవో చంద్రశేఖర్ అన్నారు. ఆశ్రమ పాఠశాలల వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ విద్యాజ్యోతి, ఎన్టీఆర్ విద్యోన్నతి, గిరిపుత్రిక పథకాలతోపాటు గిరి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, ఉపకార వేతనాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎంఈవో ప్రసాద్, వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వినాయకరావు పాల్గొన్నారు.



పాడేరులో ఏపీటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరి, ఉపాధ్యాయ సంఘ నాయకులు

ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పాడేరు: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌తోపాటు డైరీని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పాడేరు మండల అధ్యక్షుడు జగన్‌మోహనరావు, నాయకులు శ్యామ్‌సుందర్, బాబూరావు, దొర, గంగాభవాని, సూర్యకుమారి, పోతురాజు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను గూడెంకొత్తవీధిలో ఎంఈవో చెల్లయ్య ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడు పుష్పరాజు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సందడిగా నూతన సంవత్సర వేడుకలు

పాడేరు, పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. పాడేరు పట్టణ పరిధిలో యువకులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఈశ్వరి, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ బాలాజీ కేకు కోశారు. బీవీకే, శ్రీమోదమాంబ, అక్షర, సెయింటాన్స్ పాఠశాలల్లో విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. పాడేరు ప్రాంతీయ ఆసుపత్రిలో డాక్టర్ ప్రశాంతి కేక్ కోసి సిబ్బందికి అందజేశారు. సీనియరు వైద్యులు మోహన్‌రావు, శోభారాణి, సందీప్, రాజేష్‌నాయుడు, కరుణ, నర్సింగ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాంతారావు ఎమ్మెల్యే ఈశ్వరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలోని ఫిలదెల్ఫియాతోపాటు పలుచోట్ల పేదలకు దుస్తుల పంపిణీ జరిగింది. ఏబీవీపీ, యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గులు, పాటలు, నృత్యాల పోటీలు జరిగాయి. విజేతలకు ఎంపీటీసీ సభ్యుడు శివరామరాజు బహుమతులు అందజేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, గిరిజన ఉద్యోగుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

చింతపల్లి: బాలల సంరక్షణ కేంద్రంలో పోలీసులు చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. సీఐ చంద్రశేఖరరావు విద్యార్థులకు అవసరమైన సామగ్రిని వితరణగా అందజేశారు.

జి.మాడుగుల: స్థానిక రామాలయం వీధి, ప్రధాన కూడలి, పాత రెవెన్యూ కాలనీలో కేకు కోసి సంబరాలు నిర్వహించారు. పాత రెవెన్యూ కాలనీలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



రాజేంద్రపాలెంలో ముగ్గులు వేస్తున్న బాలికలు

అందరి సహకారంతో మండల అభివృద్ధి

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల ఉద్యోగుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీడీవోగా సోమవారం బాధ్యతలు చేపట్టిన రెహమాన్ చెప్పారు. కొయ్యూరు మండల పరిషత్తు కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆయన్ను చింతపల్లి ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రెహమాన్‌కు మండల పరిషత్తు కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియరు సహాయకుడు మధు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, గంగరాజు, గోవిందు పాల్గొన్నారు.



ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రెహమాన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు

నవజాత శిశువు పరిస్థితి విషమం

కేజీహెచ్‌కు వెళ్లేందుకు తల్లిదండ్రుల నిరాకరణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: నెలలు నిండకుండా పుట్టిన నవజాత శిశువు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని సూచించగా తల్లిదండ్రులు నిరాకరించారని చిన్నపిల్లల వైద్య నిపుణుడు సందీప్ చెప్పారు. హుకుంపేట మండలం సువ్వపాడు గ్రామానికి చెందిన పాంగి సమీరాకు గత నెల 31వ తేదీ రాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రసుతి వైద్యురాలు పరీక్షించి ప్రసవం చేయగా మగ శిశువు జన్మించాడు. పుట్టినప్పటి నుంచి శిశువు ఏడవక పోవడం, తరచూ పిట్స్ వస్తుండటం, శ్వాస సంబంధ సమస్యతో ఇబ్బంది పడుతుండటాన్ని గమనించి కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. కేజీహెచ్‌కు వెళ్లేందుకు ఆర్థిక స్థోమత లేదని, స్థానికంగానే వైద్య సేవలు అందించాలని కోరడంతో వార్మర్‌లో ఉంచి వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నట్లు వైద్యుడు సందీప్ చెప్పారు.



వార్మర్‌లో చికిత్స పొందుతున్న శిశువు

మన్యంలో ఈనాడు

కొయ్యూరు: డౌనూరు, మూలపేట, చిట్టెంపాడు, గదబపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయి. డౌనూరు, మూలపేటలో తహసీల్దార్ రమాదేవి, చిట్టెంపాడు, గదబపాలెంలో ఎంపీడీవో ఇమ్మానుయేల్ గ్రామసభలను నిర్వహిస్తారు.

చింతపల్లి గ్రామీణం: గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయకుమార్ చింతపల్లి మండలంలో పర్యటిస్తారరని ఏటీడబ్ల్యూవో చంద్రశేఖర్ చెప్పారు.

జి.మాడుగుల: కె.కోడాపల్లి, కుంబిడిసింగి, వంజరి, గెమ్మెలి గ్రామాల్లో జన్మభూమి గ్రామలు జరగనున్నాయి.

గూడెంకొత్తవీధి: పెదవలస, మొండిగెడ్డ గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో రవిరత్నకుమార్ చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

కిరాణా దుకాణంలో చోరీ యత్నం

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండలో కిరాణా దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ యత్నం జరిగింది. రామకోటికి చెందిన దుకాణంలో రాత్రి రెండు గంటల సమయంలో తలుపులను బద్దలుకొట్టిన దొంగలు డబ్బు కోసం వెతికారు. డబ్బులు దొరకకపోవడంతో దుకాణంలో సరకులను చిందరవందర చేసి పరారయ్యారు.



దొంగలు విరగ్గొట్టిన తలుపు

సార్వత్రిక విద్య పరీక్ష ఫీజు గడువు పెంపు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్య ద్వారా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించినట్లు గూడెంకొత్తవీధి పరీక్షా కేంద్రం నిర్వాహకురాలు మృదుభాషిణి సోమవారం చెప్పారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 11 వరకు చెల్లించవచ్చన్నారు. రూ.25 అపరాధ రుసుంతో 12 నుంచి 18 వరకు, రూ.50 అపరాధ రుసుంతో 19 నుంచి 27 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు.

ఖోఖోలో విద్యార్థుల ప్రతిభ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయి ఖోఖో పోటీల్లో తలార్‌సింగి ఆశ్రమ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. డిసెంబర్ 4న చింతపల్లిల్లో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో బాలుర విభాగంలో జూనియరు, సీనియరు జట్లు ఖోఖోలో ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ శాంతికుమారి విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, వ్యాయమోపాధ్యాయుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న శాంతికుమారి, ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు

చదరంగం విజేతకు అభినందనలు

కొయ్యూరు: డివిజన్ స్థాయి చదరంగం పోటీల్లో ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించిన చిట్టెంపాడు ఆశ్రమ పాఠశాల విద్యార్థి నాగరాజును ఏటీడబ్ల్యూవో శ్రీనివాస్, ఎంఈవో బోడంనాయుడు సోమవారం అభినందించారు. హెచ్ఎం రమణ, డిప్యూటీ వార్డెన్ గణబాబు, డౌనూరు పాఠశాల హెచ్ఎం గిరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాడేరు

సినిమా

వెంకటరమణ

హాలో

104 సమాచారం

పాడేరు పట్టణం: మినుములూరు పీహెచ్‌సీ పరిధిలో మంగళవారం ఉదయం లగిశపల్లి, ఉగ్గంగొయ్యి, సంపంగిగరవు, పార్వతీపురం, మధ్యాహ్నం వంజంగి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సంచార వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారు. ఉప్ప పీహెచ్‌సీ పరిధిలోని రాప పంచాయతీ పరిసర గ్రామాల్లో ఉదయం, సంతారి పంచాయతీ చిన్నబూరుగుపుట్టు, ఎగువసంతారి పరిసర గ్రామాల్లో మధ్యాహ్నం వైద్య సేవలు కొనసాగుతాయి.

పల్లె కబుర్లు

పాడేరు పట్టణం: నక్కలపుట్టు సమీపంలోని విద్యార్థులకు వైకాపా నాయకుడు కూడా కళ్యాణం దంపతులు దుస్తులు పంపిణీ చేశారు. కేకు కోసి పంచి పెట్టారు.

పాడేరు పట్టణం: మత్స్యకారులను ఎస్టీలో చేర్చే ప్రయత్నం విరమించాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనర్సయ్య సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

పాడేరు పట్టణం: ఆరు నెలల కాలపరిమితితో పని చేస్తున్న ఆరోగ్య సహాయకుల దీక్షలు 13 రోజుకు చేరుకున్నాయి. జన్మభూమి గ్రామసభలకు ఆరోగ్య సిబ్బంది హాజరుకాకుండా అడ్డుకుంటామని సంఘ నాయకుడు లక్ష్మణరావు చెప్పారు.

సీలేరు: సీలేరులోని ప్రార్థనాలయాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకులను పంపిణీ చేశారు. సర్పంచి పరదేశి, డీసీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కారే శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సత్తిబాబు పాల్గొన్నారు.

చింతపల్లి: జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి, మండల అధ్యక్షుడు సత్యనారాయణపడాల్ కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామసభలను విజయవంతం చేయాలన్నారు.

జి.మాడుగుల: బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలన్న శాసనసభ తీర్మానాన్ని రద్దు చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు దీనబంధు, కార్యదర్శి ధర్మన్నపడాల్ డిమాండు చేశారు. జన్మభూమి గ్రామ సభల్లో ఈ మేరకు తీర్మానాలు చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు.

పాడేరు: తలార్‌సింగిలోని బాలసదన్‌లో చిన్నారులకు సీడీపీవో నాగమణి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు అయ్యప్ప, కోటేశ్వరరావు, రాంబాబు, నీలకంఠం, అనిల్‌కుమార్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు కష్టాలు తీరేదెన్నడో!

ఆసుపత్రికి తరలించేందుకు తప్పని పాట్లు

పాడేరు, న్యూస్‌టుడే

మన్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు, రవాణా సదుపాయాలు ఇప్పటికీ మెరుగుపడకపోవడంతో అత్యవసర సేవలు గగన కుసుమంలా మారాయి. ఐటీడీఏ ద్వారా రూ.కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా.. నేటికీ గిరిజనుల కష్టాలకు తెరపడటం లేదు. హుకుంపేట మండలం పాతకోట పంచాయతీలో మారుమూలనున్న పెట్టుగోడల గ్రామం నుంచి నెలలు నిండిన గర్భిణిని ఆసుపత్రికి తీసుకువచ్చేందుకు గ్రామస్థులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతం. పెట్టుగోడలకు చెందిన గర్భిణికి సోమవారం పురిటి నొప్పులు ప్రారంభం కాగా.. రవాణా సదుపాయం లేకపోవడంతో గ్రామస్థులు డోలీలో రంగశీల ప్రాంతం వరకు మోసుకుని వచ్చారు. అక్కడి నుంచి 108 వాహనంలో పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఐటీడీఏ అధికారులు మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి, రవాణా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని పెట్టుగోడల గ్రామస్థులు ఈ సందర్భంగా కోరారు.



హుకుంపేట మండలం పెట్టుగోడలు గ్రామం నుంచి 4.5 కి.మీ. దూరం గర్భిణిని డోలీలో తీసుకువస్తున్న గ్రామస్థులు

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గరడగుడలో విషాదం

అరకులోయ: గరడగుడ గ్రామానికి చెందిన మోహన్‌రావు (24) సోమవారం ఉదయం పంపుహౌస్‌లో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. తాగునీటిని సరఫరా చేసే పంపు హౌస్‌లో ఫ్యూజు పోవడంతో అక్కడకు వెళ్లగా తీగలు తగలి అక్కడికక్కడే మృతి చెందాడు. మోహన్‌రావు మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

భాజపా బలోపేతానికి కృషి

కొయ్యూరు, న్యూస్‌టుడే: మన్యంలో భాజపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ కోరారు. కొండగోకిరి గ్రామంలో సోమవారం భాజపా జెండాను ఆయన ఆవిష్కరించారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తల శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. కొయ్యూరు, నర్సీపట్నం భాజపా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, అరవిందరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివనారాయణరాజు, ఏబీవీపీ జిల్లా కోకన్వీనర్ సతీష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి గాంధీ



వాహనం వెనుక నిద్రపోతున్న ప్రయాణికులు

ఆదమరిచి నిద్రిస్తే.. ప్రమాదం

లంబసింగి ఘాట్ రోడ్డులో మలుపులు అధికంగా. వాహన చోదకులు ఏ మాత్రం అప్రమత్తంగా లేకున్నా.. ప్రమాదం బారిన పడే అవకాశాలున్నాయి. మృత్యువు ఏ రూపంలో ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. సోమవారం ఓ వాహనం వెనుక కొందరు నిద్రిస్తూ ప్రమాదకరంగా ప్రయాణిస్తుండటాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. – **న్యూస్‌టుడే, చింతపల్లి**

పీఆర్‌టీయూ దైనందిని ఆవిష్కరణ

చింతపల్లి, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ సోమవారం చింతపల్లిలో ఆవిష్కరించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో క్యాలెండర్లను ఆవిష్కరించి అందరికీ అందజేశారు. పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, మండల ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, నాయకులు పోతురాజు, ప్రధానోపాధ్యాయులు భద్రం, రాజేశ్వరి, ఉపాధ్యాయులు భానుమతి, దామోదర్ పాల్గొన్నారు.



చింతపల్లిలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో ప్రసాద్, పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి

రామాలయంలో పేదలకు దుప్పట్ల పంపిణీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అనకాపల్లికి చెందిన సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమవారం చింతపల్లిలో పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. పాత బస్టాండు సమీపంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలకు చీరలకు, వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సత్తిబాబు, జోగేశ్వరరావు, రమేష్, బేతాళుడు, వెంగళయ్య, సాయి పాల్గొన్నారు.



కొయ్యూరులో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్

కొయ్యూరు: ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. మాకవరపాలెం గ్రామానికి చెందిన బోళెం గోవింద్ సమకూర్చిన చీరలను మంప ఎంపీటీసీ సభ్యుడు శివరామరాజు, తెదేపా మండల కార్యదర్శి వరహాలబాబుతో కలిసి సోమవారం కొయ్యూరు పంపిణీ చేశారు. సత్తిబాబు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం చేపట్టరూ..!

కొయ్యూరు, న్యూస్‌టుడే: శరభన్నపాలెం సమీపంలోని కాలువపై వంతెన నిర్మించకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ కాలువపై పైపులతో కల్వర్టు ఉండేది. పదిహేనేళ్ల కిందట భారీ వర్షాలకు ఓ వైపు కోతకు గురై కొంత మేర కొట్టుకుపోయింది. అప్పటి నుంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు స్థానిక రైతులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. వర్షాకాలంలో కాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. ఆ సమయంలో గాంకొండ, బట్టుమెట్ట, కంపరేగుల తదితర గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతుంటాయి. వంతెన నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి వంతెన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన కల్వర్టు

టెట్ బోధన సామగ్రి అందజేత

పాడేరు, న్యూస్‌టుడే: టెట్ నమూనా పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు ఎమ్మెల్యే ఈశ్వరి టెట్ బోధన సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. స్థానిక మోదమాంబ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అవనిగెడ్డకు చెందిన శిక్షణ సంస్థ ఎండీ జీవీ మూర్తి ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: 2 కంట్రీస్
సాయిలక్ష్మి: ఎంసీఏ సాయి సిరిమాక్స్: ఒక్క క్షణం ఎల్‌కె.పూర్ణా: హలో
రవి టాకీస్ (కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర (రావికమతం): ఎంసీఏ
కనకరత్నం (మాడుగుల): ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

చోడవరం: స్థానిక పుష్కల గ్యాస్ ఏజెన్సీ నుంచి సిలెండర్లను మంగళవారం చోడవరం, వడ్డాది వినియోగదారులకు పంపిణీ చేస్తారు. ఇతర సమాచారానికి ఫోన్ నం.245122కు సంప్రదించవచ్చు.

మాడుగుల

'పనుల నిలిపివేత అన్యాయం'

రోలుగుంట, (న్యూస్‌టుడే): కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిపివేయడం అన్యాయమని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పోతల లక్ష్మీశ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై త్వరలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కొందరు కావాలనే మంజూరు ఉత్తర్వులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. త్వరలోనే దీనిపై ఓ నిర్ణయానికి రావాలన్నారు.

సర్కారు బడికి

మూసివేత దిశగా పాఠశాలలు

చిన్నారులు దూరం



విద్యార్థులు తక్కువగా ఉన్న ఉగ్గినవలస పాఠశాల


కె.కోటపాడు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గుతోంది. దీంతో కొన్ని పాఠశాలలను ఒక్కరే ఉపాధ్యాయులతో నిర్వహిస్తుండగా, మరికొన్ని మూసివేసే దశలో ఉన్నాయి. ఇప్పటికే కె.కోటపాడు మండలంలో మూడు పాఠశాలలను విద్యార్థులు లేని కారణంగా మూసివేశారు. మరికొన్నింటిని తక్కువమంది విద్యార్థులతో అతికష్టంపై కొనసాగిస్తున్నారు.

కె.కోటపాడు మండలంలో 44 ప్రాథమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత, ఏడు ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూరిబా బాలికా విద్యాలయం, ఒక ఎయిడెడ్ పాఠశాల ఉన్నాయి. వీటన్నింటిలోనూ కలిపి 4416 మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు తరగతులు ఉన్నాయి. వీటిలో కొన్నింటిలో కనీస సంఖ్యలో కూడా విద్యార్థులు లేరు. ఇప్పటికే గొండుపాలెం శివారు మురుగుపాలెం పాఠశాలను మూసివేశారు. అంతకుముందు వారాడ శివారు చిరికివానిపాలెం పాఠశాలను మూసివేశారు. విద్యార్థులు లేనికారణంగా లంకవానిపాలెం ఉపాధ్యాయురాలిని వేరేచోటకు డిప్యూటేషన్‌పై పంపారు. ఈ బడిని మూసివేస్తున్నట్లు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

ఏకోపాధ్యాయ పాఠశాలలు: పోతనవలస, ఉగ్గినవలస, సూరెడ్డిపాలెం, వారాడ, చింతపాలెం, శృంగవరం, చంద్రయ్యపేట, శృంగవరం శివారు కొత్తభూమి, డి.అగ్రహారం, యడ్ల వానిపాలెం, బత్తివానిపాలెం, సింగందొరపాలెం శివారు కొత్తభూమి, మల్లంపాలెం పాఠశాలలు.

తక్కువమంది విద్యార్థులతో నడుస్తున్నవి : ఒకప్పుడు ఒక్కో తరగతికి 25కి పైగా విద్యార్థులు ఉండేవారు. ఇప్పుడు శృంగవరంలో 13 మంది, వారాడ, శృంగవరం శివారు కొత్తభూమిలో 12 మంది చొప్పున... సూరెడ్డిపాలెం, పోతనవలస, చింతపాలెంలో పదిమంది చొప్పున, బత్తివానిపాలెంలో 9 మంది చొప్పున విద్యార్థులు తక్కువగా ఉన్నారు. ఉగ్గినవలసలో మరీ దారుణంగా ఇద్దరు మాత్రమే చదువుకుంటున్నారు.

బోధనకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం



విద్యార్థుల సంఖ్య కొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నప్పటికీ బోధనాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. ఉపాధ్యాయ పోస్టులు సరిపడినంతగా ఉన్నాయి. పాఠశాలలు మూతపడకుండా ఉండాలంటే ఆయా గ్రామస్థులు చొరవచూపి పిల్లలందరినీ బడికి పంపే ఏర్పాట్లు చూడాలి. ఇలా చేసిన కారణంగా 2015లో మూతపడిన కింతాడ బడిని ఈ ఏడాది జులైలో తిరిగి ప్రారంభించాం.

– మధుమూర్తి, కె.కోటపాడు మండల విద్యాశాఖాధికారి



చంద్రయ్యపేటలో విద్యార్థులకు బోధిస్తున్న వాలంటీరు

వైభవంగా అప్పన్నస్వామి వార్షిక మహోత్సవం

గొండుపాలెం (కె.కోటపాడు), న్యూస్‌టుడే: గొండుపాలెం కొత్తూరులో సోమవారం గౌరీసేవాసంఘం ఆధ్వర్యంలో సింహాచలం అప్పన్నస్వామి వార్షిక మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు. అప్పన్నస్వామికి పూజలు చేశారు. అన్న సంతర్పణ జరిగింది. తోడపెద్దు సేవను ఇక్కడివారు చూడముచ్చటగా నిర్వహించగా గ్రామ పెద్దలందరూ పాల్గొన్నారు.



గొండుపాలెం అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

నేడు గ్రామాల్లో జన్మభూమి సదస్సులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి-మన ఊరు కార్యక్రమం నిర్వహించనున్నామని ఎంపీడీఓ డేవిడ్‌రాజ్ తెలిపారు. మంగళవారం తాడిపర్తి, శంకరం గ్రామాల్లో ఎంపీడీఓ బృందం... ఎం.కోడూరు, డి.గొట్టివాడలో తహసీల్దారు బృందం పర్యటించనున్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండలంలో డి.అగ్రహారం, కొరువాడ, చౌడువాడ, పైడమ్మపేట గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ సుబ్బలక్ష్మి తెలిపారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలంలో తొలిరోజు 3 గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరుగుతుంది. ఎంపీడీఓ డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒక బృందం, తహసీల్దారు వై.ఎస్.నాగరాజు ఆధ్వర్యంలో మరో బృందం గ్రామాల్లో పర్యటిస్తుంది. ఎంపీడీఓ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఉదయం కాశీపురంలో, మధ్యాహ్నం నాగయ్యపేటలో పాల్గొంటుంది. తహసీల్దారు ఆధ్వర్యంలోని అధికారుల బృందం చిననందిపల్లి గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటుంది.

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలో ఎంపీడీఓ బృందం ఉదయం 10 గంటలకు జి.కొత్తపల్లిలో, మధ్యాహ్నం పెదగోగాడలో... తహసీల్దారు బృందం ఉదయం చుక్కపల్లి, మధ్యాహ్నం చెట్టుపల్లిలో సభలకు హాజరవుతారని ఎంపీడీఓ ఆర్.ఎం.గ్లాడ్స్ చెప్పారు.

1192 కొత్త పింఛన్లకు ప్రతిపాదనలు

రోలుగుంట, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో నూతనంగా పంపిణీ చేసేందుకుగానూ రోలుగుంట మండలంలో 1192 కొత్త పింఛన్లకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎంపీడీఓ శచీదేవి తెలిపారు. మంజూరైన తక్షణమే వీటిని గ్రామాల వారీగా పంపిణీ చేస్తామన్నారు.

నీటి వినియోగంపై సర్వే

రోలుగుంట, (న్యూస్‌టుడే): గ్రామాల్లో నీటివినియోగంపై ప్రస్తుతం చురుగ్గా సర్వే చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ తెలిపారు. రోలుగుంట మండలానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న జనాభాకు తగ్గట్టుగా రోజుకి ఎంతశాతం నీటివినియోగం జరుగుతుందో సర్వే చేస్తున్నామన్నారు. గతంలో సగటున రోజుకీ ఓ మనిషి 40 లీటర్ల నీటిని వినియోగిస్తుండగా ప్రస్తుతం దీన్ని 50 లీటర్లకు పెంచారన్నారు. దీన్ని త్వరలోనే మరింత ఎక్కువ చేయాలని ఉద్దేశంతో సర్వే చేస్తున్నామని ఏఈ కరుణ తెలిపారు.

ఆంగ్ల వ్యాకరణంపై క్విజ్ పోటీలు

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా సోమవారం ఆంగ్ల వ్యాకరణ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు 120 మంది పాల్గొన్నారు. వీరందరినీ ఐదు గ్రూపులుగా విభజించి పదాలు, స్పెల్లింగ్, పర్యాయపదాలు, వ్యతిరేక పదాలు తదితరాలపై పోటీలను నిర్వహించి వాటిల్లో 1, 2, 3 స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. హెచ్.ఎం. రామలక్ష్మి, ఉపాధ్యాయులు కె.వెంకట్రావు, కె.మహాలక్ష్మినాయుడు, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా జన్మభూమి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి నుంచి జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అధికారులు హాజరయ్యారు. ఎంపీడీఓ, తహసీల్దారు బృందాలు వేరువేరుగా గ్రామాలకు హాజరై సభలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించాలని తెలిపారు. జన్మభూమిలో అర్హులైన వారికి పింఛన్లతోపాటు రేషన్‌కార్డులను మంజూరు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దారు రవి, ఎంపీడీఓ జి.వి.చిట్టిరాజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

టీచర్స్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి



ఏపీటీఎఫ్ మినీ డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ అచ్యుతరావు, సంఘం సభ్యులు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చోడవరం మండల టీచర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ దినదినాభివృద్ధి చెందాలని ఎంఈఓ పి.అచ్యుతరావు పేర్కొన్నారు. సోమవారం కొత్త సంవత్సరం సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఫోన్ మినీ డైరీని ఆవిష్కరించి ఉపాధ్యాయ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సొసైటీలో ఉపాధ్యాయులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు వి.గోవిందరావు, కార్యదర్శి ఎం.మహాలక్ష్మీనాయుడు, ఉపాధ్యక్షుడు పైడిరాజు, సభ్యులు వి.లక్ష్మీ, బి.శ్యామల, డి. సువర్ణబాయి, జి.శ్రీను, కె.కామరాజు, ఎం.వి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ఎంఈఓ పి.అచ్యుతరావు చేతుల మీదుగా మినీ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. అనంతరం సభ్యులకు మినీ డైరీ, ఫోన్ బుక్, క్యాలెండర్ అందజేశారు. పీఆర్‌టీయూ శాఖ అధ్యక్షుడు ఎం.వి.స్వామి, కార్యదర్శి వై.ఎన్.వి.ఎన్.మురళి, జుంజూరి అప్పారావు, ఎ. జయప్రకాష్, ఎం.వసుంధరాదేవి, హెచ్‌ఎం డి.కృష్ణకుమారి, నఫీషాబేగం, రత్నమాల పాల్గొన్నారు.

ప్రేమ సమాజంలో విద్యాభివృద్ధికి కృషి

చోడవరం, న్యూస్‌టుడే: ప్రేమ సమాజంలో ఉంటున్న విద్యార్థులను దత్తత తీసుకుని వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని వాసవీ క్లబ్ చోడవరం శాఖ నిర్ణయించింది. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం రాత్రి స్థానిక కల్యాణ మండపంలో జరిగింది. దీనికి క్లబ్ జిల్లా గవర్నర్ ఎం.రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడైన శ్రీనాథుని వెంకట మాధవ (మధు) మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన తదితరమైన చర్యలన్నీ చేపడతామని చెప్పారు. క్లబ్ అంతర్జాతీయ గవర్నరు కలగర్ల శేష, ప్రాంతీయ ఛైర్మన్ పాలకుర్తి సునీల్‌కుమార్, జోన్ ఛైర్మన్ ఎం.రాము, హరిబాబు, సాకా రమేష్ పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షునిగా శ్రీనాథుని వెంకట మాధవ, ప్రధాన కార్యదర్శిగా కె.వీర్రాజు ఇతర కార్యవర్గ సభ్యులు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా ఎం.ధనలక్ష్మి, ప్రధానకార్యదర్శి నున్న కుమారి ప్రమాణ స్వీకారం చేశారు.



వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మాడుగుల

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రోలుగుంట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ (ఏపీటీఎఫ్) నూతన సంవత్సర (2018) క్యాలెండర్‌ను నర్సీపట్నం పురపాలక సంఘ వైస్‌ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు చేతులమీదుగా సోమవారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ నాయకులు రాష్ట్రమంత్రి అయ్యన్నపాత్రుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు.

సందడి.. సంతోషం

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు



రామానాయుడుకు శుభాకాంక్షలు చెబుతున్న చీడికాడ నేతలు

కె.కోటపాడు, చీడికాడ, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. 2018 సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఇళ్లముందువేసిన రంగవల్లికలు ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల కూడళ్లలో యువత, మహిళలు, పిల్లలు కలిసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకు కట్ చేశారు. రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పాతవలస కల్పవల్లి అనాథాశ్రమంలో ఆదివారం తెల్లవారుజామున ఆశ్రమ నిర్వాహకులు కె.రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. ఎం.వి.రమణ కేక్‌కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రావాలమ్మ తాపీమేస్త్రిల సంఘం అధ్యక్షుడు కన్నూరు సూర్యనారాయణ, ఏఎస్ఐలు రామచంద్రరావుపాటు కుబిరెడ్డి రాధాకృష్ణ, గ్రామపెద్దలు పలువురు పాల్గొన్నారు. కె.కోటపాడు మండలాధ్యక్షురాలు సబ్బవరపు పుష్పావతి, జడ్పీటీసీ సభ్యుడు దాసరి గురయ్య తదితరుల ఇళ్లవద్ద కార్యకర్తల కోలాహలం కనిపించింది.

చీడికాడ, న్యూస్‌టుడే: అప్పలరాజుపురంలో ఉన్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు ఇంటికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వందల సంఖ్యలో తెదేపా నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీగా తరలివచ్చారు. పార్టీ శ్రేణులతో కలిసి రామానాయుడు కేకు కట్ చేశారు. ఎంపీపీ ఎంపీపీ కుచ్చు కళావతికి ఎంపీడీఓ ఆర్.ఎం. గ్లాడ్స్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు చెప్పారు. రామానాయుడు, ఎంపీపీ కళావతి, జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి పార్టీ శ్రేణులతో కలిసి తరలివెళ్లి మంత్రి అయ్యన్నపాత్రుడుకు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా సాంస్కృతిక విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కురచా నరసింహానాయుడు, ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదు, రెడ్డి సత్యనారాయణ తదితరులు కార్యకర్తలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని తారువలో ఉన్న శాసనసభ్యుడు బూడి ముత్యాలనాయుడు స్వగృహం అభిమానులతో నిండిపోయింది. అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, వైకాపాతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో దేవరాపల్లికి చెందిన లలితానాయుడు తదితర తెదేపా నాయకులు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి రవికుమార్ తదితరులంతా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామానాయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్తు మాజీ అధ్యక్షుడు రావాడ సింహాద్రినాయుడు, సీనియర్ నాయకులు మహేశ్వరినాయుడు, బండారు రామారావు, తెదేపా మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు బండారు రామారావు, శరఖాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న దేవరాపల్లి ఎంపీపీ భాస్కరరావు, తెదేపా నాయకులు



పాతవలసలో వేడుకలు నిర్వహిస్తున్న కె.కోటపాడు ఎస్ఐ తదితరులు



మాజీ మంత్రి కొణతాలకు శుభాకాంక్షలు చెబుతున్న చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి



కేకు కోస్తున్న దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి తదితరులు

అర్హులకు అందని సంక్షేమ పథకాలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం 402 మంది, పింఛను కోసం 950 దరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. వాటిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని తహసీల్దారు రామారావు తెలిపారు. వాటిలో 395 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, పింఛన్లు 500 మంజూరయ్యాని ఎంపీడీఓ డేవిడ్‌రాజ్ తెలిపారు. మంగళవారం నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులకు వీటిని అందజేయనున్నామని చెప్పారు.

అనాథాశ్రమంలో విశాఖ యువతుల వేడుకలు

తారువ (దేవరాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని తారువలోని అనాథ శరణాలయాన్ని విశాఖకు చెందిన హెచ్ఎస్‌డబ్ల్యూఎస్ సొసైటీకి చెందిన యువతులు సోమవారం సందర్శించారు. అక్కడున్న పిల్లలతో వారంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు. పిల్లలతో మాట్లాడి వారి అభిరుచుల్ని తెలుసుకున్నారు. భవిష్యత్తులో వారు ఏ స్థాయికి వెళ్లాలో అడిగి తెలుసుకున్నారు. వారితో కబుర్లు చెబుతూ వారిని అక్కున చేర్చుకున్నారు. ఆశ్రమంలోని పిల్లలందరికీ నెల రోజుల భోజనానికి సరిపడా నిత్యావసర సరకులను అందజేసి వారికి ఆపన్నహస్తం అందజేశారు. అనంతరం సొసైటీ సభ్యురాలు దొగ్గ పల్లవి మాట్లాడుతూ అనాథాశ్రమానికి గత కొంత కాలంగా ఏదో ఒక రూపంలో సాయం అందిస్తున్నామని, దానిని అలాగే కొనసాగిస్తామన్నారు. వారంతా బాగా చదివి మంచి స్థాయికి ఎదగడానికి తమ వంతు తోడ్పాటు అందజేస్తామని పేర్కొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: పేదవారు కూడా సంక్రాంత్రి పండగ చేసుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రిస్మస్, రంజాన్, సంక్రాంత్రి పండగలకు చంద్రన్న కానుకలను అందజేస్తున్నారని ఎ.వీరనారాయణం సర్పంచి దూది దేముడు అన్నారు. పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామాల్లోని లబ్ధిదారులకు సోమవారం ఆయన చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాజు, రేషన్ డిపో డీలర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సరుకులు అందజేస్తున్న గ్రామ పెద్దలు

శౌర్య దినోత్సవ ర్యాలీ

విజయరామరాజుపేట (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: అంబేడ్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విజయరామరాజుపేట, వడ్డాది గ్రామాల్లో శౌర్యదినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 200 సంవత్సరాల కిందట భీమ్ కోరేగావ్ యుద్ధంలో పోరాడి గెలిచి మాలల గుండెల్లో మనోధైర్యాన్ని నింపి పోరాటానికి పునాదులు వేసిన మహార్ (మాలలు) సైనికులకు నివాళులరిస్తూ జనవరి 1న శౌర్యదినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటారావు, బోగేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎయిమ్స్ సభ్యులు

గిరి గ్రామాల్లో పక్కా గృహాల నిర్మాణాలు

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాం పంచాయతీ శివారు గిరిజన గ్రామాలకు ఇప్పటి వరకు సరైన రహదారులు లేక పక్కా గృహాలు నిర్మించుకునేందుకు గిరిజనులు ముందుకి రాలేదు. కోనాం-గుడివాడ రహదారిపై ఇటీవల రెండు గెడ్డలపై వంతెనలు నిర్మాణం చేపట్టారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. దీంతో గిరిజన గ్రామాల్లోని ప్రజలు పక్కా గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. జాజులపాలేనికి అక్కడి గిరిజనులు రహదారిని సమకూర్చుకోవడంతో అక్కడ కూడా పక్కా ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు.



జాజులపాలెంలో నిర్మాణ దశలో ఉన్న పక్కా ఇల్లు

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

రావికమతం: చినపాచిల జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని 500 మంది విద్యార్థులకు సోమవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఏటా రెండు జతల దుస్తులు అందజేస్తోంది. 2017 విద్యా సంవత్సరానికి సంబంధించి జడ్పీ హైస్కూల్లోని 370 మంది విద్యార్థులు, అలాగే ప్రాథమిక పాఠశాలల్లోని 130 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంను సోమవారం ఎంపీటీసీ సభ్యుడు సాసుబిల్లి నూకరాజు, ఉపసర్పంచి కె.శంకరరావు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు.

ఉపాధ్యాయుల సహకారం అవసరం

రావికమతం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఎంపీడీవో జయప్రకాష్‌రావు చెప్పారు. జన్మభూమి కార్యక్రమంపై ఉపాధ్యాయులకు సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 8 వరకు జరిగే జన్మభూమి గ్రామసభల్లో గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటల పోటీలు, రంగవల్లులు, సంప్రదాయ నృత్యాలు, నాటికల ప్రదర్శనలు విద్యార్థుల చేత చేయించాలన్నారు. మండల కేంద్రంలో ఈనెల 7న (ఆదివారం) 5కె రన్‌లో విద్యార్థులు, యువకులు, ఔత్సాహికులు అందరూ పాల్గొనేలా చొరవ తీసుకొని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందించాలని ఎంపీడీవో కోరారు. ఎంఈవో కాగిత అప్పారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జయప్రకాష్‌రావు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం నుంచి గ్రామసభలు జరగనున్నాయి. తొలిరోజు విజయరామరాజుపేట, మంగళాపురం, వడ్డాది, లోపూడిలో గ్రామసభలను నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇందుకోసం తహసీల్దార్ శివ, ఎంపీడీవో కొండలరావు ఆధ్వర్యంలో రెండు బృందాలను నియమించారు. అధికారుల బృందాలు ఆయా గ్రామాల్లో పర్యటించి జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజలందరూ వీక్షించడానికి గ్రామసభల్లోనే ఏర్పాట్లు చేస్తున్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ పద్ధతిలో గ్రామసభలు జరపనున్నట్లు అధికారులు తెలిపారు.

నర్సీపట్నం

15 మందిపై కేసులు

పాయకరావుపేట: తాగి వాహనం నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై లొడ్డు రామకృష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో వీరు మద్యం సేవించి వాహనం నడిపినట్లు బ్రీత్ ఎనలైజర్ ద్వారా గుర్తించామని చెప్పారు. వీరందరిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మద్యం మత్తులో వాహనం నడిపితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్మిక బోర్డు పథకాలను సద్వినియోగం చేసుకోండి

రాంబిల్లి, న్యూస్‌టుడే: కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న పథకాలను భవననిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల చంద్రశేఖరరాజు కోరారు. పైడిమాంబ ఆలయం వద్ద సోమవారం దుర్గాంబిక భవన నిర్మాణ సంక్షేమ సేవాసంఘం సమావేశంలో మాట్లాడారు.

నూతనోత్సాహం



క్యాలెండర్ విడుదల చేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలు నర్సీపట్నం నియోజకవర్గంలో కనులపండువగా సాగాయి. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు తమ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మంత్రి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా విడుదల చేశారు. మంత్రి స్వగృహంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులంతా ముందుగా ఆయనకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్. వరహాల దొర, ఎస్. దాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎ. అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రకాశరావులతో పాటు వివిధ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు(సీఆర్‌పీ)కు ఉద్దేశించిన డైరీని సోమవారం నర్సీపట్నానికి చెందిన సీఆర్‌పీ రాష్ట్ర సంక్షేమ సంఘం కోకన్వీనరు రుత్తల రాజా చంద్ర ఆధ్వర్యంలో విశాఖలో ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ టి. శివరామప్రసాద్ ఆవిష్కరించారు. దీని ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడడంతో పాటు సీఆర్‌పీల విధులు, పాఠశాల సందర్శన పత్రాలు తదితర సమగ్ర సమాచారం అందరికీ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా రాజాచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాకవరపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర ప్రారంభవేళ నూతనోత్సాహం వెల్లివిరిసింది. బూరుగుపాలెం, తూటిపాల, పెద్దిపాలెం, పైడిపాల, కొండల అగ్రహారం, వజ్రగడ, గిడుతూరు, బయ్యవరం గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. కేకులు కోసి, మిఠాయిలు పంచారు. బాణసంచా కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పైడిపాలలో అబ్దుల్ కలాం యూత్ ఆధ్వర్యంలో సర్పంచి రుత్తల జ్యోతి, పెద్దలు శ్రీనివాసరావు, ఉత్తమ ఉపాధ్యాయులు కేఎస్ఆర్ మూర్తి ఆధ్వర్యంలో యువకులు కేకును కోశారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పి. ప్రసాద్, ఆర్. శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేణు, ఉపసర్పంచి వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

నాతవరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ఆనందోత్సాహాల మధ్య ప్రారంభమైంది. ఎంపీపీ సన్యాసిదేమడు, జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణకు అధికారులు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. నాతవరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వంపోలు వీర్రాజు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఇక్కడి క్రీస్తు సంఘం నిర్వాహకులు కర్రి నానిబాబు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రార్థనా మందిరాల్లో నూతన సంవత్సరం శుభం చేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



నూతన సంవత్సర ప్రారంభవేళ యువకుల ఆనందహేళి

తామరం (మాకవరపాలెం), న్యూస్‌టుడే: తామరం అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం రాత్రి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కేరింతలు కొడుతూ పాటలకు అనుగుణంగా నృత్యం చేసి తోటి విద్యార్థులను అలరించారు. రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి స్వాగతం పలికారు.



డైరీ ఆవిష్కరణలో శివరామ్‌ప్రసాద్ తదితరులు



కేకు కోస్తున్న అయ్యన్న

నేటినుంచి జన్మభూమి సభలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి మాఊరు గ్రామ సభలు మంగళవారం జి. గంగవరం, శెట్టిపాలెం, పెద్దిపాలెం గ్రామాల్లో నిర్వహించనున్నారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల పంపిణి చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. గ్రామాల్లో ఆశించిన స్థాయిలో పింఛన్లు మంజూరు కాకపోవడంతో నాయకులు ఆందోళన చెందుతున్నారు. 50 నుంచి 70 మంది వరకు పింఛన్లు కోసం ఆన్‌లైన్ చేయగా వీరిలో తక్కువ మందిదే మంజూరు కావడంతో ఆందోళన చెందుతున్నారు.

దుప్పట్ల పంపిణీ

గిడుతూరు(మాకవరపాలెం గ్రామీణం), న్యూస్‌టుడే: పేదలకు సాయం చేయడం గొప్ప వరమని గిడుతూరు సర్పంచి శీరంరెడ్డి వెంకట నాగచినబాబు అన్నారు. సోమవారం గిడుతూరులో అభయశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ మిడతాన వెంకటరమణ, సభ్యులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లను అందిస్తున్న సర్పంచి చినబాబు

అందుబాటులో 108 సేవలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ఆధునిక వసతులతో కూడిన వైద్య సేవలు 108 వాహనంలో అందుబాటులో ఉన్నాయని జోనల్ మేనేజర్ లోకేష్ తెలిపారు. అక్టోబరు నుంచి మండలవాసులకు 108 వాహన సేవలు దూరమయ్యాయి. గతంలో జి.వి.కె. సంస్థ ఈ వాహనాల నిర్వహణ బాధ్యతలు నిర్వహించేదని, ప్రస్తుతం భారత వికాశ గ్రూప్ ఈ బాధ్యతలు చేపట్టిందన్నారు. ఈ వాహనంలో అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టమ్ వైద్య పరికరాలు ఏర్పాటు చేశారని, ఈసీజీ, బీపీ, వెంటిలేటర్, పేషెంట్ మోనటరింగ్ సిస్టమ్, ఎయిర్ కండిషన్ తదితర సౌకర్యాలతో డిసెంబరు 31 నుంచి వాహనం ప్రజలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వాహనం 24 గంటలూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజినల్ పర్యవేక్షకుడు అశోక్ పాల్గొన్నారు.



ఆధునిక వసతులతో సిద్ధమైన 108 వాహనం

విద్యార్థులు ఒత్తిడితో చదవొద్దు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించి ఉత్తీర్ణులు అవ్వాలనే తపనతో విద్యార్థులు ఒత్తిడికి లోనైతే ఆందోళన పెరిగి మానసికంగా ఇబ్బందులు ఎదురవుతాయని వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షి సాగర్ అన్నారు. భీమబోయినపాలెం కస్తూర్బా బాలికా విద్యాలయంలో చదువుకోవడంలో మెలకువలతో పాటుగా గుర్తు పెట్టుకుని పరీక్షలు ఎలా రాయాలో వివరించారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను ఎలా బోధిస్తే పట్టు సాధిస్తారనే విషయాలను వివరించారు. ఒత్తిడిని జయించేందుకు ధ్యానం ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ధ్యానం చేయాలని సూచించారు. విద్యార్థులు కోపాలను, ఈర్షలను తగ్గించుకుంటే అందరిలో గుర్తింపు తెచ్చుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి జి. సరితాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న మహర్షి సాగర్

పాడి రైతుల సంక్షేమానికి కృషి

ఎలమంచిలి: పాడి రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని విశాఖడెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు అన్నారు. సోమవారం ఎలమంచిలిలోని ఆయన నివాస గృహంలో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. మూడు జిల్లాల నుంచి పాల సంఘాల అధ్యక్షులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, డెయిరీ అధికారులు ఉద్యోగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తులసీరావు మాట్లాడుతూ ఈ ఏడాది డెయిరీని మరింత అభివృద్ధి చేసి పాడి రైతులకు లాభసాటిగా మారుస్తానన్నారు.

రోడ్డు సరే! కల్వర్టు..?

లింగంపేట(గొలుగొండ), న్యూస్‌టుడే: గొలుగొండ మండలం లింగంపేటలో దాదాపు రూ. 50లక్షలకు పైగా వినియోగించి సీసీ రోడ్లు నిర్మించారు. మురుగు పోయేందుకు కేవలం రూ.లక్ష ఖర్చు చేసి కల్వర్టు నిర్మాణానికి ముందుకు రాలేదు. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్య గ్రామంలో మూడు వీధుల్లో ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ పాలకవర్గం ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదలకు కృషి చేసి కల్వర్టు ఏర్పాటు చేస్తే తమ కష్టాలు గట్టెక్కుతాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



లింగంపేటలో కల్వర్టు నిర్మించాల్సిన రోడ్డు ఇదే

పెరిగిన బీరకాయల ధర

గొలుగొండ, న్యూస్‌టుడే: మార్కెట్లో ఒక్కసారిగా బీరకాయలు ధరలు పెరిగాయి. 20 రోజుల క్రితం వరకు 25 కిలోల కాయలకు రూ. 200 నుంచి రూ. 300 దాటేదికాదు. మండలం మొత్తం మీద 400ఎకరాల్లో సాగుచేపట్టిన అన్నదాతలు ఓ దశలో ఈ పంటను విడిచిపెట్టేందుకు సిద్ధమయ్యారు. గత 15 రోజుల నుంచి అనూహ్యంగా అదే పరిమాణంలో బీరకాయలకు రూ. 750 నుంచి రూ. 850 పలుకుతోంది. ఈ ఏడాది సాగుకు దుక్కు, విత్తనాలు, పందిళ్లతో పాటు ఇతర కూలి ఖర్చులు కలిపితే ఎకరాకు దాదాపు రూ. 15వేలు వరకు పెట్టుబడి అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఇవే ధరలు కొనసాగితే రైతుల కష్టం గట్టెక్కుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



మార్కెట్‌కు రైతులు తెచ్చిన బీరకాయలు

నర్సీపట్నం

నేడు జన్మభూమి సభలు ఎక్కడంటే..

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరం మండలంలో మంగళవారంనాలుగు చోట్ల జన్మభూమి గ్రామ సభలు జరగనున్నాయి. ఎంపీడీవో యాదగిరేశ్వరావు, తహసీల్దార్ కనకారావు రెండు బృందాలుగా కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రత్యేకాధికారి కృష్ణకుమారి తెలిపారు. ఉదయం వల్సంపేట, ములగపూడిల్లో, మధ్యాహ్నం మర్రిపాలెం, డి.యర్రవరంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



కొందరికి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన లేకపోవడం.. తెలిసే సరికే గడువు ముగియడం.. ఇలా ఏదైతేనేం ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు కొందరికి చేతికందకుండా పోతున్నాయి. దీనిని పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. అందరికీ సంక్షేమ ఫలాలు చేరాలని కాంక్షతో గ్రామాల్లో అందుబాటులో ఉండే స్వయం సహాయక సంఘం మహిళలను సాధికార మిత్రలుగా నియమించింది. గ్రామాల్లో నివసించే ప్రతీ 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర సేవలందించేందుకు నియామకమయ్యారు. నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల్లో 3010 మంది సాధికార మిత్రలు ఈ సేవలను అందించేందుకు సిద్ధమవుతున్నారు.

– మాకవరపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే



మాకవరపాలెంలో నియమితులైన సాధికార మిత్రలు

వారధులు.. సాధికార మిత్రలు..

➡ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యం

➡ జన్మభూమి సభల్లో చురుకైన పాత్ర

ప్రభుత్వం తరుపున పలు సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ వాటిని ఎలా పొందాలి. వాటి ద్వారా ఎదురయ్యే పలు సాంకేతిక, సాధారణ సమస్యలకు ఎక్కడ, ఎలా పరిష్కారం లభిస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. దీంతో పాటు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రభుత్వ పథకాల్లో ఎంత మంది అర్హులున్నారు. అర్హతన్నా ఎంతమంది వీటిల్లో సభ్యులుగా చేరలేదు. వాటికి గల కారణాలు.. ఇలా పలు రకాల సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చేందుకు ప్రతీ 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రలను గుర్తించారు. ప్రభుత్వ పథకాలపై వివరించడంతో పాటు వాటిని ఎలా సద్వినియోగపరుచుకోవాలనేది వివరిస్తారు. ఇలా తాను గుర్తించిన 35 కుటుంబాల్లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించడంతో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరించనున్నారు. ఇటీవల ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల విభాగం 1100కు ఫోన్ చేసి, సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటారు.

నియోజకవర్గ పరిధిలో సాధికార మిత్రలు	
మండలం	గుర్తించిన మిత్రలు
I. నర్సీపట్నం +మున్సిపాలిటీ	352 + 622
3. నాతవరం	753
4. మాకవరపాలెం	659
5. గొలుగొండ	624
మొత్తం	3010

ప్రధాన భూమిక

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే 40 సంక్షేమ కార్యక్రమాల్లో సాధికార మిత్రలు ప్రధాన భూమిక పోషించనున్నారు. వీటిల్లో చంద్రన్న పెళ్లి కానుక, చంద్రన్న బీమా, ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం, ఎన్టీఆర్ భరోసా, చంద్రన్న పసుపు-కుంకుమ తదితర పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచుతారు.

సంసిద్ధులు చేశాం



మాకవరపాలెం మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో 659 మంది సాధికార మిత్రలను ఎంపిక చేసి వీరికి శిక్షణ అందించాం. ఎలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి, సమస్యల పరిష్కారంలో ఎలా వ్యవహరించాలనే సందేహాలను నివృత్తి చేసి, వారిని సంసిద్ధులు చేశాం. మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో వీరంతా చురుకైన పాత్ర పోషిస్తారు.

- పి.జగన్నాథం, ఐకేపీ ఏపీఎం, మాకవరపాలెం

పేదలకు దుప్పట్ల పంపిణీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ఒకటో వార్డులోని పేదలకు కౌన్సిలర్ మాకిరెడ్డి విజయకుమారి, తెదేపా నాయకుడు మాకిరెడ్డి అప్పారావు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో పేదలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.



దుప్పట్లు అందజేస్తున్న కౌన్సిలర్ విజయకుమారి, అప్పారావు

గ్రోయిన్లు ఆనకట్టలుగా మార్పు



నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ నదుల ఆధారంగా నిర్మించిన వందకుపైగా గ్రోయిన్లను దశలవారీగా ఆనకట్టలుగా మార్పు చేయనున్నామని జల వనరులశాఖ పర్యవేక్షక ఇంజినీరు పి.శశిభూషణ్‌రావు తెలిపారు. సోమవారం ఆయన ఇక్కడి విలేకర్లతో మాట్లాడుతూ దీనివల్ల సాగునీరు ఆదా జరుగుతుందని, తద్వారా రైతులకు భరోసా లభిస్తుందని వివరించారు. జిల్లాలో గ్రోయిన్ల కింద లక్ష ఎకరాల వరకు ఆయకట్టు ఉందని తెలిపారు. ఆనకట్టలు ఉంటే వాణిజ్య పంటల సాగుతో పాటు భూముల విలువ పెరుగుతుందని తెలిపారు. గత ఏడాది నీరు-చెట్టు కార్యక్రమం చేపట్టిన పనులకు రెండునెలల్లో బిల్లుల చెల్లిస్తామన్నారు. నీటి సంఘాలకు రూ. 120 కోట్లు వరకు చెల్లించాల్సివుందని వివరించారు. తాండవ జలాశయ పరిధిలోని మండలాల్లో నీటి తీరువా వసూళ్లు జరుగుతున్నాయని తెలిపారు. మిగతా జలాశయాల కింద మాత్రం పూర్తిస్థాయిలో వసూలు కావడం లేదన్నారు. జిల్లాలో వర్షాకాలంలో 40శాతం నీరు నదుల ద్వారా సముద్రంలో వృథాగా కలుస్తోందని తెలిపారు.

బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

నక్కపల్లి: నక్కపల్లిలో మంగళవారం జరిగే జన్మభూమి మావూరు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ కోసం ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. మంత్రి యనమల హాజరవుతున్న నేపథ్యంలో ఇక్కడ వేదిక నిర్మాణం చేయిస్తున్నారు. ఉదయం 10:30గంటలకు మంత్రి నక్కపల్లి రానున్నారు. ముందుగా ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించి వేదికవద్దకు వెళ్లనున్నారు. ఈ ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం ప్రత్యేక అధికారి పుష్పవాణి, ఎంపీడీఓ పి.ఉమామహేశ్వరరావు, ఎస్సై పైల సింహాచలం ఇతర నాయకులు పర్యవేక్షించారు.



వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు

నునపర్తి (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: గ్రామీణ జిల్లాలో ప్రసిద్ధి చెందిన నునపర్తి కనకదుర్గమ్మ, హరిపాలెం-అందలాపల్లి శ్రీభగీరథీ అమ్మవారి ఆలయాల్లో సోమవారం నూతన సంవత్సరం పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ఈ ఆలయాలకు రావడం ప్రారంభించారు. సందర్భంగా ఆలయాల్లో అభిషేకాలు, పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. పూజారులు కాసులమ్మ, సత్యనారాయణలు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. అమ్మవారిని ఎంపీటీసీ సభ్యురాలు వెన్నెల లక్ష్మికుమారి, సర్పంచి రెడ్డి సన్యాసినాయుడు దర్శించుకున్నారు.

పెట్టుగొల్లపల్లి వీఆర్వోకు పదోన్నతి

ఎస్.రాయవరం : పెట్టుగొళ్లపల్లి వీఆర్వోగా పనిచేస్తున్న శ్రీపాద సత్యప్రసాద్ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ ఇతనిని నర్సీపట్నం తహసీల్దార్ కార్యాలయానికి ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇతనిని తహసీల్దార్ వేణుగోపాల్, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ నానాజీ తదితరులు అభినందించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం 'పేట' నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికైంది. పాయకరావుపేట మండలశాఖ అధ్యక్షులు పెదపూడి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంఘం అధ్యక్షులుగా రామోజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గంటా మరిడేష్, జనరల్ సెక్రటరీ వనుముల అప్పారావు ఎన్నికయ్యారు.



కార్యవర్గ సభ్యులు

నడకదారుల ఆత్మీయ కలయిక

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి నర్సీపట్నం ఎన్.టి.ఆర్. స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేకువ నడకదార్ల కుటుంబాల ఆత్మీయ కలయిక సందడిగా నిర్వహించారు. పురపాలిక ఛైర్‌పర్సన్ చింతకాయల అనిత, వైస్‌ఛైర్మన్ సన్యాసిపాత్రుడు కేక్ కోసి వేడుకలను ప్రారంభించారు. క్లబ్ సభ్యులంతా ఆట- పాటలతో సందడి చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు అడిగర్ల వరహాలనాయుడు, బేరా బాజ్జి, విశ్రాంత ఎంఈఓ జేఎస్వీ నాగేశ్వరావు, కోశాధికారి పిట్ల శ్రీను, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపిక అందజేస్తున్న ఛైర్‌పర్సన్ అనిత

ఆలయాల్లో భక్తుల రద్దీ

ఉపమాక(నక్కపల్లి), న్యూస్‌టుడే: ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. ఉపమాకలోని వెంకన్న ఆలయం కిటకిటలాడింది. పలు గ్రామాలనుంచి భారీగా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. లక్ష్మణేశ్వరస్వామి ఆలయం రద్దీగా మారింది. నక్కపల్లి, కాగిత, గొడిచెర్లలో ఉన్న పలు దేవాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది.



వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు

పాయకరావుపేట

15 మందిపై కేసులు

పాయకరావుపేట: తాగి వాహనం నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై లొడ్డ రామకృష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో వీరు మద్యం సేవించి వాహనం నడిపినట్లు బ్రీత్ ఎనలైజర్ ద్వారా గుర్తించామని చెప్పారు. వీరందరిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మద్యం మత్తులో వాహనం నడిపితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



104 వైద్య సమాచారం

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలంలో మంగళవారం 104 వైద్యసేవలు అందనున్నాయి. దీనిలో భాగంగా వాహనం దార్లపూడిలో అందుబాటులో ఉంటుంది.

కొత్త సంవత్సర వేళ.. ఆనందహేల

పాయకరావుపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు వైభవంగా సోమవారం జరిగాయి. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే వంగలపూడి అనిత కేక్ కోశారు. అంతకుముందు పాండురంగస్వామి దేవస్థానంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం నాలుగు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పెద్దఎత్తున ఎమ్మెల్యే అనితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. తెదేపా మండలశాఖ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, జీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గెద్దం బుజ్జి, మండలాధ్యక్షులు ఎ.శివకుమార్, జడ్పీటీసీ సభ్యులు చిక్కాల రామారావు, ఉపసర్పంచి యాళ్ల సురేష్, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు ఎం.నారాయణరావు తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ వృద్ధులకు దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

ఎస్.రాయవరం: పెదగుమ్ములూరులో ఎంపీపీ వినోద్‌రాజుకి అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. అడ్డరోడ్డులో మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంఈఓ మూర్తిలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అడ్డరోడ్డు తిమ్మాపురం, పెదగుమ్ములూరు, గోకులపాడు, పెనుగొల్లు ఎస్.రాయవరం తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గోకులపాడులో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఈ గ్రామానికి చెందిన యువకులు పేదలకు సోమవారం దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నక్కా ప్రసాద్, తాతాలు, చిరంజీవి, శ్రీనివాస్ వీటిని పంపిణీ చేశారు.



ఎమ్మెల్యే అనితకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు



మాజీ ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు చెబుతున్న కైలాసపట్నం గ్రామస్థులు



ఎస్.రాయవరం మండల పరిషత్తు కార్యాలయంలో కేకు కోస్తున్న ఎంపీడీఓ

కోటవురట్ల, న్యూస్‌టుడే: మండల తెదేపా అధ్యక్షులు లాలం కాశీనాయుడుకు జల్లూరులో వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. తంగేడులో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు నివాసంలో ఈ వేడుకలను నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా కె.వెంకటాపురంలో సత్యసాయి పూజలు చేశారు. సత్యసాయి సేవా సంస్థ సభ్యులు సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం గ్రామంలో నగర సంకీర్తన చేపట్టారు.

రాట్నాలపాలెం బెతస్థ ప్రార్థన మందిరంలో, కోటవురట్ల క్రీస్తు కృపాలయ బాప్టిస్టు చర్చి, కైలాసపట్నం సోలోమ్ చర్చిల్లో సంఘ కాపరులు మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు దాను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఆంగ్ల సంవత్సరాది వేడుకలను నక్కపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వంగలపూడి అనితను నక్కపల్లి మండలానికి చెందిన తెదేపా నాయకులు కలిసి శుభాకాంక్షలు అందించారు. వైకాపా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు వీసం రామకృష్ణకు మండల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుని ఈ పార్టీ జిల్లా కార్యదర్శి మేడేటి శంకర్, నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు



నక్కపల్లిలో మాజీ మంత్రి బాలరాజుకి శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: పలు గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం రాత్రి కోటవురట్ల, రాట్నాలపాలెం, చౌడువాడ, గొట్టివాడ, కైలాసపట్నం, గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం కాపరులు నాటికలు, నృత్యం పోటీలను నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నూతన సంవత్సరం సందర్భంగా ప్రార్థనలు చేశారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చూపిన వారికి జ్ఞాపికలను అందించారు.



ప్రార్థన చేస్తున్న క్రైస్తవ సోదరులు

తప్పిన పెను ప్రమాదం

పెదగుమ్ములూరు (ఎస్.రాయవరం), న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరులో సోమవారం పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సీపట్నం నుంచి అడ్డరోడ్డు వెళ్తున్న ఓ కారు పెదగుమ్ములూరు వచ్చేసరికి వేగాన్ని నియంత్రించే క్రమంలో బ్రేకులు వేయడంతో రోడ్డు పక్కనే పాన్‌షాపు గోడను ఢీకొట్టింది. షాపు తెరిచి లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.



ప్రమాదానికి గురైన కారు

ఆలయాల్లో భక్తుల రద్దీ

ఉపమాక (నక్కపల్లి), న్యూస్‌టుడే: ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. ఉపమాకలోని వెంకన్న ఆలయం కిటకిటలాడింది. పలు గ్రామాలనుంచి భారీగా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. లక్ష్మణేశ్వరస్వామి ఆలయం రద్దీగా మారింది. నక్కపల్లి, కాగిత, గొడిచెర్లలో ఉన్న పలు దేవాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది.



వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు

భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం 'పేట' నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికైంది. పాయకరావుపేట మండలశాఖ అధ్యక్షులు పెదపూడి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంఘం అధ్యక్షులుగా రామోజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గంటా మరిడేష్, జనరల్ సెక్రటరీ వనుముల అప్పారావు, కార్యదర్శిగా సాదిరెడ్డి శ్రీను, సంయుక్త కార్యదర్శిగా ఎస్.దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సి.హెచ్.నాగేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు.



కార్యవర్గ సభ్యులు

చంద్రన్న కానుకల పంపిణీ

పాల్తేరు (పాయకరావుపేట), న్యూస్‌టుడే: చంద్రన్న సంక్రాంతి కానుకలు సోమవారం పాల్తేరులో సర్పంచి కె.నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తోందని వివరించారు. ఒకవైపు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు ఇస్తున్నారని, మరోవైపు పండగలు అందరూ చేసుకోవాలనే సదుద్దేశంతో సరకులు ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దాసరి అప్పారావు, దేవవరపు వెంకటరమణ, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వినోద్‌రాజు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం పురస్కరించుకుని ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ని సోమవారం ఎంపీపీ వినోద్‌రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు బి.జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి సునీల్, ఉపాధ్యక్షులు అప్పలరాజు, నానాజీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: జల్లూరులో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షులు లచ్చబాబు ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల తెదేపా అధ్యక్షులు లాలం కాశీనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు సంగితరాజు, ప్రసాద్, రాంబాబు, వెంకటరమణ పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: పి.ఆర్.టి.యు. ఉపాధ్యాయ సంఘం నూతన డైరీ, క్యాలెండర్లను ఎంఈఓ డీవీడీ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టీవీ రమణ, పి.శివాజీ, నాయకులు డీవీ సన్యాసిరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ తదితరులు

పాయకరావుపేట

ఆరుగురి అరెస్టు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గోకులపాడు సమీపంలోని తోటల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై కుమారస్వామి తెలిపారు. సోమవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా ఆరుగురు పట్టుబడ్డారు. ఈ దాడిలో వారి నుంచి రూ.19,760 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



పథకాలు.. ప్రభుత్వ విధానాలు

నేటినుంచి జన్మభూమి గ్రామ సభలు ప్రారంభం

నక్కపల్లిలో బహిరంగ సభ

హాజరు కానున్న ఆర్థిక శాఖమంత్రి యనమల

నక్కపల్లి, న్యూస్‌టుడే

అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలను అందించి, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అయిదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈనెల 11వరకు జరిగే సభల్లో భాగంగా నక్కపల్లిలో తొలిసభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు హాజరవుతున్నారు. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారీ వేదికను సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులంతా వాటిని పొందడానికి ఆశగా ఎదురు చూస్తుండగా, ప్రభుత్వం తాము చేపడుతున్న కార్యక్రమాలను ఇదే వేదికపై మరింతగా వివరించడానికి సిద్ధమవుతుంది.

నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో కలిపి సుమారు 108 వరకు పంచాయతీలుండగా, మూడు లక్షల వరకు జనాభా ఉన్నారు. వీటి పరిధిలో ఇప్పటికే 30 వేలమందికి పైగా పింఛన్లు పొందుతున్నారు. దీనికి తోడు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా సుమారు అయిదు వేలకుపైగా ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. ఇప్పటికే వెయ్యి వరకు ప్రారంభించారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. ఈనెలలోనే సామూహిక గృహ ప్రవేశాల రెండో విడత కార్యక్రమానికి ఆదేశాలు ఇచ్చారు. ఇంటింటికీ తెదేపా కార్యక్రమంతోపాటు, అధికారులు ప్రతివారం జరిపే ప్రజావాణి, పల్లెనిద్ర కార్యక్రమాల్లో ఇవి అధికారికంగా దరఖాస్తుదారులకు చేరాల్సి ఉంది. వాస్తవంగా ఇప్పటివరకు జరిగిన జన్మభూమి సభల్లోనే పింఛన్ల మంజూరు పత్రాలు, రేషన్ కార్డులను ఇస్తున్నారు. ప్రస్తుతం మాత్రం ముగింపు సమావేశాల్లో ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ముద్రణలో జాప్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు భావిస్తున్నారు.



నాలుగు మండలాల్లో కలిపి దాదాపు రెండు వేల వరకు పింఛన్లు, 1900లకుపైగా రేషన్‌కార్డులు అందనున్నాయి. వీటికితోడు వివిధ శాఖలకు చెందిన స్టాళ్ల ఏర్పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రచారం, అదే విధంగా రైతులకు రాయితీపై ప్రభుత్వం మంజూరు చేసిన 30 వరకు రైతు రథాలను ఇవే సభల్లో గ్రామాల్లో జరిగే సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేయనున్నారు. నూతనంగా నిర్మించిన భవనాలు, రోడ్లు తదితర వాటిని ప్రారంభిస్తారు. రోజుకో మండలంలో పర్యటించడానికి ఎమ్మెల్యే షెడ్యూల్ తయారు చేసుకున్నారు. ఈ సభలకు మంత్రులు, ఎంపీలను ఆహ్వానించనున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే..



జన్మభూమి కార్యక్రమం అనేది ప్రజల కోసం. వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడంతోపాటు పథకాల్లో లబ్ధిని స్వయంగా అందించేందుకే. ఈవిషయం ప్రజలకు తెలుసు. జన్మభూమి పేరు తెలియనివారుండరు. ప్రజలతో నిత్యం మమేకమై ఉంటూ, వారి అవసరాలను గుర్తించి తగు పరిష్కారం చూపడమే ముఖ్యమంత్రి ధ్యేయం. పింఛన్లు, రేషన్‌కార్డులు ఇలా అన్ని అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ అందేలా చూస్తాం. ఎక్కడైనా సాంకేతిక ఇబ్బంది ఉండి రాకపోతే వాటిని మంజూరు చేయిస్తాం. ఇక్కడ తెలుసుకున్న సమస్యలను ప్రభుత్వానికి ఏరోజుకారోజు నివేదిస్తారు. దీనికనుగుణంగానే బడ్జెట్‌ను రూపొందిస్తారు. ప్రతిరోజు ముఖ్యమంత్రి స్వయంగా ప్రజలతో నేరుగా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు.

- వంగలపూడి అనిత, ఎమ్మెల్యే

ఏర్పాట్ల పరిశీలన

నక్కపల్లిలో మంగళవారం జరిగే జన్మభూమి మావూరు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభకోసం ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. మంత్రి యనమల హాజరవుతున్న నేపథ్యంలో ఇక్కడ వేదిక నిర్మాణం చేయిస్తున్నారు. ఉదయం 10:30గంటలకు మంత్రి నక్కపల్లి రానున్నారు. ముందుగా ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించి వేదికవద్దకు వెళ్లనున్నారు. ఈ ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం ప్రత్యేక అధికారి పుష్పవాణి, ఎంపీడీఓ పి.ఉమామహేశ్వరరావు, ఎస్సై సింహాచలం ఇతర నాయకులు పర్యవేక్షించారు.



వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

విద్యార్థులకు గుర్తింపుకార్డులు

పాయకరావుపేట : విద్యార్థులకు బెల్టులు, గుర్తింపుకార్డులు, బ్యాడ్జీలను ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.రమణమూర్తి సోమవారం అందజేశారు. గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు 12 వేల విలువజేసే వీటిని పుట్రేవు శ్రీనివాస్, రావాడ చిరంజీవి, గోవిందు ఆర్థిక సహకారంతో వీటిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపాద సత్యనారాయణమూర్తి, నాగూర్, ఎస్.వి.శాస్త్రి, నానాజీ, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బెల్టులు అందజేస్తున్న రమణమూర్తి

గడ్డి ట్రాక్టర్లతో ఇబ్బందులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గడ్డి లోడుతో వెళుతున్న ట్రాక్టర్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి రహదారులపై గడ్డి ట్రాక్టర్లు రాత్రి సమయాల్లో ప్రయాణించాలని అధికారులు సూచించిన వాటిని పట్టించుకోవడం లేదు. ట్రాక్టరు వెళ్లే సమయంలో వేరే వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



ప్రధాన రహదారిలో గడ్డి తీసుకెళ్తున్న ట్రాక్టరు

పెట్టుగొళ్లపల్లి వీఆర్వోకు పదోన్నతి

ఎస్.రాయవరం : పెట్టుగొళ్లపల్లి వీఆర్వోగా పనిచేస్తున్న శ్రీపాద సత్యప్రసాద్ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ ఇతనిని నర్సీపట్నం తహసీల్దార్ కార్యాలయానికి ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇతనిని తహసీల్దార్ వేణుగోపాల్, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ నానాజీ తదితరులు అభినందించారు.

పేదలకు చీరల పంపిణీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: సారిపల్లిపాలెంలో పేద మహిళలకు స్థానిక నాయకుడు ఉచితంగా చీరలు అందించారు. నక్కపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ ఎలమంచిలి తాతబాబు తన తండ్రి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా ఇక్కడున్న చర్చిలో గ్రామానికి చెందిన పేద మహిళలకు వీటిని ఇచ్చారు. అనంతరం ప్రార్థనలు చేశారు.

అందుబాటులో 108 సేవలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ఆధునిక వసతులతో కూడిన వైద్య సేవలు 108 వాహనంలో అందుబాటులో ఉన్నాయని జోనల్ మేనేజర్ లోకేష్ తెలిపారు. అక్టోబరు నుంచి మండలవాసులకు 108 వాహన సేవలు దూరమయ్యాయి. గతంలో జి.వి.కె. సంస్థ ఈ వాహనాల నిర్వహణ బాధ్యతలు నిర్వహించేదని, ప్రస్తుతం భారత వికాశ గ్రూప్ ఈ బాధ్యతలు చేపట్టిందన్నారు. ఈ వాహనంలో అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టమ్ వైద్య పరికరాలు ఏర్పాటు చేశారని, ఈసీజీ, బీపీ, వెంటిలేటర్, పేషెంట్ మోనటరింగ్ సిస్టమ్, ఎయిర్ కండిషన్ తదితర సౌకర్యాలతో డిసెంబరు 31 నుంచి వాహనం ప్రజలకుసేవలందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వాహనం 24 గంటలూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజినల్ పర్యవేక్షకుడు అశోక్ పాల్గొన్నారు.



ఆధునిక వసతులతో సిద్ధమైన 108 వాహనం

జన్మభూమికి సిద్ధం కావాలి

పాయకరావుపేట : జన్మభూమి-మాఊరు గ్రామసభలు మంగళవారం నుంచి జరుగుతాయని ఎంపీడీవో ఎ.ఎ.సాంబశివరావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వెంకటనగరం, కందిపూడి గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

కోటవురట్ల : జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని ఎంపీడీఓ కళ్యాణి అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ, మాజీ సర్పంచి రాజులనాయుడు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



కోటవురట్లలో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ కళ్యాణి

ఎస్.రాయవరం : ఎస్.రాయవరం మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ స్వరూపారాణి తెలిపారు. మండలంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ రెండు బృందాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని తెలిపారు. మంగళవారం చినగుమ్ములూరు, రామయ్యపట్నం, పెట్టుగొళ్లపల్లి, 3న దార్లపూడి, పెదగుమ్ములూరు, తిమ్మాపురం, 4న కొరుప్రోలు, గుర్రాజుపేట, పెదఉప్పలం, 5న గెడ్డపాలెం, భీమవరం, వమ్మవరం, 6న గుడివాడ, కొత్తరేవుపోలవరం, రేవుపోలవరం, 7న పెనుగొల్లు, డి.అగ్రహారం, లింగరాజుపాలెం, 8న జె.వి.పాలెం, వేమగిరి, పేటసూదిపురం, 9న సైతారుపేట, సర్వసిద్ధి, ఉప్పరాపల్లి, 10న వాకపాడు, వెంకటాపురం, క్రివానిపాలెం, 11న ఎస్.రాయవరం గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు